
ఆంధ్ర సచిత్ర వారపత్రిక




5-3-83
150 పైసలు

నాణ్యతా
లేక
పొదుపా?



ఇప్పుడు
బోనస్ బనియన్‌లో
రెండూ
పొందండి.



ఇప్పటి వరకు మీరు ఎప్పుడు
మంచి నాణ్యమైన బనియన్
కొనాలనుకొన్నా దాని పైని వెల
చూసి కంగారు పడ్డారు. పొదుపు
చేయబోయి కొంటే దాని తక్కువ
నాణ్యత చూసి బాధపడ్డారు.
కాని, బనియన్ లేకుండా గడపలేరు
కనుక రెండిటిలో ఏదో ఒకదానితో
సరిపెట్టుకొన్నారు.

కాని ఇప్పుడు మీకోసమే వుంది
బోనస్-VIP నుండి సూపర్ ఫైన్
బనియన్. ఇది మొదటిమారుగా
మీకు నాణ్యత, పొదుపు–రెండిటిని
ఇస్తుంది.

ఎక్కువ నాణ్యత, తక్కువ వెలకు!
ఆశ్చర్యపడ్తారేమో కాని, వాడి చూడండి.
మీకే తెలుస్తుంది.



కొత్త

బోనస్
బనియన్

ఎక్కువ నాణ్యత
తక్కువ వెల

VIP

AVENUES/HH/B-254 TL

కొత్త పేరాచూట్!

ప్రమాదకర పరిస్థితుల్లో పైలట్లు పేరాచూట్ సహాయంతో ఆత్మరక్షణ చేసుకుంటారు. అయితే వీటితో ఒక చిన్న చిక్కు ఉంది. అవసరమైన సమయాల్లో ఇవి వెంటనే తెరుచుకోవు. పశ్చిమ జర్మనీలోని డీటల్ అనే ఇంజినీరు కొత్తరకం పేరాచూట్లను రూపొందించాడు. డీటల్ స్వయంగా పైలట్ కూడా. ఈ పేరాచూట్‌లలో ఒక రాకెట్‌ను అమర్చారు. దీనిని పేల్చినప్పుడు ఈ పేరాచూట్ వెంటనే తెరుచుకుంటుంది. పైలట్‌తో పాటు చిన్న రకం విమానాన్ని కూడా ఇది సురక్షితంగా భూమి పైకి దింపుతుంది. దేశ విదేశాల నుండి వీటికి ఆర్డర్లు వస్తున్నాయని వీరు తెలియ చేశారు.

హంతకుడ్ని పట్టుకున్న పోలీసు కుక్క!

తమిళనాడుకు చెందిన పోమలూరుకు చెందిన వో లక్షాధిపతి ఉన్నట్టుండి మటుమాయం అయ్యాడట. ఆయన హితులు, బంధుమిత్రులు తెలిసిన అన్ని చోట్లా వెతికి, ఫలితం లేక పోలీసులకు రిపోర్టు యిచ్చారట. 'షిబా' అనే పోలీసు కుక్క రంగంలోకి దిగి, వూరంతా కలియ తిరిగి తంగరాజు అనే వో వ్యక్తి యింట్లోదూరి, అతని లుంగీపట్టుకు పీకుతూ భవ్‌భవ్ లాడిందట. పోలీసులాతని మెడమీద చెయ్యి వేసుకునేసరికి తాను ఆ లక్షాధిపతి వచ్చుముత్తు గవుండరును చంపి, అడవిలో పాతిపెట్టినట్టొప్పుకుని, ఆ చోటు చూపాడట.

హత్య-దొంగతనం!

పాండిచ్చేరిలో వో యింట్లోంచి దుర్గంధం వచ్చిందని పక్కింటివారు రిపోర్టిస్తే పోలీసులు వచ్చి తలుపులు పగలేసి, లోపలికెళ్లిచూసి నిర్ఘాంతపోయారట. 35 ఏళ్ల భూపాలన్ అనే వో ఇంజనీరు, ఆయన భార్య 30 ఏళ్ల రాణి, చచ్చి, కుళ్లి పడున్నారట. ఇల్లంతా ఎవరో భీభత్సంచేసి దొంగతనం చేసినట్టుందట. ఈ యింటికి బయటతాళం వేసివుందట. ఈ హత్యలకు దొంగతనమే కారణమయ్యుండచ్చని పోలీసు అన్నదట. *

హైదరాబాదు నోట్‌బుక్

వైవిధ్యం విలసిల్లిన కళా ప్రదర్శనం:

నియతికృత నియమరహితాం
హ్లాదైకమయీం అనన్యపరతంత్రాం,
నవరస రుచిరాం నిర్మితిం
ఆదధతీ భారతీ కవేర్జయతి.

అని కవితకు చెప్పిన స్వరూపం ప్రతి కళకూ అన్వయించవచ్చు, ముఖ్యంగా చిత్రకళకు. చిత్రశిల్పం కూడా ఎవరికీ పరతంత్రమైనది కాదు, సంతోషమే కలిగించేది, ఇతరుల గిరులు— గీతలు లేనిది, నవరస భరితమైనది. ఫిబ్రవరి 21 నుంచి మార్చి 2వ తేదీవరకు కళాభవన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ చిత్రకారుల కళాఖండాల 21 వ వార్షిక ప్రదర్శనం చూచినప్పుడు పైన పేర్కొన్న ఆర్య నాకుగుర్తుకు వచ్చింది. దీనిలో 61 చిత్ర శిల్పాలు, గ్రాఫిక్కులు ప్రేక్షకులను ఆనందపరచాయి. దాదాపు మూడు సహస్రాబ్దాలుగా తలయెత్తుకొని తిరుగు తున్న తెలుగు చిత్రకారులు, బుద్ధుని సిల్హౌటీని తొలిసారిగా తీసి, ప్రపంచంలో సిల్హౌట్ చిత్రాలకు ఆద్యుడైన తెలుగు చిత్రకారుడు తలదించ నక్కరలేదని భరోసా కలిగింది. ఆ ప్రదర్శనం చూచిన పిదప. ఈ ప్రదర్శనంలో ఏడు శిల్ప చిత్రాలు 1500 రూపాయల అవార్డు పొందాయి. శ్రీ ఎం. ఈశ్వరయ్య రచించిన శిల్పం—రూపాలు (షేప్స్) అవార్డుతోపాటు బంగారుపతకం పొందింది. అవార్డు పొందిన వారు శ్రీయుతులు కె. అంజయ్య (చార్ మినార్), సి. జగదీశ్ శీర్షిక లేనిది అన్ టైటిల్డ్—3,) ఎం. ఎ. కరీం (సాయంవేళ) ఆర్. సి. ఎస్. దివాలీ (స్నానం) నరేంద్రరాయ్ (ఆసియా క్రీడలు—ఎ) జి. రాజేశం (గుడ్లగూబ— శిల్పం, కొండపల్లి శేషగిరిరావు (గండశిలల పరివారం) శ్రీ ఈశ్వ

రూపాలు – శ్రీ ఎం. ఈశ్వరయ్య

[అవార్డు, బంగారుపతకం పొందిన శిల్పం]



రయ్య రచించిన 'రూపాలు' శిల్పం యాదృచ్ఛికంగా పేర్చిన పలకలతో ఏర్పడిన స్త్రీ శిశు రూపాలు. శిల్పిభావుకత, హస్త లాఘవం, యాదృచ్ఛికత తెలిపే కౌశలం ఉట్టిపడు తున్నాయి. శ్రీ జి. రాజేశం గుడ్లగూబ శిల్పం గురించి కొంత చెప్పాలి. కళకు అనర్హమైనది లేదనే భరతాచార్యుని మాటకు రాజేశం లక్ష్యం చేశారు తమ గుడ్లగూబను. చెరకురసం జల్లించే జల్లెడ ముక్కలను గూబ శరీరంగా అతికారు. బుడ్డీ దీపాలపై భాగాలను కళ్ళుగా అమర్చారు. గుడ్లగూబయింది. ప్రదర్శనంలోని చిత్రాలలో ప్రతిదీ ఏదో ఒక విశిష్టత కలదే— వర్ణసమ్మేళనంలోనో, రేఖలలోనో, భావుకతలోనో, వస్తువులోనో, సంఘ ప్రబోధంలోనో, శ్రీ ఎం. జయంత్ కట్టుబానిసలా సహసామయికపు నచక్కని వస్తువు. శ్రీ ద్రోణంరాజు హరినారాయణ భీమునిపట్నం బీచి అతి విస్తృత దృశ్యాన్ని చూపే విశాల చిత్రం. శ్రీ నాజర్ మహమ్మద్ డ్రాయింగ్ నంకలో నేటి స్త్రీ బరువు బాధ్యతలు రిక్షాలాగుతున్న స్త్రీగా చూపబడ్డాయి. శ్రీ బి. ఎ. రెడ్డి 'ప్రాసెస్' సంతానం—సృష్టిక్రమం చిత్రిస్తుంది. శ్రీ బి. జె. సంజీవరావు "పీడితులు — ముచ్చట్లు" మాదిగల మనస్తత్వాన్ని ఉజ్జ్వల వర్ణాలతో చూపుతున్న కళాఖండం. శ్రీ ఎజ్జు శ్రీ వాస శర్మ "రాజా— కాలి వైపరీత్యం" చిత్రం కుడిచేత ఉడుమును ఎక్కించుకొని గద్దె ఎక్కిన మహారాజా— ఈ ప్రజాస్వామ్య కాలానికి విపరీతంగాను, విడ్డూరంగాను వున్న రాజును చక్కగా చిత్రించింది. శ్రీ సుభాష్ బాబు, పక్కబాటకు గ్రామీణ కుటుంబం చిత్రాలు స్వభావోక్తిగా ఉన్నాయి. శ్రీ ఎం. ఎ. కరీం సాయంవేళ గృహిణి ఉత్కంఠతను, శ్రీ జి. రంగారెడ్డి మాంత్రికుడు ఇంద్రజాల ప్రపంచ భీకరతను తెలుపు తున్నాయి. అవార్డు పొందిన శ్రీ కొండపల్లి శేషగిరిరావు గండశిలల పరివారం ప్రకృతికి పాటాలు నేర్పేదిగా వుంది. రాళ్ళలోని శాంతవం, సహజం తెలుపడానికి శ్రీ రావు వాడిన పద్ధతి అపూర్వం., అద్భుతం. శ్రీ కె. విశ్వనాథం పూర్వవుహాలం. గీతాత సందేశానికి ప్రతి రూపం. అకాడెమీ ఏటా ప్రదర్శన సమయంలో ప్రముఖ చిత్రకారుని ఒకతన్ని ఆహ్వానించి, అతని రచనలు విడిగా ప్రదర్శించడం సంప్రదాయం. ఈసారి ప్రముఖచిత్రకారుడు శ్రీ పి. గౌరీ శంకర్‌ను ఆహ్వానించి ఆయన 15 విశిష్ట చిత్రాలను విడిగా ప్రదర్శించింది. అకాడెమీ. ఈ చిత్రాలు సముద్ర గర్భాలను, పర్వత సానువులను అతి మనోహరంగా చూపాయి. ప్రదర్శన చిత్రాలు ఎంపిక చేసినవారు ప్రొఫెసర్ ఎన్. ఎస్. బేంద్రే (బొంబాయి) శ్రీ బికాస్ భట్టాచార్జీ (కలకత్తా) శ్రీ మధుసూదనరావు (హైదరాబాద్) ప్రదర్శనను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కొండా మాధవరెడ్డి ప్రారంభించారు. అవార్డులను బహూకరించారు. ప్రజలకు అర్థమయినప్పుడే విజమైన కళాపోషణ జరుగుతుందని, కళ ప్రజలకు సౌందర్య దృష్టి, కళాదృష్టి కలిగించాలని శ్రీ మాధురెడ్డి సూచించారు. లలితకళా అకాడెమీ అధ్యక్షుడు ఆస్థాన చిత్రకారుడు శ్రీ పి. టి. రెడ్డి ప్రారంభంలో ప్రదర్శనోద్దేశం తెలుపుతూ, స్వాతంత్ర్యానంతరం కళాస్వరూపం మారిందని, ప్రభుత్వం క్రీడల కిచ్చిన ప్రాధాన్యం కళల కివ్వడంలేదనీ,ధరలు పెరగడం వల్ల కళాకారులు స్వయంగా కళాప్రదర్శనలు నిర్వహించుకోలేరని అన్నారు. కళ చరిత్ర పునరావృత్తి కాదని ఆయన అన్నారు. అకాడెమీ కార్యదర్శి శ్రీ పి. ఎస్. చంద్రశేఖర్ అకాడెమీ కార్యకలాపాలు వివరించారు. అకాడెమీ ఉపాధ్యక్షులు శ్రీ కె. రాజయ్య వందన సమర్పణ చేశారు.

చివరకు ఒక మాట. ఈ ప్రదర్శనంలో స్మిత అనే చిత్రకారిణి రచించిన "హైకాలిగ్రఫీ" అనే చిత్రం ఉందని దీనిని 16 నెలల నా పాప కుంచెతో కాంపాలిక తండ్రి ఆడ్డంగాను, నిలువుగాను రంగుల చారలు గీచింది. దానిని చట్రంకట్టి నేను పోటీకి పంపాను.

గుడ్లగూబ – శ్రీ జి. రాజేశం

[అవార్డు పొందిన శిల్పం]



'చిత్రకారుడి' వయస్సు మారుగు పరచాను. ఎంపిక చేసే వారి విచక్షణ జ్ఞానం పరీక్షిద్దామని. అది ప్రదర్శనకు ఎంపికయింది. చూడండి ఎలావుందో ప్రపంచం! —అంటారు. స్మిత తండ్రి శ్రీ దేవేందర్. ఈ గీతలు గాడంగా,ముఖ్యంగా, చేయి తిరిగిన వారు గీచినవే కాని, దృఢహస్త, స్థిరచిత్రం లేని పసిపాపవి కావు —అంటారు అకాడెమీ ప్రముఖులు.

ప్రాజెక్టు ప్రకాశం :

ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ వారు హైదరాబాద్ సమీపంలోని జల్‌పల్లి గ్రామంలో "ప్రాజెక్టు ప్రకాశం" అనే పేర సేవాకార్యక్రమం చేపట్టారు. దీనిలో భవన్స్ సైన్స్ సాయం కళాశాల ఎన్. ఎస్. ఎస్. యూనిట్ సహకరిస్తున్నది. గ్రామ సర్‌పంచ్ శ్రీ కె. రాములు, ఉప సర్పంచ్, ఇతర యువకులు కళాశాల విద్యార్థులతో కలిసి పది రోజుల పాటు సేవా పథకం నిర్వహించారు. ఫిబ్రవరి 6 వ తారీఖున ప్రభుత్వ దంత వైద్యశాల వారు, ఇతర వైద్యులు వచ్చి గ్రామంలో 210 మందికి దంత పరీక్ష చికిత్స జరిపారు. ప్రాజెక్టు ప్రకాశం కింద ఒక పర్లాంగు రోడ్డు వేయడం, హరిజనవాడలోని చిన్న పిల్లలకు డ్రిల్లు, వ్యాయామం, వయోజన విద్యాబోధన జరిగాయి. గ్రామములో యువకుల కార్యక్రమాల కోసం గ్రామ స్వరాజ్య కేంద్రం స్థాపించి, దానికోసం ఒక చిన్న భవనం కూడ కట్టారు. ఫిబ్రవరి 15 న పంచాయతీ రాజ మంత్రి శ్రీ కె. రామచంద్రరావు కార్యక్రమాలు చూచారు. గ్రామాభివృద్ధికై గ్రామ స్థాయిలోనే మూడేండ్ల ప్రణాళిక తయారు చేయడం, పేద కుటుంబాలకై సేవా కార్యక్రమం, గ్రామ సేవకులకు శిక్షణ తరగతులు, ప్రాజెక్టు ప్రకాశం తక్షణ కార్యక్రమమని ప్రకాశం సంస్థ కార్యదర్శి డాక్టర్ టి. సూర్యనారాయణరావు వివరించారు. జల్‌పల్లి స్థానిక ప్రాజెక్టు ప్రకాశం కోఆర్డినేటర్ శ్రీ షకురుద్దీన్, సర్‌పంచ్ శ్రీ కె. రాములు, ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ ప్రసాద్ వివిధ కార్యక్రమాల బాధ్యత వహించారు.

డాక్టర్ నార్లవారికి గౌరవ పదవి :

ప్రసిద్ధ పత్రికా సంపాదకులు, విద్యావేత్త డాక్టర్ నార్ల వేంకటేశ్వరరావును రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక, సారస్వత గౌరవ సలహాదారుగా నియమించింది. వివిధ సాహిత్య, సాంస్కృతిక అకాడెమీలు పని చేయవలసిన తీరును గురించి అకాడెమీలను విడిగా వుంచాలా, కలిపి వేయాలా, సాంస్కృతికశాఖ డైరెక్టరేటు అంతర్జాతీయ తెలుగు సంస్థ మున్నగు వాటి పాత్ర ఏమిటి?

మున్నగు విషయాలపై ఆయన సలహాయిస్తారు. సాంస్కృతిక వ్యవహారాలు, పురాతత్వశాఖ, ప్రాచీన చారిత్రకాధారాలశాఖ మున్నగు వాటి విధానాలను గురించి కూడ ఆయన సలహాలిస్తారు.

ఉపశ్రుతి :

ఉద్యోగ విరమణ వయ : పరిమితి పూర్వం 25 సంవత్సరాల సర్వీసు, 50 ఏళ్ళ వయస్సేగదా పూర్వం వుండేది. తర్వాత 30, 55 అయ్యాయి. ఇటీవల మరి కొంత పెరిగింది. 30 ఏళ్ళ సేవ చాలదా? ఏందుకీ ఆవేదన—అన్నారు ఒక పింఛనుదారు నాతో. 58 సంవత్సరాలకు పొడిగించిన వారికి వీరేమిచ్చారో, వారేమి పుచ్చుకున్నారో పాపం. దానికే కాబోలు ఈ గోలంతా—అన్నారు మరొకరు. ఇవ్వడమేమిటి? పుచ్చుకోడమేమిటి ?— అనడిగాను. అదేనండీ. విజ్ఞప్తులు ఇవ్వడం, పొడిగింపు ఉత్తర్వులు పుచ్చుకోడం— అన్నారు ఆయన.

—తిరుమల రామచంద్ర

కొత్త పేరాచూట్!

ప్రమాదకర పరిస్థితుల్లో పైలట్లు పేరాచూట్ సహాయంతో ఆత్మరక్షణ చేసుకుంటారు. అయితే వీటితో ఒక చిన్న చిక్కు ఉంది. అవసరమైన సమయాల్లో ఇవి వెంటనే తెరుచుకోవు. పశ్చిమ జర్మనీలోని ఓటల్ అనే ఇంజినీరు కొత్తరకం పేరాచూట్లను రూపొందించాడు. ఓటల్ స్వయంగా పైలట్ కూడా. ఈ పేరాచూట్‌లలో ఒక రాకెట్‌ను అమర్చాడు దీనివి పేల్చినప్పుడు ఈ పేరాచూట్ వెంటనే తెరుచుకుంటుంది. పైలట్‌తో పాటు చిన్న రకం విమానాన్ని కూడా ఇది సురక్షితంగా భూమి పైకి దింపుతుంది. దేశ విదేశాల నుండి వీటికి ఆర్డర్లు వస్తున్నాయని వీరు తెలియ చేశారు.

హంతకుడ్ని పట్టుకున్న పోలీసు కుక్క!

తమిళనాడుకు చెందిన వోమలూరుకు చెందిన వో లక్షాధిపతి ఉన్నట్టుండి మటుమాయం అయ్యాడట. ఆయన హితులు, బంధుమిత్రులు తెలిసిన అన్ని చోట్లా వెతికి, ఫలితం లేక పోలీసులకు రిపోర్టు యిచ్చారట. 'షిబా' అనే పోలీసు కుక్క రంగంలోకి దిగి, వూరంతా కలియ తిరిగి తంగరాజు అనే వో వ్యక్తి యింట్లోదూరి, అతని లుంగీపట్టుకు పీకుతూ భవ్‌భవ్ లాడిందట. పోలీసులతని మెడమీద చెయ్యేసేసరికి తాను ఆ లక్షాధిపతి వచ్చుముత్తు గవుండరును చంపి, అడవిలో పాతిపెట్టినట్టొప్పుకుని, ఆ చోటు చూపాడట.

హత్య–దొంగతనం!

పాండిచ్చేరిలో వో యింట్లోంచి దుర్గంధం వచ్చిందని పక్కింటివారు రిపోర్టిస్తే పోలీసులు వచ్చి తలుపులు పగలేసి, లోపలికెళ్లిచూసి నిర్ఘాంతపోయారట. 35 ఏళ్ల భూపాలన్ అనే వో ఇంజనీరు, ఆయన భార్య 30 ఏళ్ల రాణి, చచ్చి, కుళ్లి పడున్నారట. ఇల్లంతా ఎవరో భీభత్సంచేసి దొంగతనం చేసినట్టుందట. ఈ యింటికి బయటతాళం వేసివుందట. ఈ హత్యలకు దొంగతనమే కారణమయ్యుండచ్చని పోలీసు అన్నదట. *

హైదరాబాద్ నోట్‌బుక్

వైవిధ్యం విలసిల్లిన కళా ప్రదర్శనం:

నియతికృత నియమరహితాం
హ్లాదైకమయీం అనన్యపరతంత్రాం,
నవరస రుచిరాం నిర్మితిం
ఆదధతీ భారతీ కవేర్జయతి.

అని కవితకు చెప్పిన స్వరూపం ప్రతి కళకూ అన్వయించవచ్చు, ముఖ్యంగా చిత్రకళకు. చిత్రశిల్పం కని ఎవరికీ పరతంత్రమైనది కాదు, సంతోషమే కలిగించేది, ఇతరుల గిరులు— గీతలు లేనిది, నవరస భరితమైనది. ఫిబ్రవరి 21 నుంచి మార్చి 2వ తేదీవరకు కళాభవన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ చిత్రకారుల కళాఖండాల 21 వ వార్షిక ప్రదర్శనం చూచినప్పుడు పైన పేర్కొన్న ఆర్య నాకుగుర్తుకు వచ్చింది. దీనిలో 61 చిత్ర శిల్పాలు, గ్రాఫిక్కులు ప్రేక్షకులను ఆనందపరచాయి. దాదాపు మూడు సహస్రాబ్దాలుగా తలయెత్తుకొని తిరుగుతున్న తెలుగు చిత్రకారులు, బుద్ధుని సిల్హౌటీని తొలిసారిగా తీసి, ప్రపంచంలో సిల్హౌట్ చిత్రాలకు ఆద్యుడైన తెలుగు చిత్రకారుడు తలదించ నక్కర లేదని భరోసా కలిగింది. ఆ ప్రదర్శనం చూచిన పిదప. ఈ ప్రదర్శనంలో ఏడు శిల్ప చిత్రాలు 1500 రూపాయల అవార్డు పొందాయి. శ్రీ ఎం. ఈశ్వరయ్య రచించిన శిల్పం—రూపాలు (ఫార్మ్స్) అవార్డుతోపాటు బంగారుపతకం పొందింది. అవార్డు పొందిన వారు శ్రీయుతులు కె. అంజయ్య (చార్మినార్), సి. జగదీశ్ శీర్షిక లేనిది అన్ టైటిల్డ్—3,) ఎం. ఎ. కరీం (సాయంవేళ) ఆర్. సి. ఎస్. నవ్‌వాల్ (స్నానం) నరేంద్రరాయ్ (ఆసియా క్రీడలు—ఎ) జి. రాజేశం (గుడ్లగూబ— శిల్పం, కొండపల్లి శేషగిరిరావు (గండశిలల పరివారం) శ్రీ ఈశ్వరయ్య రచించిన 'రూపాలు' శిల్పం యాదృచ్ఛికంగా వేసిన వక్రాలతో ఏర్పడిన స్త్రీ శిశు రూపాలు. శిల్పిభావుకత, హస్తలాఘవం, యాదృచ్ఛికత తెలిపే కౌశలం ఉట్టిపడుతున్నాయి. శ్రీ జి. రాజేశం గుడ్లగూబ శిల్పం గురించి కొంత చెప్పాలి. కళకు అనర్హమైనది లేదనే భరతాచార్యుని మాటకు రాజేశం లక్ష్యం చేశారు తమ గుడ్లగూబను. చెరకురసం జల్లించే జల్లెడ ముక్కలను గూబ శరీరంగా అతికారు. బుడ్డీ దీపాలపై భాగాలను కళ్ళుగా అమర్చారు. గుడ్లగూబయింది. ప్రదర్శనలోని చిత్రాలలో ప్రతిదీ ఏదో ఒక విశిష్టత కలదే— వర్ణసమ్మేళనంలోనో, రేఖలలోనో, భావుకతలోనో, వస్తువులోనో, సందేశ ప్రబోధంలోనో, శ్రీ ఎం. జయంత్ కట్టుబానిసలు సమసామయికమైనచక్కని వస్తువు. శ్రీ ద్రోణంరాజు హరినారాయణ భీమునిపట్నం బీచి అతి విస్తృత దృశ్యాన్ని చూపే విశాల చిత్రం. శ్రీ నాజర్ మహమ్మద్ డ్రాయింగ్ నంకలో నేటి స్త్రీ బరువు బాధ్యతలు రిక్షాలాగుతున్న స్త్రీగా చూపబడ్డాయి. శ్రీ బి. ఎ. రెడ్డి 'ప్రొసెస్' సంతానం—సృష్టిక్రమం చిత్రిస్తుంది. శ్రీ ఐ. జె. సంజీవరావు "పండితులు — ముచ్చట్లు" ముదితల మనస్తత్వాన్ని ఉజ్జ్వల వర్ణాలతో చూపుతున్న కళాఖండం. శ్రీ ఎజ్జు శ్రీ వాస శర్మ "రాజా—కాల వైపరీత్యం" చిత్రం కుడిచేత ఉడుమును ఎక్కించుకొని గద్దె ఎక్కిన మహారాజా— ఈ ప్రజాస్వామ్య కాలానికి విపరీతంగాను, విడ్డూరంగాను వున్న రాజును చక్కగా చిత్రించింది. శ్రీ సుభాష్ బాబు, పక్కబాటకు గ్రామీణ కుటుంబం చిత్రాలు స్వభావోక్తిగా ఉన్నాయి. శ్రీ ఎం. ఎ. కరీం సాయంవేళ గృహిణి ఉత్కంఠతను, శ్రీ జి. రంగారెడ్డి మాంత్రికుడు ఇంద్రజాల ప్రపంచ భీకరతను తెలుపుతున్నాయి. అవార్డు పొందిన శ్రీ కొండపల్లి శేషగిరిరావు గండశిలల పరివారం ప్రకృతికి పాటాలు నేర్పేదిగా వుంది. రాళ్ళలోని తాంత్వరం, సహజం తెలుపడానికి శ్రీ రావు వాడిన పద్ధతి అపూర్వం., అద్భుతం. శ్రీ కె. విశ్వనాథం పూర్ణకుంభం. గీతాత సందేశానికి ప్రతి రూపం. అకాడెమీ ఏటా ప్రదర్శన సమయంలో ప్రముఖ చిత్రకారుని ఒకతన్ని ఆహ్వానించి, అతని రచనలు విడిగా ప్రదర్శించడం సంప్రదాయం. ఈసారి ప్రముఖచిత్రకారుడు శ్రీ పి. గౌరీ శంకర్‌ను ఆహ్వానించి ఆయన 15 విశిష్ట చిత్రాలను విడిగా ప్రదర్శించింది. అకాడెమీ. ఈ చిత్రాలు సముద్రగర్భాలను, పర్వత సానువులను అతి మనోహరంగా చూపాయి. ప్రదర్శన చిత్రాలు ఎంపిక చేసినవారు ప్రొఫెసర్ ఎన్. ఎస్. బేంద్రే (బొంబాయి) శ్రీ బికాస్ భట్టాచార్‌జీ (కలకత్తా) శ్రీ మధుసూదనరావు (హైదరాబాద్) ప్రదర్శనను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కొండా మాధవరెడ్డి ప్రారంభించారు. అవార్డులను బహూకరించారు. ప్రజలకు అర్థమయినప్పుడే నిజమైన కళాపోషణ జరుగుతుందని, కళ ప్రజలకు సౌందర్య దృష్టి, కళాదృష్టి కలిగించాలని శ్రీ మాధవరెడ్డి సూచించారు. లలితకళా అకాడెమీ అధ్యక్షుడు ఆస్థాన చిత్రకారుడు శ్రీ పి. టి. రెడ్డి ప్రారంభంలో ప్రదర్శనోద్యేశం తెలుపుతూ, స్వాతంత్ర్యానంతరం కళాస్వరూపం మారిందని, ప్రభుత్వం క్రీడల కిచ్చిన ప్రాధాన్యం కళల కివ్వడంలేదనీ, ధరలు పెరగడం వల్ల కళాకారులు స్వయంగా కళాప్రదర్శనలు నిర్వహించుకోలేరని అన్నారు. కళ చరిత్ర పునరావృత్తి కాదని ఆయన అన్నారు. అకాడెమీ కార్యదర్శి శ్రీ పి. ఎస్. చంద్రశేఖర్ అకాడెమీ కార్యకలాపాలు వివరించారు. అకాడెమీ ఉపాధ్యక్షులు శ్రీ కె. రాజయ్య వందన సమర్పణ చేశారు.

చివరకు ఒక మాట. ఈ ప్రదర్శనంలో స్మిత అనే చిత్రకారిణి రచించిన "మైకాలిగ్రఫీ" అనే చిత్రం ఉందని దీనిని 16 నెలల నా పాప కుంచెతో కాంపు తండ్రి ఆడ్డంగాను, నిలువుగాను రంగుల చారలు గీచింది. దానిని చట్రంకట్టి నేను పోటీకి పంపాను.

రూపాలు – శ్రీ ఎం. ఈశ్వరయ్య

[అవార్డు, బంగారుపతకం పొందిన శిల్పం]



గుడ్లగూబ – శ్రీ జి. రాజేశం

[అవార్డు పొందిన శిల్పం]



వంటలు



బ్రెడ్ పుడ్డింగ్

కావలిసిన వస్తువులు :

బ్రెడ్ ఆరు స్లైసులు,బంగాళాదుంపలు అరకేజీ, పాలు (కాచిచల్లార్చినవి) 1 కప్పు, పంచదార 1 కప్పు, బేకింగ్‌పౌడర్ 1స్పూన్, చెర్రీపళ్ళు కొన్ని.

తయారుచేసే విధానం :

పాలలో పంచదార వేసి కరిగించాలి. బ్రెడ్‌ను ముక్కలు ముక్కలుగా చేసుకోని ఆ పాలలో నానవేయాలి. బంగాళదుంపలను ఉడకబెట్టి, పై తొక్క తీసివేసి బాగా పిసకాలి. ఇప్పుడు దానికి, పాలు బ్రెడ్ మిశ్రమం, బేకింగ్ పౌడర్ కలిపి మళ్ళీ మొత్తాన్ని ఒక ఐదునిమిషాలపాటు కలుపుతూ ఉండాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని కేక్ ఓవెన్‌లో ఒక ముప్పైనిముషాలపాటు ఉంచి వండాలి. ఓవెన్ లేనివారు కుక్కర్‌లో నలభై నిముషాలు వండాలి. అదీ లేనివారు ఒక పాత్రలో వేడినీళ్ళు మరగబెట్టి అందులో పైన చెప్పిన మిశ్రమాన్ని ఒక మూత ఉన్న టిఫిన్ బాక్స్‌లో ఉంచి దానిని నీళ్ళలో మునగకుండా ఉంచి ఒక నలభై నిముషాలపాటు వండవచ్చు. ఉడికిన తర్వాత ఒక ప్లేటులోకి తీసి పైన చెర్రీపళ్లు అమర్చాలి.

— యం. జరీనా

అమృత గుళికలు

కావలసిన వస్తువులు :

బియ్యం 1 కప్పు, పాలు 2 కప్పులు, చెక్కెర ఒకటిన్నరకప్పు, డాల్డా 1 కప్పు, యాలకులు, 8 కాయలు, జీడిపప్పు లేక బాదంపప్పు 10 గ్రా, కుంకుమపువ్వు కొంచెం.

తయారుచేయు విధానము :


ముందుగా బియ్యం నానబెట్టాలి. నానిన బియ్యమును మరి పల్చగా కాకుండా మెత్తగా రుబ్బాలి. బాదంపప్పు తొక్కతీసి వేయించి సన్నగా ముక్కలు చేయాలి. ఒక పాత్రలో పాలు పోసి కాగుతుండగా చెక్కెర వెయ్యాలి. తరువాత బియ్యపు పిండి వేసి బాగా కలిసే టట్లు తిప్పాలి. నెయ్యి, లేక డాల్డా వేసి అడుగంటకుండా తిప్పి డాల్డాతో బాగా ఉడికిన తర్వాత యాలకుపొడి,కుంకుమపువ్వు బాదంపప్పు మొ॥నవి వేసి దింపి వెడల్పు పళ్లెంలో నెయ్యిరాసి ఈ ఉడికిన పాకాన్ని పోయాలి. వీటిని చిన్న చిన్న గోలీలలాకాని, చిన్నముక్కలుగా కాని చేసి వాడుకొనవచ్చును.

కె. లైలాకుమారి

అసంతృప్తి రూపాలు

అసంతృప్తి
కళాకారులలో
ఆవేశాన్ని
ఆలోచనా స్ఫూర్తిని —
సామాన్యులలో
వైరాగ్యాన్ని
జీవితంపై కసిని —
కల్గజేస్తుంది !

— యస్. యస్. రెడ్డి



'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు తమ పేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

— సంపాదకుడు

అవీ ఇవీ అన్నీ

ఆంధ్రప్రదేశ్ నాటక సంస్థ నటమండలి మూకాభినయ కార్యక్రమాలు :

చెవిటి, మూగ వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాటక సంస్థ, నటమండలి హైదరాబాదువారు మూకాభినయ నాటికను, మరికొన్ని మూకాభినయ కార్యక్రమాలను ఫిబ్రవరి 14న మలక్‌పేటలోని చెవిటి, మూగ పాఠశాల ఆవరణలో విద్యార్థుల వినోదార్థం ఏర్పాటు చేశారు. చెవిటి, మూగ విద్యార్థులు ఈ కార్యక్రమాలను ఉత్సాహంగా తిలకించడమే గాక, వారిలో కొందరు మిమిక్రీచేసి నాటక సంస్థ కళాకారులను, అధ్యక్షుడు శ్రీ ఏ. ఆర్. కృష్ణను ఆశ్చర్య పరిచారు. అందులో శ్రీ ముత్తయ్య చేసిన మూకాభినయం ప్రశంసనీయంగా ఉంది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రామాచారి నటమండలికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

కవన విజయం


కళాభారతి అధ్వర్యంలో 13—2—1983 "కవనవిజయం" జరిగింది. ఈసభకు శ్రీ ఆరుద్ర అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీయుతులు శరభి నరసింహం, వి. ఆర్. ప్రసాద్, కె. సుందరేశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు, ఎస్. శ్రీనివాసులు, వై. శేషగిరీశం, ఎమ్. వెంకటేశ్వరరావు, వి. సుందరరావు, రావి రంగారావు, ఎల్. వెంకటరత్నం, కె. సుబ్రహ్మణ్యం, కుమారి ఎమ్. గిరిజ ఆద్భుతంగా తమ పాత్రలు చిత్రీకరించి హర్షధ్వానాలు అందుకున్నారు. కార్యక్రమానికి శ్రీ కె. వెంకయ్య దర్శకత్వం వహించారు. కవన విజయంలో పాల్గొన్న అందర్నీ కళాభారతి అధ్యక్షులు ప్రమోద ఎడిటర్ శ్రీ ఎమ్. ఎస్. రామ్మోహనరావుగారు చందనపు దండలతోనూ, నూతనవస్త్రాలతోనూ సత్కరించారు. సాంస్కృతిక రంగంలో కళాభారతి చేయాలని ఆశిస్తున్న సేవలను గురించి శ్రీమతి రామలక్ష్మి మాట్లాడారు.

మదరాసులో "బూచి" నాటకం

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ ఎమ్. వి. ఎస్. హరనాథరావు రచించిన "బూచి" నాటకంను 'కళాసాగర్' మదరాసులోని కలైవాణ ఆరంగంలో ప్రదర్శించారు. ఈ నాటకంలో అన్నపూర్ణ, భుజంగరావు, ఇందిర, హరనాథరావులు పాల్గొన్నారు. సఫదర్ హుస్సేన్, కుమార్ సంగీతం అందించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సినీనటులు రావు గోపాలరావు, మిక్కిలినేని, రాళ్లపల్లి ప్రదర్శకులను అభినందించారు. ముఖ్య అతిథి మురళీమోహన్ కళాసాగర్ తరపున అభినయ (ఒంగోలు) వారికి కళాసాగర్ మెమెంటోని బహూకరించారు.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 25–3–'83
దుందుభినామ సం. నిజ ఫాల్గుణ శు. ఏకాదశి
సంపుటము 75 : సంచిక 30
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడి ప్రతి వెల	రు. 1–50
ఆరుమాసాల చందా	రు. 42–90
పోస్టులో ఏడాది చందా	రు. 85–80

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

25.2.83 వెలువడిన వారపత్రిక, రాధ ముఖచిత్రం ఆకర్షనీయంగా ఉంది.

కృష్ణ (పాలమూరు)

* * *

"జయప్రద" ముఖచిత్రం కన్నులుమిరుమిట్లు గొలిపేటట్లు అత్యంత ఆకర్షనీయముగా ఉంది.

బి. లక్ష్మణశాస్త్రి (భీమవరం)

* * *

ముఖచిత్రం నటి జయప్రదనువేసి చాలా సంతోష పరిచారు. జయప్రద నిజంగానే అందంగా ఉంది అని నిరూపించారు.

సయ్యద్ బురహానుద్దీన్ (సికిందరాబాదు)

* * *

4.3.83 నాటి ముఖచిత్రం జయప్రద చాలా ఆకర్షనీయంగా ఉంది. అస్తమానం జయప్రదనే వేస్తున్నారు. అలాకాకుండా వెయ్యని నటినువేస్తే బావుంటుంది.

టి. శ్రీదేవి (చెయ్యేరు)

* * *

నా అభిమాన నటి "జయప్రద" ముఖచిత్రం చాలా ఆకర్షనీయంగా వుంది.

ఎల్. గీతాంజలి, ఇతరులు (గుడివాడ)

* * *

4.3.83 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం (జయప్రద) ప్రకృతి సౌందర్యాన్ని పుణికి పుచ్చుకొని ఎంతో రమనీయంగా ఉంది.

ఎ. శంకరరావు, ఇతరులు (ఇల్లందు)

ముందు భారతీయుడు

25.2.83 నాటి సంచికలో డాక్టర్ జయ్ దుబాషిగారి న్యూఢిల్లీ లేఖ చదివాక ఈ ఉత్తరం రాయలేక ఉండలేక పోతున్నాను. డా. జయ్‌దుబాషి గారు చాలామంచి వ్యాసాలు రాయగలరు. అందులో రవ్వంత కూడా సందేహంలేదు. కాని కొన్ని చోట్ల పక్షపాత ధోరణులు స్పష్టంగా వారి వ్యాసాల్లో కనిపిస్తుంటాయి.

'ఆయన ముందు భారతీయుడు' అనే శీర్షిక గల వ్యాసంలో కేవలం ముస్లింలను దుయ్యడమే వారి అభిమతమని స్పష్టంగా గోచర మవుతుంది. జె. ఆర్. డి. టాటాతో నెగ్గగల ఏ ముస్లిం ఇండస్ట్రియలిస్ట్ అయినా తనుముందుభారతీయుడిని కానని చెప్పుకోవడంలోవెను కాడాడాలేకసిగ్గుపడ్డాడా? భారతదేశపు ఉన్నత పదవి నలంకరించిన డా.జాకీర్ హుస్సేన్ లేదా ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌గారెప్పుడైనా తాము (ను) భారతీయుడిని అలా అయినందుకు గర్వంగాలేదని ఎప్పుడైనా చెప్పారా ? ఈ దేశంలో ముస్లింగా పుట్టినందుకు అవమానంగా ఉందని ఎప్పుడైనా పేర్కొన్నారా ?

పార్శీలులేని రగంలా ముస్లింలు కూడా లేని రంగం బహుశలేదు ! (పార్శీ సోదరులను దూషించడం ఈ ఉత్తరం ఉద్దేశ్యంకాద)

మహమ్మదీయులు (ఇస్లాం) కేవలం భారత దేశంలోనేకాదు ప్రపంచమంతటా ఉన్నదన్న నగ్న సత్యాన్ని డా. దుబాషిగారెలా విడచిపెట్టారో ఆశ్చర్యంగా ఉంది. పార్శీలు ప్రపంచంలో ఎక్కడెక్కడా (శాతం) ఉన్నారో తెలిపి ఉంటే బాగుండేది.

ఫురాన రచయిత డా. జయ్‌దుబాషి గారికి మతం మార్చుకుంటే పెద్దఅపరాధంగా భావిండంలో ఉన్న మర్మమేమిటో బోధపడటంలేదు. మన సంవిధానం మనకిచ్చిన హక్కులు వినియోగించడంలో సిగ్గుపడాల్సిన అవసరమేమిటో ?

అర్థంపర్థం లేకుండా మహమ్మదీయుల మీద విరచుకపడినజయదుబాషిగారివ్యాసం వారికి ముస్లింలంటే ఎంత కనువంటగా ఉందో తెలుస్తూంది.

వందేమాతరం, ఉప్పుసత్యాగ్రహం, బ్రిటిష్ వాళ్లకు ఎదురునిలిచి తుపాకీగోలీలు తిన్నవాళ్లలో, దేశస్వాతంత్ర్య పోరాటంలో ఉరికంబం ఎక్కిన వాళ్లలో మహమ్మదీయులు ఎవ్వరూ లేరా దుబాషిగారు ? ప్చ ! పాపం మీ ధోరణి మహమ్మదీయుల పట్ల వింతగాను, విడ్డూరంగానూ ఉంది.

అమ్జద్ (ఖమ్మం)

తెల్లవారని బతుకులు

ఉన్నవారిగా పుడితే ఏ సమస్యలూ ఉండవు. లేనివారిగా పుట్టినా కష్టాలూ దుఃఖాలూ క్రమంగా అలవాటై పోతాయి. కాని ఉండీలేనివారు అయినప్పుడే ఆ జీవితాలు అటు స్వర్గం చేరుకోలేక ఇటు నరకం అనుభవించలేక నిత్య దుర్భరంగా ఉంటాయి. ఈ సత్యాన్వేషిరు ప్రచురించిన "తెల్లవారనిబ్రతుకులు" కద చెబుతుంది.

శ్రీమతి పరాగిత్ (రాయచోటి)



'వేమన' పద్యాలు


"ఇవే మన పద్యాలు" అను శీర్షికలో, విశ్వవిఖ్యాతి గాంచిన, ప్రజాకవి వేమన అపురూప పద్య రత్నాలకు, 'చిత్ర' వాఖ్యానము చేస్తూ వాటిని ఆధునిక సమస్యలకు సమన్వయింప చేస్తున్న 'బాబు' గారికి అభివందనములు,అభినందనములు—

వి. రఘుపతి (కామారెడ్డి)

కీ. శే మాదిరెడ్డి సులోచన

ప్రఖ్యాత నవలా రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన ఆకస్మిక మరణవార్త ఎందరో అభిమాన పాటకులను విచార సాగరంలో ముంచింది. 'ఇనిస్టిట్యూట్‌ఆఫ్ హిస్టారికల్ స్టడీస్' కలకత్తా వారు భారతదేశములోని ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలను సంక్షిప్తంగా వ్రాసి సప్లిమెంటరీ డిక్షనరీ ఆఫ్ నేషనల్ బయోగ్రఫీ (1947—72)ని ప్రచురించటానికి ఒక బృహత్ కార్యమును చేపట్టారు. మన రాష్ట్రంలోని కొందరుప్రముఖ రచయితలు, రచయిత్రులతోపాటుశ్రీమతి మాదిరెడ్డి సులోచనారాణిగారి సంక్షిప్త జీవితచరిత్రను వ్రాసి పంపే బాధ్యతను నాకు అప్పగించారు .సులోచనగారి బంధువులు, స్నేహితులు ఆమెను గురించి తమకు తెలిసిన విషయాలు జ్ఞాపకాలు వ్రాసి పంపిస్తే సమగ్రమైన సంక్షిప్తచరిత్రను వ్రాయడానికి వీలుఅవుతుంది. ఆవిడ బాల్యజీవితము, విద్యాభ్యాసము, వివాహము, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యోగం, రచనావ్యాసంగము మొదలగు వివరములు వ్రాసి పంపమని ఇటీవల ఒకలేఖ వ్రాశాను. దానికి సమాధానంగా రెండుమూడు రోజుల్లోనేమీరుకోరిన విధంగాజీవిత వివరాలు వ్రాసి పంపిస్తాను అనిసమాధానంఇచ్చారు. మాదిరెడ్డి సులోచనగారి జీవిత వివరాలు సేకరించడం పూర్తి కాకముందే ఆంధ్రుల అభిమాన రచయిత్రి జీవితం అర్థాంతరంగా సమాప్తం కావడం నాకు అంతులేని మనస్తాపం కలిగించింది.

కనకబండి మోహన్‌రావు, చరిత్రశాఖ, ఎస్.బి. ఎస్.ప్రభుత్వ జూనియర్‌కళాశాల, సత్తుపల్లి—507303 (ఖమ్మంజిల్లా)



అతి వైభవంగా బతికే పేదల ప్రతినిధులు

త్రటస్థ దేశాల సమావేశానికి వచ్చే దేశాలలో ఎక్కువ బీదదేశాలు — పోనీ మేము బీద దేశాలవాళ్ళమూ అంటారు వాటి ప్రతినిధులు. కాని, ఆ దేశాల అధ్యక్షులు — ప్రధానులు — షేక్‌ల మీద అయ్యే ఖర్చుని చూస్తే "వీరా బీదవారు ?" అనిపిస్తుంది. ఈ ఖర్చు కొత్త ఢిల్లీలో అయ్యేది, మన ప్రభుత్వం చేయించేది. ఇక ఆ దేశాల ప్రభుత్వాలు వాళ్ళని ఇక్కడికి తీసుకురావటానికి చేసే ఖర్చో ? శాంతి, అంతర్జాతీయ పరస్పరావగాహన మీద ఖర్చు తప్పదు — అని మీరనవచ్చు. నిజమే కాని జనం యొక్క జీవనస్థాయికీ, నాయకులు జీవించే విధానికి కొంచెం పొంతన ఉండొద్దూ ?

గత కొన్ని రోజులుగా ఇక్కడ 5 చుక్కల హోటళ్ళ గోడలని విరక్కొడుతున్నారు తివాసీలని మారుస్తున్నారు. కుర్చీ—బల్లలనీ మారుస్తున్నారు, ఇదంతా చుక్కలే లేని జనం ఖర్చుమీద 5 చుక్కల రాజకీయ నాయకుల కోసం అన్నమాట. ఈ రాజకీయ నాయకులలో కొందరు ఎన్నికలలో గెలిచిన వారు కూడా కాదు. జియా-ఉల్-హక్‌ని పాకిస్థాన్ అధ్యక్షుడు చేసినదెవరు ? క్యాస్ట్రోని ప్రధాన మంత్రిగా ఎన్నుకున్నదెవరు ?

ఈ దేశాలలో అధ్యక్షులనీ, ప్రధాన మంత్రులనీ ఉరి తీసి చంపుతూ ఉంటారు. వీటిలో రచయితలనీ, కవులనీ జెయిళ్లకి పంపుతూ ఉంటారు. ఇక్కడి పత్రికలని తయారుచేసే రాయసకాళ్ళ సంపాదకుల వేషాలు వేస్తూ ఉంటారు. ఈ దేశాల మగ వాళ్లే దర్జాగా భారతదేశానికి వచ్చి వెదుతూ ఉంటారు శాంతి, ప్రజాస్వామ్యం, సర్వజన భ్రాతృత్వం లాంటి మాటలని వల్లిస్తూ ఉంటారు. వాళ్ళకి ఈ మాటలు బజారులో దొరికే సరుకులాంటివి. అంత తేలికగా వాడేస్తూ ఉంటారు వాటిని.

టి. వి. మీద, పత్రికలలో చిన్నపిల్లల బొమ్మలు కొన్ని చూస్తూ ఉంటాము. ఉదరవ్యాధితో మరణావస్థలో ఉన్నవారు చిన్న బస్తీలలో రోడ్ల మీద పడి ఉన్నట్లు ఈ బొమ్మలు తెలుపుతాయి. మధ్య ఆఫ్రికా దేశాలు కొన్నిటి నాయకులు టూనిస్, పారిస్, న్యూయార్క్ — ఇప్పుడు ఢిల్లీ — మొదలయిన మహానగరాలకి వెళ్ళి వస్తూ ఉంటారు. సభలలో పాలుగొంటూ ఉంటారు. వారి దేశాలలో చిన్నా, పెద్దా పాలుకి వందలకొద్దీ

న్యూఢిల్లీ లేఖ



డా॥ జయదుబాషి

చనిపోతూ ఉంటారు. ఆఫ్గనిస్థాన్, కంపూచియా, పారిశ్రామిక మాంద్యం లాంటి విషయాల మీద ఉపన్యాసాలు దంచుతూ ఉంటారు. ఇంకేదీ దొరకకపోతే ఉత్తర-దక్షిణ సమస్య అనబడే దొంగ సమస్యని గురించి మాటలాడుతూ ఉంటారు వాళ్ళ దేశాలలో జనానికి జీవించటమే కష్టంగా ఉంటే వాళ్ళు దానికి సంబంధమేలేని సమస్యలని గురించి చర్చలు జరుపుతూ ఉంటారు.

నాయకులు తమ జనానికి దూరమయిన కొద్దీ ఈ సమావేశాలు ఇంకా ఎంతగానో మారిపోతూ ఉంటాయి. వాటిలో వాస్తవిక వాతావరణం లోపిస్తూ ఉంటుంది. వాటిలో పాలుగొనే వారి ప్రభుత్వాల నడవడి సంగతి సరేసరి పోయిన నెల జింబాబ్వే అనే ఆఫ్రికా దేశంయొక్క లండన్ రాయబారి తన నివాసం కోసం కోటి రూపాయల విలువ ఖర్చు చేసి ఒక ఇల్లు కొన్నాడు. ఈ జింబాబ్వే సంపన్న దేశమా ? కానే కాదు. తమ సొంత దేశంలో ఈ పెద్దమనిషి ఒక స్కూలు టీచరు. ఎలాగో ఎవరినో ఆశ్రయించి రాయబారి అయిపోయాడు అంతటితో ఊరుకోక ఒక ఇల్లు కొనుక్కున్నాడు. ఇది ఇల్లే సుమా ! కార్యాలయం మళ్ళీ వేరే లండన్ టయిమ్స్ పత్రిక ఈ విషయాన్ని గురించి మొదటి పేజీలో వేసింది. బీద సోషలిస్టులనబడేవాళ్ళు తమ జనం మీదకన్నా తనమీదనే ఎక్కువ ఖర్చు చేసుకుంటూ ఉంటారని ఈ పత్రిక సూచించింది. ఇలాంటివాళ ప్రజాస్వామ్య నినాదాలూ, సోషలిస్టు కబురులూ బూటకం అని ఆ పత్రికలో పడిన వార్తాంశం చెప్పక చెబుతోంది. అసలు ఈ రాయబారి జింబాబ్వేకి ఏ పనిమీద వచ్చాడో తెలుసా ? తన దేశానికి మరింత సహాయం సంపాదించటానికి. సహాయాన్ని సంపాదించటానికి లక్షాధికారికి కావలసిన ఇల్లు కావాలి కదా ఈయనకి ?

ప్రజాస్వామ్యానికి వచ్చే ముప్పు ఒక దేశంలోని ధనవంతులూ, పేదవారి మధ్య వ్యత్యాసాల వలన కాదు. ముప్పు వచ్చేది పాలించే వారూ, పాలింపబడేవారి మధ్య తేడాల వల్లనే వస్తుంది. పాలకులు వైభవంగా జీవిస్తూ, జనం హీనంగా బతికితే ప్రజాస్వామ్యం అన గలదా ? మనదేశం సంగతే తీసుకోండి. పోయిన వారం నేను రాష్ట్రపతి జెయిల్ సింగ్ గుజరాత్ పర్యటనని టి. వి మీద చూశాను. ఇది ఒక విశేషమే. గంభీరంగా జరగాలి రాష్ట్రపతి పర్యటన. సబర్మతి ఆశ్రమం యొక్క ఇరుకు దారులలోకి రాష్ట్రపతి ఎక్కిన పెద్ద కారు చొచ్చుకు పోతూ ఉంటె నేను నమ్మలేక కళ్ళు నలుపుకున్నాను. ప్రపంచంలో కెల్లా బీద దేశం భారతదేశం. ఈ దేశంయొక్క రాష్ట్రపతి సబర్మతి ఆశ్రమం చూడాలంటే ఒక పెద

అమెరికా కారు ఎక్కి వెళ్ళాలా? ఈ ఆశ్రమానికీ పెద్ద కారులకీ ఎంత దూరం అంటే ఒక ఎద్దుబండికీ అంతరిక్ష నావకీ మధ్య ఉండేటంత దూరం. మన రాష్ట్రపతి గాంధిగారి స్మృతికి భంగం కలిగించినట్టే 5 చుక్కల హోటళ్లలో దిగే నాయకులు కొందరు తమ ప్రజల శ్రేయస్సుకి భంగం కలిగిస్తున్నారు.

కొన్ని కోట్ల మందికి ఆ రోజు భోజనం ఎక్కడనుంచి వస్తుందో తెలీదు. ఇటువంటి పేదల ప్రతినిధులమని చెప్పుకునే రాజకీయ వాదుల మీద మనం ఇన్ని కోట్లు ఎందుకు ఖర్చు చెయ్యాలి.


మన సమస్యలు ఇంకెవరో పట్టించుకోవాలన్న ఈ తిరోగమన వాదానికి నేను పూర్తిగా వ్యతిరేకిని. ఎవరి సమస్యలు వారికి వారే అక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. బొంబాయి సమస్యని బొంబాయిలోనే పరిష్కరించాలి – న్యూఢిల్లీలో కాదు. పూనాలోని సమస్యలని పూనాలో కాకుండా బొంబాయిలో పరిష్కరించగలరా? అస్సాం సమస్య అర్థం ఇదే. తెలుగు దేశం అర్థం కూడా ఇదే! ఈ దేశం అయిదు వేల ఏళ్ళ చరిత్ర కలది. వాషింగ్టన్ అనే ఊరు లేకమునుపే భారత దేశం ఉంది. ●

గమనిక

వ్యక్తుల పేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరు పైన లేదా కార్డు పైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి పంపండి.

సం.

తిరగబడ్డ కెరటం



అంధ్యాన భగవతీరావు

అతని వయసు ఫిఫ్టీఫైవ్!

ఆమె వయసు ట్వంటీఫైవ్!

అతనిది కోరికలు ఉడిగిపోతున్న వయసు!

ఆమెది కోరికలు ఉడుకుతున్న వయసు!

అతను ఎన్నోపూవుల మకరందం గ్రోలిన తుమ్మెద!

ఆమె అప్పుడే వికసించిన తాజా సుమం!

అతనికా వయసులో కూడా, ఇంకా ఎన్నెన్నో కొత్తకొత్త రుచులు చవి చూడాలని ఉబలాటం!

ఆమెకా వయసులోనే నెత్తిమీద ఎన్నెన్నో బాధ్యతలు . బరువులు ... బాధలు ... ఏదో తెలియని వైరాగ్యం!

* * *

అతనామెను కోరాడు తమకంతో—

ఆమె అతన్ని నిరాకరించింది అసహ్యంతో—

అతను కోపంతో వ్రజిరీలా డు.

ఆమె భయంతో వొణికిపోయింది.

అతను వలుగురిని కూచోపెట్టి పోషించగలడు.

ఆమె వలుగురిని కూచోపెట్టి పోషించాలి.

అతనామెకు బాసుడు!

ఆమె అతనికి స్టెనో!

అతను పులి!

ఆమె పిల్లి!

* * *

ఆ రోజు బాసుడి బర్త్‌డే!

స్టెనోకి బాడ్‌డే!

"ఈ రోజు నన్ను సంతోషపెట్టు! నీ వొళ్ళు బంగారం చేస్తాను" అన్నాడతను లాలనగా.

"అది ఈ జన్మకు జరగనిపని" అందామె కఠినంగా.

"అయితే ఇదుగో నీ ఉద్యోగానికి ఉద్వాసన" ఆఖరి అస్త్రం ఊస్టింగ్ ఆర్డర్ రూపంలో ఆమె పైకి విసిరాడు.

ఆమె దెబ్బతిన్న లే(డీ)డి, రెక్కలు తెగిన పక్షి, అడకత్తెరలో పోకచెక్క, నడిసముద్రంలో (తెరచాప తెగిన) నావ, తెగిన గాలిపటం ... మొదలైనవాటిలా విలవిలలాడి పోలేదు. న్నరున కాగితం చించేసి, తియ్యగా... తేనెలో ఊరబెట్టిన మామిడి పండులా నవ్వింది.

బాసుడు—బాదుషాలా మెత్తబడి, బాదం హల్వాలా కరిగిపోతూ, బందరు లడ్డూ తిన్నట్టు ఫీలయి, గాలి కొట్టిన బంతిలా రెండింతలు ఉబ్బిపోయాడు. పోయాక ...

"నా రాణీ! ... వలపుల విరిబోణీ ... అప్పులమిన్న! ... చక్కని చుక్కా! .... బంగరు బొమ్మా! ... సాయంత్రం మా ఇంటికి పార్టీకి వచ్చేయమ్మా!. అక్కణ్నించలా ఫైవ్‌స్టార్ హోటల్కి చెక్కేద్దాం. స్పెషల్ స్వర్గసుఖాలు ఎంజాయ్ చేసుకుందామ"ని కవిత్వం కక్కాడు.

ఆమె కళ్ళు చిలిపిగా నవ్వాయి.

అతని పళ్ళు వికృతంగా ఇకిలించాయి.

ఆమె గాల్లోకి ముద్దు విసిరింది.


అతనది అందుకోబోయి...బోర్లాపడ్డాడు.

ఆమె కిల కిలా నవ్వింది ...

అతను వికవికా నవ్వి ...

ఆమెను వాటేసుకోబోయాడు ... తుమ్మజిగురులా.

సంపూర్ణ పోషకాహారంలో అన్ని పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వుండాలి...



సిరిలాక సంపూర్ణ పోషకాహారాన్ని సిద్ధం చేస్తుంది— రుచికరమైన విధంగా.

మీ పాపకి నాలుగు నెలలు నిండి ఘన పదార్థాలు తీసుకోడానికి సిద్ధంగా వున్నప్పుడు, సిరిలాక్ గురించి మీ డాక్టర్‌ని సం పదించండి. మీ పాపకి సిరిలాక్ ఆహారంగా యిచ్చిన ప్రతి పర్యాయము సంపూర్ణ పోషకాహారం యిచ్చామనే నమ్మకం మీకు మరొకసారి కలుగుతుంది.

అనగా సిరిలాక్ యిచ్చిన ప్రతి పర్యాయము ఒక ఘన ఆహార పదార్థం నుంచి అవసరమైన అన్ని పోషకాలు, మాంసకృత్తులు, కాలరీలు, పాపకి లభిస్తున్నట్లే. అది యిస్తూ పోషక పదార్థాల లోపం తొలగించడానికి మరొకటి ఇవ్వవలసిన అవసరం లేదు.

గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు, పంచదార రుచికరంగా కలిపి వుండడం చేత సిరిలాక్‌కి ఈ సంపూర్ణ పోషకత్వం, రుచి లభించాయి. శరీర నిర్మాణానికి మాంసకృత్తులు, శక్తికి పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, అన్ని విధాల పెరుగుదలకి అత్యంత అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సిరిలాక్ అందచేస్తుంది.

మీ పాపకి సిరిలాక్ యివ్వండి—పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.



సిరిలాక్®

పాలు పండనే వున్నాయి

SAA/FSL/C/2670 TEL



సిరిలాక్ తయారు చేయడం ఎంతో సులభం. దీనిని ముందుగా మరగబెట్టిన గోరువెచ్చటి నీటిలో చేర్చండి. ...

NESTLÉ.

మ న వి

డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి శీర్షికలకి ప్రశ్నలు పంపేవారు తాము పంపే శీర్షిక పేరు రాసి కేరాఫ్ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగర్, వి జ య వా డ – 520003 అన్న చిరునామాకి పంపాలి. రాసిన వారి పూర్తి పేరు, చిరునామా యివ్వడం ఎంతైనా అవసరం –సం.





తిరగబడ్డ తెరటం

ఆమె పరుగెత్తిపోతోంది... పాదరసంలా.

అతను రివాల్వింగ్ చైర్‌లో కూచుని ఊహాలోకాల్లో తేలిపోయాడు.

ఆమె టైపురైటర్ ముందు కూలబడి ఊహల్లో మునిగిపోయింది.

* * *

అయిదు చుక్కల హోటల్లో చుక్కేసుకుని, పక్కనున్న చక్కనిచుక్క పరువాలతో పండగ చేసుకుంటే, భలే రంజాగా ఉంటుంది (ట). ఆ మజా బాసుడి లాంటి అనుభవజ్ఞులకేగాని అందరికీ తెలుస్తుందా !?

* * *

ఆ సాయంత్రం

బాసుడిగారి భవనం జిగ్ జిగ్ జిగేల్ మంటూంది-రంగుదీపాల తోరణాలతో.

పోర్టికో కళకళ లాడుతోంది-ఖరీదయిన కార్లతో.

భవనం లోపల, ఆకాశమంత విశాలమయిన హాల్లో ఆడామగా, మగాఆడా, ఆడలాంటిమగ, మగలాంటి ఆడవారితో రెండో స్వర్గంలా ... కన్నుల కింపుగా వెలిగిపోతూంది

బా సు డు ము స లి మ న్మ దు డి లా ముస్తాబయాడు.

బాసుడి ధర్మపత్ని అమ్మవారిలా అలంకరించుకుని హొయలు వొలకబోస్తోంది – అడుగడుగునా.

అతిథి దేవుళ్ళూ...దేవతలూ ... 'హేపీ బర్త్‌డే టూయూ'అంటూ కుక్కల కోరస్‌గా అందుకోగా ...

సమధికోత్సాహంతో బాసుడు-కొంపలార్పి నట్టే – కొవ్వొత్తులార్పి, కేకు ఖండన జేసాడు.

అప్పుడతిథి దేవుళ్ళూ ప్లస్ దేవతలూ మరింత అత్యధిక సమధికోత్సవాలతో బలం పుంజుకుని – చావు డప్పుల్లా – చప్పట్లు కొట్టారు.

ఆ సమయంలో ...

హ ఠా వి డి గా, కొంపలంటున్నప్పుడొచ్చే ఫైరింజనులా వచ్చింది బాసుడి స్టెనో వస్తూనే సరిగమలు నొక్కినట్టు 'స' ని సాగదీసి 'రి' చెప్పింది. అంతటితో ఊరుకోక, బాసుడు ఖండించిన కేకు ముక్కను, బాసుడి నోట్లో కూరింది-ఆప్యాయంగా.

అప్పుడందరూ మళ్ళీ పిడకలు చరిచినట్లు చప్పట్లు కొట్టారు.

బాసుడు కేకు నమలి, మింగడంలో బిజీగా ఉన్నాడు. స్టెనో తన వ్యానిటీ బాగ్ లోంచి ఒక కాగితాన్ని తీసి, కోకిలలా గొంతు సాగదీసి –

"గౌరవనీయులయిన బాస్‌గారి జన్మదిన శుభసమయంలో, నేనో అపూర్వమయిన చిరుకానుక సమర్పించుకునే ముందు, ఈ ప్రశంసా పత్రాన్ని చదివి అందరికీ వినిపింపజేయమని కోరుతున్నాను." అంది.

అతిథి దేవుళ్లలో ఒక దేవుడా 'ప్రశంసా పత్రాన్ని' అందుకుని –

"శ్రీమాన్ బాస్‌గారు తమ ఆఫీసు స్టాఫ్‌ను, ముఖ్యంగా స్టాఫ్‌లోని అందమయిన యువతుల్ని తన వారిగా, వారి కష్టసుఖాల్ని తనివిగా భావిస్తూ కంటి రెప్పవేయక చూసుకుంటారు. వారి సహృదయానికి జోహార్లర్పించుకుంటూ, ఈ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను" అని చదివాడు.

అపర రతీదేవిలా అలంకరించుకుని, మేనకలా నడచివచ్చి, ఊర్వశిలా అందర్నీ ఊరిస్తున్న, రంభ లాంటి తన పి. ఏని చూసి వెయ్యి వోల్టేజి బల్బులా వెలిగిపోతున్న బాసుడి ముఖారవిందం, చప్పన అట్లపెనంలా రూపాంతరం చెందుతున్న సమయంలో –

ఎర్రటి కార్పెట్టుకు, లేతతమలపాకులాంటి అందమయిన పాదానికి మధ్య మెరిసిపోతున్న తన హైహీల్ కేసి, స్టెనో చేయి మెరుపులా వెళ్ళింది.

* * *

"ఆటోలో అరటిపండు. ఆ అమ్మాయి కొట్టిందని నాకేం బాధలేదుగాని, మా ఆవిడ భర్తనన్న గౌరవం ఏమాత్రం లేకుండ అప్పడాల కర్ర ప్రయోగించడం మా చెడ్డ అవమానంగా ఉందోయ్"అన్నాడు బాసుడు–బూరెలా ఉబ్బిన మూతితో – డాక్టరు మిత్రున్ని చూస్తూ.

"అయితే ఇష్టఖర్మేంచేద్దామనుకుంటున్నావ్ మీ ఆవిణ్ని ?" పీకిన రెండు పళ్ళు బేసిన్‌లో పడేసి చేతులు కడుక్కుంటూ అడిగేడు డాక్టరు

"ముందు బంగారప్పళ్ళురెండు కట్టించుకుని, ఆ తరువాత తీరిగ్గా ఆలోచిస్తాను" అన్నాడు బాసుడు. ★

వారఫలం

25-3-1983 శుక్రవారం మొదలు
31-3-1983 గురువారం వరకు

♈ మేషం: ధన లబ్ధి గలవారం. పదిమందిలో పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వారాంతంలో సభా గౌరవం చేకూరుతుంది. కొందరకు పత్రికా గౌరవం ఏర్పడ గలదివాలే. స్త్రీలకు: ప్రసిద్ధుల పరిచయం, ఉద్యోగ లాభం గలవారం.

♉ వృషభం: దైవ కార్యానుకూలతకు అవకాశ మున్నది. మిత్ర సందర్శనకు అవకాశం గలవారం. కళా రంగంలో మీ పేరు ప్రతిష్ఠలు అతిశయించ గలవు. ఉద్యోగంలో కొందరకు ఆశించిన 'ప్రమోషన్' లభించే మార్గ మున్నది. స్త్రీలకు: వస్త్ర వాహనములు చేకూర్చు కొనుటకు అవకాశం గలవారం.

♊ మిథునం: పెద్దల పరిచయం, వ్యాపారాను కూలం, వ్యవహార విజయం, నూతనంగా గృహ నిర్మాణావకాశాలు లభించ గలవారం. సభా గౌరవం కొందరకు, నూత్న వ్యాపార ప్రారంభం కొందరకు చెప్ప వచ్చు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు లాభదాయక మైన అవకాశా లుంటాయి.

♋ కర్కాటకం: నూతన వస్తు సేకరణకు అవకాశ మున్నది. నూతనంగా గృహాభి వృద్ధి చేసికొనే అవకాశ మున్నది. కొందరకు సభా గౌరవం చేకూరుతుంది. వ్యాపార నిమిత్తం కొందరకు ప్రయాణాలు చెప్పవచ్చు. స్త్రీలకు: ఒకటి రెండు విధానాలలో ఒకవేళ ఉద్యోగ రీత్యా కావచ్చు లాభ దాయకం.

♌ సింహం: మాట పట్టింపులు బంధువులతో మిత్రులతో ఏర్పడ వచ్చు. విచిత్ర వస్తు సేకరణకు, క్రయ విక్రయానికి అనుకూల వారం. చాల దినాలుగా చేతికి అందని పైకం ఈ వారాంతంలో అంద గలదు. అవసరాలు తీరగలవు. స్త్రీలకు: బంధువులు యింటికి రావటం, పని తొందరతో కాల వ్యయం జరుగుతుంది.

♍ కన్య: తోడి వారితో గాని, చుట్టు ప్రక్కల వారితో గాని గొడవలు ఏర్పడ వచ్చు. 'కోర్టు' వ్యవహారా లుంటే మీకు అనుకూలమే. ప్రయాణాలు చేయ వలసి వచ్చినా ఆపుకోవటం మంచిది. స్త్రీలకు: ఉద్యోగ మందు ప్రగతి, ఉత్సాహం కనిపిస్తుంది. కొందరకు ఉద్యోగ పతనం చెప్పవచ్చు, గ్రహించండి.

♎ తుల: మీ కేదైన పదవి ఉంటే అది ఊడిపోయే మార్గ మున్నది. మీ వ్యాపారంలో ఒడి దుడుకు లుంటాయి. సహజంగా శాంత స్వభావు లైన మీరు ఉద్రేక పూరితులయ్యే సంఘటన లుంటాయి. ఉద్యోగ వృత్తులందు వెనుక ముందులు ఆలోచించటం అవసరం. స్త్రీలకు: శ్రద్ధా సక్తులతో ఒకానొక కార్యాన్ని విజయవంతంగా కొనసాగిస్తారు.

♏ వృశ్చికం: గ్రహించండి. వ్యాపారం అంత సుకరంగా సాగే మార్గం లేదు. అయినవారితో చాల మందికి పేచీలు రాగల అవకాశం ఉన్నది. జాగ్రత్త! ప్రయాణావకాశా లుంటాయి. ఆపుకోవటం ఎంతైనా శ్రేయస్కరం. స్త్రీలకు: చాలమందికి నూతనోద్యోగావకాశాలు లభిస్తాయనటం న్యాయం.

♐ ధనుస్సు: ధనలబ్ధి గల వారం. ప్రత్యర్థులను ఎదుర్కొన వలసిన పరిస్థితు లుంటాయి. ప్రయాణాలు సాగించటం మంచిది. పదిమందిలో పేరు ప్రతిష్ఠలకు అవకాశ మున్నది. చాల కాలంగా చేతి కందని ద్రవ్యం అంది తీరుతుంది. స్త్రీలకు: అనుభవం గణనీయంగా పరిగణింప బడుతుంది. నలుగురలో పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

♑ మకరం: వ్యాపార మూలకంగా ఏవైనా చిక్కులు రాగలవు. అమూల్యము లయిన వస్తువులు కొనుగోలు చేయ నున్నారు. గ్రహించండి. మీ సంతాన నిమిత్తమై చేసిన ప్రయత్నాలు ఫలవంత మవుతాయి. స్త్రీలకు: బంధువుల కలిసి కోవటం, వృత్తిలో పైయంతస్థుకు పోయే మార్గం ఏర్పడుతుంది. అంటే చాలమందికి 'ప్రమోషన్ల'కు అవకాశం గలదని భావం.

♒ కుంభం: సభా గౌరవం కొందరకు నిశ్చయం. దూర దేశాలకు పోయే అవకాశం ఉన్నది. కొందరు విలాస యాత్రలకు పోయే ఆలోచనలతో వారం గడిపి వేస్తారు. వ్యాపార నిమిత్తం పెద్దలనో, మిత్రులనో కలిసికొంటారు. స్త్రీలకు: ఆదాయం, కార్యానుకూలం, ఆనందం, హాయి చెప్ప దగిన వారం.

♓ మీనం: 'పని యెక్కువ ఫలం తక్కువ' అనేలా గుంటుంది. చేసిన ప్రయత్నా లన్నీ వ్యర్థం అనిపిస్తుంది. వ్యాపారం కూడా కుంటు పడుతుంది. బంధువులతో మాట పట్టింపులు రావచ్చు, జాగ్రత్తగా మెలగటం న్యాయం. స్త్రీలకు: వస్తు వాహనాలు సమకూర్చు కోవటం, ఉద్యోగ ప్రగతికి ఆశించటంలో వారం గడుస్తుంది.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి★


వ్యక్తిగతం



డాక్టరు రాబర్ట్ జార్విక్ (36 సంవత్సరాల వయసు) తయారు చేసిన కృత్రిమ హృదయంతోనే డాక్టర్ బార్నీ క్లార్క్ సజీవంగా ఉన్నాడు. ఈ బొమ్మ గుండె వెల సుమారు 16500 డాలరు ఉంటుంది. దానిని తగిలించటానికి 15,000 డాలరులు అదనంగా అవుతుంది. ఇంకా ఏమి కర్చులు ఉంటాయో తెలీదు. కృత్రిమ హృదయాన్ని గురించి పాశ్చాత్య దేశాలలో విరివిగా చర్చలు జరుగుతున్నాయి




ఈయన పేరు ఎందరి కాళ్ళ కింద నలుగుతుందో చెప్పలేము! పాదరక్షల పరిశ్రమల అధినేత శ్రీ థామస్ బాటా కెనెడాలో ఉంటారు. భారతదేశానికి రావటం ఆయనకి ఇది 40వ సరి! అసలు బాటా కుటుంబం చెకోస్లోవాకియాకి చెందినది. హిట్లర్‌తో సహకరించాడని తరిమివేశారు. ఈ పరిశ్రమని పెట్టిన ఆయనని [బాటా అంటున్నారు కాని అసలు 'బొట్యా' అనాలిట!] శ్రీ బాటా ఇటీవలే ఢిల్లీ వచ్చారు...



క్లవుస్ బార్బీకి "లయాన్ – కసాయివాడు" అన్న బిరుదు వచ్చింది. స్వయంగా 4000 మందికి మరణదండన విధించాడు. ఇతను 1942–44 మధ్య ఆకాలంలో ఈ జర్మన్ (నాట్జీ) ఆఫీసరు ఫ్రాన్సులో ఉండేవాడు. లయాన్ పట్టణంలో ఎక్కువగా ఉండేవాడు. అక్కడ ఉంటూ ఫ్రాన్సువారిని ఎందరినో చంపించాడన్న మాట. రెండవ ప్రపంచ యుద్ధం అయిన తరువాత అతను ఎలాగో తప్పించుకు పారిపోయాడు. ఈమధ్యనే బొలీవియాలో ఉంటే పట్టుకున్నారు. ఇప్పుడు బార్బీ పట్టివేతవలన సమస్యలే ఎక్కువగా రావచ్చునని అనుకుంటున్నారు. ఎందుకంటే, అతను తప్పించుకోవటానికి అమెరికా గూఢచారి సంస్థ సాయపడిందన్న ఆరోపణలు వినవడుతున్నాయి. ఫ్రాన్సులో కూడా అతనితో కలిసి పని చేసినవారి పేరులు కొన్ని బయట పడవచ్చుట...

జీవిత సమరం

సీరియల్



యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

10

(గత సంచిక తరువాయి)

మానవ జీవితాలలో అనుకోని మార్పులు కల్గుతుంటాయి. అవి మంచికో చెడుకో కొన్నాళ్ళు గడుస్తేగాని నిర్ణయించడం కష్టం.

సుబ్బాయమ్మ ఒకనాడు కోడలితో ముచ్చటగ నదికి వెళ్ళి తనో బిందెడు మంచి నీళ్ళు తెచ్చింది. అలా వస్తున్నప్పుడు త్రోవలో ఎవరో పారేసిన కుళ్ళిపోయిన అరటిపండును చూడక కాలువేసి జారిపడింది. దానితో నడుము దగ్గర ఎముక కాస్త చిట్లింది. ఎలాగో కుంటుకుంటూ ఇంటికిచేరి మంచమెక్కింది. అంతే ఓ నెల్నాళ్ళు మంచం దిగలేక పోయింది. ఇంటి చాకిరి నీరజ మీద పడింది. పనిమనిషి అప్పటికే ఇల్లు తుడవడం, బట్టలు తడిపి ఆర వేయడం, అత్తగార్కి సహాయం చేయడం మరో అయిదు రూపాయలు జీతం యెక్కువ పుచ్చుకుని చేయనారంభించింది.

ఆ సమయంలో హఠాత్తుగ మోహనరావు చాల మంచి వాడయిపోయేడు. ఇంట్లో త్రాగడం మానివేసేడు. సాయంత్రం యేడు గంటలయేసరికి ఇంటికి చేరేవాడు. నీరజ తనతో మాట్లాడకపోయినా, ఆమెను అనునయించి ఆమెతో మాట్లాడి మళ్ళీ మెల్లగ స్నేహం చేసుకున్నాడు. ఒక ఇంట్లో ఉంటు అన్నీ తనే చేస్తున్న నీరజకు భర్తతో మాట్లాడకుండ గడపడం దుర్లభంగానే తోచింది. అందుకే భర్త తనని ప్రాధేయపడుతున్నాడని తెల్సుకుని మళ్ళీ అతడితో మాట్లాడడం మొదలెట్టింది. ఆసరికి భర్త తనను బాగా తన్ని తన బంగారు గొలుసు తీసుకున్న వైనం మర్చిపోడానికి యత్నించింది. జీవితంలో రాజీ పడడం నేర్చుకుంది. భర్త బాగుపడ్తాడేమోనన్న ఆశ కల్గింది.

మోహనరావు మళ్ళీ ప్రేమగ నీరజను చూసుకోనారంభించేడు. నీరజ మెదడు విరుద్ధంగా చెప్తున్నప్పటికీ, ఆమె హృదయం అతడివైపు మొగ్గు చూప జొచ్చింది. అతడి ప్రస్తుత ప్రవర్తన చూస్తుంటే గతమంత నిజంగా జరిగిందా అన్న అనుమానం నీరజకు కల్గకపోలేదు. మోహనరావు ఇంట్లో త్రాగడం లేదు సరికదా బయట త్రాగి కూడ రావడం లేదు. వారం వారం సినీమాకి నీరజను తీసుకుని వెళ్తున్నాడు.

అందరు అంటే ఇరుగు పొరుగు వాళ్ళు, స్నేహితులు కాస్త ఆశ్చర్యపోయిన నీరజ తన సౌందర్యంతో భర్తను ఆకట్టుకుందను కున్నారు ఇంట్లో పోట్లాటాలు మరిలేవు. ఒకసారి ఇంటికి నీరజ అత్తగార్ని చూడడానికి యేనాంలోని తెల్సిన వాళ్ళు ఒకరు వచ్చేరు.

"సుబ్బాయమ్మ వదినా! ఒంట్లో ఎలా ఉంది?"

"ఏమమ్మా కామేశ్వరి నన్ను చూడడానికి ఇప్పుడా తీరుబాటయిందా? ఈ పది రోజులు రాలేదేమిటి ?" అని కాస్త విష్టూరంగానే అడిగింది.

"మరేమి లేదు వదినా, మా బాబాయిగార్కి రాజమండ్రిలో సుస్తీ చేస్తే అక్కడ రక్షణ లేకపోతే నేను మావారు వెళ్ళేం. మొన్ననే వచ్చేం. రాగానే నిన్న ఎవరో చెప్పేరు సుబ్బాయమ్మగారి నడుం విరిగి మంచానపడిందని. చాల బాధపడిపోయేను ఏమయిందేమిటి ?"

సుబ్బాయమ్మకు నడుం విరిగిందని ఎవరైన అంటే ఆమెకు ఎందుకో ఎంతో సంతృప్తి. తను పడని బాధను, తన కష్టాన్ని చిలవలు పలవులుగా చేసి మరి చెప్పింది. ఆ సందర్భంలోనే తన కోడలు మంచితనాన్ని పొగిడింది.

"కామేశ్వరి వదినా! నా ఇంత కష్టంలోను నా స్వంత కూతురులా చేసిందనుకో నా కోడలు. మేమెంతో అదృష్టం చేసుకోబట్టే మా కంత మంచి కోడలు దొరికింది. నా కొడుకు, నేను ఆమెవల్ల యెంతో మేలు పొందుతున్నాం. ఇంట్లో వంటతో బాటు అంత చాకిరీ చిన్నదైన ఎంతో ఓర్మితో, శ్రద్ధగా చేస్తోంది. పైగా నా అవుసరాలన్నీ తీరుస్తుంది. నేను మంచమెక్కేనన్న కష్టాన్ని నాకు తోచనీయడంలేదు."

"అదృష్టమమ్మా నీది. మా కోడలుంది చూడు వరికోతనుకో. గట్టిగా చెప్తే రక్కుతుంది. మెల్లగా చెప్తే వినిపించుకోదు. దాని చాకిరి చెయ్యలేక నేను చస్తున్నాననుకో."

"పోనీ మీ అబ్బాయిచేత చెప్పించరాదు ?"

"వాడా! వాడు దాని కొంగు పట్టుకుని తిరుగుతాడు. అది చెప్పిందే వాడికి వేదవాక్కు. ఏమైన నేనంటే అది ప్రేమంటాడు. దిక్కుమాలిన ప్రేమలు! మేము మాత్రము ప్రేమ నెరుగకుండానే ఇంతమంది పిల్లల్ని కన్నామేమిటి ?"

"అంతేనమ్మా. మా అబ్బాయి, కోడలు చిలక గోరింకలనుకో, గాని అమ్మాయి అలా అని విసరుగా ప్రవర్తించదు. నేనంటే ఎంతో అభిమానం నేను అంతేననుకో దాన్ని తల్లిలా ఆదరిస్తాను."

"ఇప్పుడెలాగుంది సుబ్బాయమ్మ వదినా ?"

"బాధలేదుగాని ఇంకా మంచం దిగి నా పనుల్ని నేను చేసుకోలేకపోతున్నాను. డాక్టరు మరో పదిహేను దినాలు పడ్తుందంటున్నాడు."

"పాపం! ఎప్పుడు ఏదో వ్యాపకంలో ఉండే దానివి, ఇలా మంచం మీద అంటుకుపోవడం బాధకరమే. నేను వచ్చిపోతుంటానులే వదినా."

"నువ్వు వచ్చిపోతుంటే నాకు కాస్త ఉపశమనంగా ఉంటుంది."

"అలాగే – మరి వెళ్ళొస్తా" అని కామేశ్వరమ్మ వెళ్ళిపోయింది.

పక్క వంటింట్లో పని చేసుకుంటున్న నీరజ ఈ సంభాషణంతా వినింది. అత్తగార్కి తనమీద అంత మంచి అభిప్రాయం, అంత అనురాగమున్నందుకు చాల ఆశ్చర్యపోయింది.


నాల్గురోజులుపోయేక కమల వచ్చింది ఇంటికి. ఆ ఊరులో నీరజకు ఉన్న ఒక్కగా నొక్క స్నేహితురాలు కమలనే చెప్పొచ్చు. నీరజ కమలతోనే మనస్సిప్పి మాట్లాడుతుంది.

"నీరజక్కా మీ అత్తగార్కి ఎలా ఉంది ?"

"మా అత్తగారు మెల్లగా కోలుకుంటున్నారు– గాని ఆమెకి అనుకోకుండ బోలెడంత సానుభూతి లభిస్తోంది. దాంతో మా అత్తగారు అందరికి నడుము విరిగిపోయిందనే చెప్తోంది."

ఇద్దరు ముందు గదిలో కూర్చుని ఆప్యాయంగా

జరిగిన కథ – 6 : నీరజ తండ్రి పురుషోత్తం. తల్లి పాము కాటుకు గురై మరణిస్తుంది. నీరజ ఇంటర్ వరకు చదివి ఆపైన స్తోమత లేక ఆపేసింది. వున్న ఒక్క అన్న మిలటరీలో చేరిపోతాడు. తండ్రి చేస్తున్న స్కూలు టీచరు ఉద్యోగంలోంచి రిటైరవుతాడు. నీరజకు వచ్చిన సంబంధాల్లో తండ్రికి నచ్చక కొన్ని జాతకాలుకలవక ఒకటి తప్పిపోతాయి. చివరకి దూరపుబంధువొకాయన సహాయంతో ఓ రెండో పెళ్లివాడితో నీరజ పెళ్లి చేయటానికి నిశ్చయించుకొంటాడు ఆమె తండ్రి. నీరజ పెళ్లి మోహన్‌రావ్‌తో జరిగిపోతుంది. ఆ తర్వాత ఆమె తండ్రి మరణిస్తాడు. ఎంతో ఉత్తముడు అనుకొన్న తన భర్తకు లేని వ్యసనమంటూ లేదని, తన అత్త ఆడేదంతా నాటకమని తెలుసుకొంటుంది నీరజ. గతంలోంచి భవిష్యత్తులోకి వస్తే నీరజ ఓ హాస్పటల్‌లో నర్సు. అదే హాస్పటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ కృష్ణ నీరజ గతం ఏమైనప్పటికీ ఆమెను పెండ్లి చేసుకొంటానని చెప్తాడు. ఫైర్ ఆక్సిడెంట్‌లో వళ్లు కాలి ఆ హాస్పటల్‌లో జేరిన వసుమతినుంచి సమాచారం సేకరించటానికి నిర్ణయించుకొంటుంది నీరజ. మళ్లీ నీరజ గతంలోకి వెళ్తుంది. తన దగ్గర డబ్బు ఏమీ లేదని, తన అన్న తనకు ఇవ్వడని నిర్మొహమాటంగా చెప్పిన నీరజను కొడతాడు ఆమె భర్త. సుబ్బాయమ్మ దూరపు బంధువు ద్వారా ఆ ఇంటి పరిస్థితులు, మోహనరావ్ మొదటి భార్య ఎలా చనిపోయిందీ అన్నీ తెలుసుకొంటుంది నీరజ.



ఏ అరమరికలు లేకుండా మాట్లాడుకుంటున్నారు.

''ఇంటి చాకిరీ, మీ అత్తగారి చాకిరితో సతమతమవుతున్నావన్నమాట.''

''దానికేంలే మనస్సులో బాధ లేకపోతే శరీర శ్రమను ఎంతైన ఓర్చుకోగలను.''

''అయితే మా బావగారు బాగానే ఉన్నారన్న మాట.''

''ఆ సంగతి నువ్వు చెప్పాలి.''

''నేనా ?'' — కమల ఆశ్చర్యపోయింది.

''మరేం లేదులే — ఊర్లో మీ బావగారి గురించి ఏమనుకుంటున్నారు ?''

''పాత వార్తలే — తాజా వార్తలు ఏమి లేవులే.''

''కమల ! పోనీ నేను చెప్పనా తాజావార్తలు.''

''చెప్పు — వింటాను.''

''మీ బావగారు ఇప్పుడు త్రాగడం లేదు. కాకినాడ వెళ్ళడం లేదు. సినిమాలకు నన్ను తీసుకుని వెళ్ళందే వెళ్ళడం లేదు. నాతో పోట్లాడడం లేదు.''

''ఎన్నాళ్ళయింది ?''

''సుమారు నెల్లాళ్ళయింది — మా అత్తగారు మంచం యెక్కిందగ్గర్నుంచి.''

కాస్సేపు ఆలోచించింది.

''అక్కయ్యా ! నాకు నమ్మకం కుదరడం లేదు. ఇందులో ఏదో మోసముందని నాకు అనిపిస్తోంది.''

అరిందాలా కమల ఆలా అంటుంటే నీరజకు నవ్వు వచ్చింది.

''ఎవర్ని మోసం చేయడానికే ?''

''నిన్నే — ఇంకా ఈ ఊరివాళ్ళని.''

''ఎందుకేమిటి ?''

''ఆ మధ్యన మరీ అంత చెడ్డపేరుని తెచ్చుకున్నాడు కదా. కాస్త చెరుపేసుకుందికి. నిన్ను మోసం చేసి నీ దగ్గరున్న డబ్బు, నగలు మెల్లగా కాజేయడానికి.''

''వెర్రిదానా! నా దగ్గరేముందని? డబ్బు, ఆస్తి లేనేలేదు. ఇక మిగిలింది ఈ జతగాజులు తులంన్నరవి అమ్మితే రెండు వేలు కూడ రావు. వీటికోసం ఈ నటన అనవసరం. నన్ను నాలుగు బాది తీసుకుని పోవచ్చుకదా ? ఊర్లోవారి మంచి అభిప్రాయంకోసం ప్రాకులాడే మనిషయితే అలా ఇంటికి మరో ఆడదాన్ని తేరుకదా, తప్పత్రాగి ఇంటికి రారుకదా ? కాదు కమల ! మీ బావగారు మారిపోయేరనుకుంటున్నాను''

''సరే నీ నమ్మకాన్ని నేనెందుకు వమ్ము చేయాలి ? కాని నువ్వు కాస్త జాగ్రత్తగా ఉండు ఈలోగా నేను కొంత సి. ఐ. డి. పని చేస్తాను.''

''ఒద్దులేవే. మనం అనుమానిస్తున్నామని మంచితనం పోవచ్చేమో !''

''అనుమానించవల్సిన మంచితనమైతేఎన్నాళ్లు నిలుస్తుంది చెప్పు ?''

''అదికాదే — ఇప్పుడు అది నటనైన, సహజంగ వచ్చిన మార్పైనా నా మనస్సుకు శాంతిగా ఉంది ఇంట్లో గొడవలు లేవు. వేళకి ఇంటికి వస్తున్నారు. కాకినాడ పోవడం లేదు. అర్థరాత్రివరకు పేకాటలు, త్రాగడం లేవు. చాల సహృదయతతో నాతో మాట్లాడుతున్నారు.ఒకవేళ ఇదంతా నటనే అనుకో- కాని దానివల్ల నా మనస్సుకు ఉపశమనమే కల్గుతూంది కాని వేరే ఏమి లేదుకదా.''

''సరేలే — బావగారు చాలా మంచివారు — ఓకే ''


''ఓకే.''

కమల ఆలోచిస్తూనే ఇంటికి పోయింది. నీరజ కాసేపు అలా ఆలోచించి అత్తగారి పిలుపు వినిపించి వెనుక గదికి వెళ్ళింది.

''కమలేనా నీతో ఆ గుసగుసలు. నన్ను చూసి అప్పడే వెళ్ళిపోతానని నాతో చెప్పింది కదా ఇంత వరకు నీ దగ్గరే ఉందా ?''

''అవునండి. ఏదో ఆడవాళ్ళ కబుర్లాడుతూ నాతో కూర్చుంది పిచ్చిపిల్ల!''

''అయ్యో ! అయ్యో ! అమ్మాయి ! దాన్ని నమ్మకు అలా ఉంటుందిగాని అప్పడే ఇద్దరిలో



వరసకట్టి ఊర్లన్నీ తిరిగి వచ్చిన మనిషి. దాని స్నేహం నీకు అంత మంచిదికాదు. నువ్వు అమాయకురాలవు. ఇట్టే మనుష్యుల్ని నమ్మేస్తావు ఇంతకీ ఏం మాట్లాడింది?''

అత్తగారి కుతూహలంకి నీరజ ఆశ్చర్యపోయింది.

''మరేమి లేదండి— ఏవో దాని గొడవలు చెప్పుకుపోయింది. ఏదో సంబంధం వచ్చిందట. దాని అన్నయ్య ప్రయత్నిస్తున్నాడుట. బహుశా కుదరొచ్చు అంది.''

''దాని మొహం— దానికి పెండ్లెందుకో— అవసరం తీరిపోతుంటే.''

తన స్నేహితురాలు కమలని చెడు మనిషిగా తన అత్తగారు పరిగణించడం నీరజకు బాధగా తోచింది. కాని అనవసరంగా అత్తగారితో వాదన ఎందుకని ఊరుకుంది.

ఇది జరిగిన వారం రోజుల తరువాత ఒక వింత సంఘటన జరిగింది. దాంతో నీరజ గుండె ఆగినంత పనయింది.

మోహనరావు ఆనాడు నీరజ నదికి స్నానంకు వెళ్తుంటే తనూ బయల్దేరేడు.

''నీరజ, అలా గోదావరిలో స్నానం చేసి ఇద్దరం అలా ఈశ్వరుడి గుడికి వెళ్దాం.''

''ఏం యివాళ హఠాత్తుగా ఇంత భక్తి కల్గింది మీకు ?''

''ఏమనుకుంటున్నావోగాని నేను నీకంటే మంచి భక్తుణ్ణి — కాని ఈ ఉద్యోగం గొడవలో పడిపోయి తరచుగ గుడికి వెళ్ళలేకపోతున్నాను.''

''సరే అలాగే వెళ్దాం రండి.''

ఇద్దరు నదికి చేరుకున్నారు.

''నీరజా ! ఆ రేవులో వద్దు ఇక్కడ స్నానం చేద్దాం. ఆ రేవులో అంతమంది ఆడవాళ్ళున్నారు. నాకు లాగు కట్టుకుని స్నానం చేయడం అలవాటు. ఇక్కడ ఎవ్వరూ లేరు — ఏం ? చక్కగా సరిగంగ స్నానాలు చేయొచ్చు.''

''ఆహా ! అదా మీ ఉద్దేశం ? మనం పవిత్రంగ స్నానంచేసి భక్తితో గుడికి వెళ్ళాలి—మరచిపోకండి.''

''నాది సదుద్దేశమే — పద గట్టుదిగు.''

ఇద్దరు గట్టుదిగేరు. ఆ స్థలంలో ఎవ్వరూ దూరంగానున్న రేవులో కొందరు ఆడవాళ్ళు లేరు.

జీవిత సమరం

ఆ ప్రక్క రేవులో కొందరు పురుషులు స్నానం చేస్తున్నారు. పొడి జాగాలో రాతిమీద బట్టలు, తువ్వాళ్ళు పెట్టుకుని నదిలోకి దిగేరు ఇద్దరు. నీరజకు ఈత బాగానే వచ్చు. అందుకే ఆ రోజున బ్రతికిపోయింది.

ఇద్దరు కాస్సేపు కబుర్లాడుకుంటు దూర దూరంగ ఈతకొట్టుకుంటు స్నానం చేసేరు.

''నీరజా ! ఈతకొట్టుకుంటు ఆవలి ఒడ్డుకు వెళ్దామా ?''

''అమ్మో ! అంత దూరమే—నా వల్లకాదు.''

''పోనీ మరో పది గజాలు వెళ్దాం. అక్కడ నీరు తేటగ ఉంటుంది. వాళ్ళంత స్నానంచేసి వదిలేసిన నీరు ఇటుగా వస్తున్నట్లుంది. చూడు ఆ సబ్బు నురుగు.''

నీరజకు ఆ నురుగు అలానే తోచింది.

''సరే పదండి కాస్త దూరమే వస్తాను. ఎక్కువ దూరమైతే అలసిపోతే తిరిగి రాలేను. పైగ నది మధ్యలో నీటి ప్రవాహపు జోరు ఎక్కువ ఉంటుంది. మనం కొట్టుకొనిపోవచ్చు.''

''ఫరవాలేదోయి — నాకు నది సంగతి తెల్సు — పద.''

ఇద్దరు మరో ఇరవైగజాల దూరం వెళ్ళరు నది మధ్యకు. అక్కడ లోతు ఎక్కువగానే ఉంది. ఓ అయిదు నిముషాలు గడిచేయి. నీరజ కాస్త అలసింది. హఠాత్తుగ తన కాలుని నీటి అడుగు నుంచి ఎవరో పట్టుకున్నారు. తలెత్తి చుట్టు చూచింది. మోహనరావు నీటిపైన లేడు. గ్రహించింది — తన భర్తే అడుగు ఈతకొట్టి తన కాలుని పట్టుకున్నాడని.

''కాలుని వదలండి,'' అని గట్టిగ అంది.

నీటిలోనున్న మోహనరావుకి వినిపించిందో లేదో గాని నీరజ మునగజొచ్చింది. నీరజ కాలుని వదలకుండ మోహనరావు నీరజను నీటిలోనికి లాగజొచ్చాడు మొసలికి మల్లే. ముందు నీరజ అదంత సరసమనుకుంది. నీరజకు మరి ఊపిరాడడం లేదు. అప్పుడు హఠాత్తుగ భయం కల్గింది. తనని ఉద్దేశపూర్వకంగానే మోహనరావు ఈ విధంగ చంపడానికి ప్రయత్నిస్తున్నాడేమో !

అందుకే కాబోలు ఊర్లో వాళ్ళని నమ్మించడానికి అంత మంచిగ తల్లి, కొడుకు ప్రవర్తిస్తున్నారు తన పట్ల. అందుకే కమల తనని హెచ్చరించిపోయింది వారి మంచితనాన్ని నమ్మవద్దని. బయట వాళ్ళు అంచనా వెయ్యగల్గినంత నిశితంగ ఇంట్లో వాళ్ళు మనుష్యుల స్వభావాన్ని అంచనా వేయలేరు.

నీరజ కండ్లు చీకటి మయమవుతున్నాయి తల మరీ నీటి అడుక్కుపోతూంది. మొసలి పట్టులా మోహనరావు తన కాలుని వదలడం లేదు. ప్రాణ భయం మిక్కుటమవుతూంది. ఒక్కసారి బలాన్ని కూడదీసుకుని రెండవ కాలుతో మోహనరావు ముఖాన్ని ఒక్క తాపు తన్నింది. దాంతో మోహనరావు చెయ్యి సడలి పట్టు విడిపోయింది. వెనువెంటనే నీరజ నీటిపైకి తేలి గుండెల నిండా ఊపిరి పీల్చుకుని బ్రతికిపోయింది. వెంటనే కాస్త దూరంలో మోహనరావు నీటిపైకి వచ్చేడు.

మరో మాటలేకుండా తన శక్తి మేరకు ఈదుకుంటు ఒడ్డు వైపుకు పోవడం మొదలెట్టింది. మోహనరావు ఆమెను త్వరితంగ పట్టుదలతో వెంబడించేడు. నీరజకు చేరువలోకి వచ్చేసేడు. అప్పుడు చూసేడు గట్టుపైన నించుని ఇద్దరు యువకులు తమవైపే చూస్తుండడం.

మోహనరావు వేగాన్ని తగ్గించి నీరజకు కాస్త వెనుక పడ్డాడు. నీరజ ఒడ్డు చేరుకుని మరి దుఃఖాన్ని పట్టలేక ఒళ్ళు తుడుచుకోకుండానే వెక్కి వెక్కి యేడుస్తూ కూర్చుంది. గట్టు పైనున్న ఆ యువకులు మరీ ఆశ్చర్యపోయేరు. మోహనరావు తీరాన్ని చేరుకున్నాడు. నీరజ దగ్గరగా వచ్చేడు. పామును చూసి భయపడినట్లు గతుక్కుమని జరిగిపోయింది.

మోహనరావు మరి ఆమెను తాకలేదు.

''సారీ ! నీరజ ! ఏదో తమాషాకి కాలు పట్టుకుంటే అంత భయపడిపోయి నా ముఖాన్ని తన్నేవు.''

నీరజ జవాబు చెప్పలేదు. అలా కాస్సేపు యేడ్చి, నిభాయించుకుని తలయెత్తి ఆ యువకులను చూచి తువ్వాలును భుజంపై కప్పుకుని, ఆ తడి బట్టల్ని మార్చుకుండానే గట్టుయెక్కి ఇంటి వైపు దారి తీసింది. ఆ యువకులు ఆ గట్టుపైకి రాకపోతే తన జీవితం ఆనాటితో పరిసమాప్తి అవునని నీరజ గ్రహించింది.

మోహనరావు మాట్లాడకుండ లుంగీ చుట్టుకుని తువ్వాలు భుజంపై వేసుకుని నీరజను అనుసరించేడు. మరి గుడి సంగతి చెప్పలేదు. నీరజ తన భర్త వెనుక రావడం తెల్సుకుంది.

''ఒరేయ్! ఇదేదో సరసం ముదిరిన వ్యవహారం లాగుంది,'' అని ఆ యువకులలో ఒకరు అనడం నీరజ, మోహనరావుల చెవిన బడింది. కాని ఇద్దరు ఆ మాటల్ని పట్టించుకునే స్థితిలో లేరు.

నీరజ త్రోవపొడవునా ఆలోచించింది. మోహనరావు తనని చంపడానికి ప్రయత్నించేడన్నది నిర్వివాదమైనది. కాని తనిప్పుడు బయటపడిపోతే తన ప్రాణానికి ముప్పు మళ్ళీ త్వరితంలో కల్గవచ్చు. తను కొంత వ్యవధిని తీసుకుని అన్ని విషయాలు కూలంకషంగ తనలోతాను చర్చించుకుని తన భవిష్యత్తును నిర్ణయించుకోవాలి. అంతవరకు తనుకూడ వాళ్ళలా నటించాలి. తను బేల కాకూడదు.

నీరజ, మోహనరావు ఇంటికి చేరేసరికి సుబ్బాయమ్మ ఆ మంచంమీద కూర్చుని ద్వారంవైపే ఆతృతగా చూస్తోంది. వీళ్ళిరువుర్నీ చూడగానే గతుక్కుమంది. మోహనరావు నవ్వుతూ ముందుకు వెళ్ళి —

''అమ్మా! నీ కోడలు వఠి పిరికిదే. మేమిద్దరం నదిలో ఈదుతుంటే నీటి అడుక్కు వెళ్ళి కాలు పట్టుకుని లాగేను. మునిగిపోయింది. అంతలోనే భయపడిపోయి నా ముఖాన్ని తన్నింది,'' అని పరిహాసంగ చెప్పేడు.

''అదేం మనిషివే! హాస్యానికి వాడేదో చేస్తే కాలుతో తంతావా? అంత పొగరు వచ్చిందా?'' కోపంతో మంచం దిగింది తన కాలు, నడుము విరిగిన విషయం మర్చిపోయి. బాగానే నడవగల్గింది. ఆనాటినుండి మరి మంచమెక్కలేదు.

ఇప్పుడు నిజంగానే నీరజకు దుఃఖం ముంచుకొచ్చింది. తనకు గండం గడిచి ఎలాగో భగవంతుడి దయవల్ల బయటపడితే అత్తగారు తననే నింద చేస్తోంది. పైగా ఆమె కండ్లలోని క్రూరత్వానికి నీరజ భయపడిపోయింది.

''నేను అతన్ని తన్నాలని తన్నలేదండి. ఎవరు నా కాలు పట్టుకున్నదీ తెలియక కాళ్ళను ఝాడించేను. అతని ముఖానికి తగిలిందట.''

కొడుకు చేసిన ప్రయత్నం విఫలమయిందని కాబోలు సుబ్బాయమ్మకు ఉక్రోషంగ ఉంది.

''చేసిన నిర్వాకం చాలు — లోపలికి తగలడు. సిగ్గు లేకపోతేసరి ఆ తడిబట్టలతో ఊరంతా నడిచి వచ్చేవు,'' అని కోడల్ని చిన్నలోపు తోసింది.

నీరజ వెనుకింటి గదిలోకి పోయింది.

11

''నీరజా! ఏమిటీ యేడుస్తున్నావా?''

డాక్టరు కృష్ణ నీరజ భుజం తట్టి ఆమెను మేల్కొలిపేడు నీరజ గతుక్కుమని కండ్లు తెరచి ముఖాన్ని చేతితో తడిమింది. నిజంగానే అశ్రువులతో ఆమె ముఖం తడిసింది. నీరజ బాధతో మూల్గింది. మళ్ళీ అన్నీ స్పష్టంగా జ్ఞప్తికి తెచ్చుకుని, మళ్ళీ ఆ నరకాన్ని అనుభవించింది. చేతి వాచీ చూసింది. పది గంటలు కావస్తున్నాయి.

''నీరజ! భోజనం చేసేవా?''

''లేదండి— ఏదో మగత నిద్ర పట్టేసింది'' నీరజ లేచి నిల్చుంది.

డాక్టరు కృష్ణ ఆందోళనతో నీరజ ముఖంలోకి చూసేడు.

''నీరజ! నువ్వేదో ఆవేశానికి గురై ఉన్నట్లుంది. నీ ఆరోగ్యం బాగానే ఉందా. ఈ హాస్పిటలులో ఎవరైన సిన్సియర్‌గ, శాయశక్తుల పాటుపడి డ్యూటీ చేసినారంటే అది నువ్వే. అట్లాంటిది డ్యూటీలో నిద్రపోతున్నావంటే అదిన్ను రాత్రి తొమ్మిది దాటగానే, నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. పైగా ఆ నిద్రలో యేడుస్తున్నావు.''

''లేదండి— ఒంట్లో కాస్త నీరసంగ ఉంటే అలా నిద్ర వచ్చేసింది;''

''నీరజ— భోజనం చేసేవా?''

''లేదు— ఇవాళ శనివారం కదా. రాత్రి ఏవో రెండు చపాతీలు మాత్రమే తింటాను. అవి డ్యూటీకి వచ్చినప్పుడే తీసుకుని వచ్చేను డబ్బాలో.''

డేటా బాంక్‌లు!

కంప్యూటర్లలో సమాచారాన్ని పొందుపరిచి కావలసినపుడు కోరినవారికి అందచేయవచ్చు. వీటిని డేటా బ్యాంకులు అని అంటారు. ఈ పద్ధతిని ఇన్ఫర్మేషన్ రిట్రైవల్ సిస్టమ్ అని పిలుస్తారు. వీటి వలన కోరిన సమాచారం వెంటనే సులభంగా లభిస్తుంది.

కొలంబియా, అర్జెంటీనా, మెక్సికో, బ్రెజిల్ దేశాలలోని ప్రభుత్వశాఖలు, గ్రంథాలయాలు, వ్యాపార సంస్థలు రోజూ ఈ సంస్థలనుండి కావలసిన సమాచారాన్ని పొందుతున్నాయి. కంప్యూటర్లలో ఇన్ఫర్మేషన్ పాకెట్స్ ఉంటాయి.

వైద్యం, వ్యాపారం, వార్తలు, ఇంజనీరింగు, న్యాయశాస్త్రం వగైరా రంగాలలో సమాచారాన్ని కంప్యూటర్లలో పొందుపరుస్తారు.

ఈ కంప్యూటర్లలో సమాచారాన్ని వివిధ రూపాల్లో పొందుపరుస్తారు.

డేటా బాంక్ నుండి సమాచారాన్ని పొందటాన్ని ఇన్ఫర్మేషన్ రిట్రైవల్ అని అంటారు. దీనికి కొద్దినిమిషాలు మాత్రమే పడుతుంది.

ఇందులో ఖాతాదారులకు మరోసౌకర్యం కూడా లభిస్తుంది. వారికి కంప్యూటరు ప్రింటరు ఉంటే, వారే సమాచారాన్ని ముద్రించుకోవచ్చు. లేదా వారే సమాచారాన్ని ముద్రించి అందచేస్తారు. ఇందులో రెండవది కొంచెం చౌక

ఇన్ఫర్మేషన్ రిట్రైవల్ సిస్టమ్ వలన ఆర్థికంగా ఎంతో ప్రయోజనం సమకూరగలదు. ఒక కంప్యూటరును ఏర్పాటు చేసుకోటానికి నాలుగువేల డాలర్లు ఖర్చవుతుంది. డేటా బాంక్‌ల నుండి సమాచారాన్ని పొందేందుకు గంటకు 67డాలర్లుమాత్రమే అవుతుంది టెలిఫోను ఖర్చులు అదనం.

''పద రూములోకి తిందువుగాని.''

మారు మాట్లాడకుండ వచ్చి ఆ రొట్టెల్ని తిననారంభించింది. డాక్టరు కృష్ణ ఆమెకు ఎదురుగ టేబులు దగ్గిర కూర్చున్నాడు ఆమెను గమనిస్తూ.

''మీరు భోజనం చేసేరా?''

''ఆ! పెద్ద డాక్టరుగార్కి ఈ రాత్రంతా నేను డ్యూటీ చేస్తున్నట్లు చెప్పేను.''

''ఆ టేపు రికార్డరు తెచ్చారా?''

''తెచ్చేను — మరో ఎక్స్‌ట్రా టేపు కూడ తెచ్చేను. రెండు కాసెట్లు సరిపోతాయా?''

''సరిపోతాయనుకుంటాను.''

నీరజ రొట్టెలు తినడమైపోయింది. గ్లాసుడు మంచినీళ్ళు తాగి లేచింది.

''అదేమిటి లేచిపోతున్నావు, పాలు తెచ్చుకోలేదా?''

''లేదండి—నాకు పాలు అంతగ అలవాటులేదు.''

''పోనీ బోర్నవిటా తాగుతావా? నేను పది నిముషాలలో తెస్తానుండు.''

''ఇప్పుడెందుకండి మీకాశ్రమ? అంత అవుసరమేమొచ్చింది?''

''నీకు తెలీదు నీరజ. నువ్వు చాల నీరసంగా అగుపిస్తున్నావు. పైగా ఈ రాత్రంతా డ్యూటీ చేయాలి,'' అని ఆమె మాటల్ని వినకుండా రెస్టు రూంలోనున్న ఫ్లాస్కు తీసుకుని రాత్రి పది గంటలకు బజారుకు పోయేడు.

నీరజ అతడి అభిమానంకు కరిగిపోయింది. అలా కుర్చీలో కూర్చుండిపోయింది—! 'ఏమిటి ఇతని ప్రేమ. మోహనరావు తనని ఎలా చంపడమా అని ఆలోచిస్తే, ఇతడు తనని ఎలా బ్రతికించడమా అన్న చింతలో ఉన్నాడు. ఇతడు ధనికుడు. తల్లిదండ్రులకు గారాల బిడ్డ. పైగా పెద్ద స్థితిలో ఉన్నవాడు. తను సామాన్యమైన స్థితిలో నున్న ఓ నర్సు. తనకు సేవ చేయడానికి అనురాగంతో ఆతృత చెందుతున్న మహనీయుడు. అతడికి తను ఏమి ఇచ్చుకోగలదు ప్రతిఫలంగ. మనస్సును, అందులోని ప్రేమను మోహనరావు ఏనాడో తన పాప పంకిలమైన పాదాల క్రింద వేసి త్రొక్కి ధ్వంసం చేసేడు. ఇక శరీరమా? మోహనరావు లాంటి వ్యసనపరుడి, నీచుడి సంపర్కంతో అది ఏనాడో మలినమయింది. మరి డాక్టరు కృష్ణకు ఇవ్వడానికి తన దగ్గిర మరేముంది గనుక?'

డాక్టరు కృష్ణ పది నిముషాలలో హాస్పిటల్ దగ్గరలోనున్న సినిమాహాలు గేటు వద్దనున్న టీస్టాలులో చిక్కటి బోర్నవిటా రెండు కప్పులు ఫ్లాస్కులో పోయించి తెచ్చేడు. ఇంకా ఆ టేబుల్ దగ్గరే నీరసంగ కూర్చున్న నీరజను చూసి చిరునవ్వుతో గ్లాసునిండా బోర్నవిటాపోసి నీరజకు అందించేడు.

నీరజ ఆ గ్లాసును అందుకొని తన ఎడమ చేత్తో డాక్టరు కృష్ణ చేతిని తీసుకుని అతడి ముఖంలోకి చూస్తూ బోర్నవిటా త్రాగ నారంభించింది. ఆమె ఆపుకుందామన్న ఆమె కన్నీళ్ళు ఆగడం లేదు. డాక్టరు కృష్ణ ఆమె బాధకు చలించిపోయేడు. ఆమె పూర్తిగ త్రాగి గ్లాసును టేబులుమీద పెట్టక ఆమెకు చేరువుగా వెళ్ళి ఆమె



ఇటీవల కలకత్తాలో ఆంధ్ర సంఘంవారు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న డా. సి. నారాయణరెడ్డి. శ్రీయుతులు జె. ఆర్. కె. మూర్తి, బొమ్మకంటి విశ్వనాథం, డా. బాలశౌరిరెడ్డి, డా. ప్రభాకర్ మాచ్వేలనికూడా చిత్రంలో చూడవచ్చు.

భుజంమీద చేయ్యివేసి ఎంతో జాలి, అనురాగం ఉట్టిపడే స్వరంతో —

''నీరజ ! ఏమిటి నీ బాధ నాతో చెప్పుకో కూడదూ'' అని ఊరటపరచేడు.

''ఏమీ లేదండి — మీకు నా మీద ఉన్న ప్రేమకు, అభిమానంకు నేనేమి ప్రతిఫలం యిచ్చుకో లేని దరిద్రురాలయ్యేనని దుఃఖిస్తున్నానండి,'' అని అతడి హృదయంమీద తలవాల్చింది.

డాక్టరు కృష్ణ ఆమె తలను ఎంతో సానుభూతితో తండ్రిలా నిమిరి, ఆమె కన్నీళ్ళు కట్టగానే ఆమెకు ఎదురుగా కూర్చుని ఆమె ముఖంలోకి చూస్తూ అడిగేడు —

''నీరజా ! నా దగ్గర దాపరికం చేయకుండా చెప్పాలి. ఆ పేషంట్లు బాబ్జీ, వసుమతి ఒళ్ళుకాలి ఈ నర్సింగ్‌హోమ్‌కి వచ్చిందగ్గర్నుండి చూస్తున్న నీలో ఏదో బలీయమైన మార్పు గోచరిస్తూంది. ఎప్పుడూ ఏవో ఆలోచనలతో సతమతమవుతున్నావు. నాతో ఉల్లాసంగ మాట్లాడడమే మానుకున్నావు. అప్పుడప్పుడు కన్నీరు కారుస్తున్నావు. వాళ్ళు నీకు ఏమిటవుతారు — చెప్పు ? నీ గత జీవితానికి వాళ్ళకి ఏమిటి సంబంధం ?''

నీరజ చాల అయోమయ స్థితిలో పడింది. ఏమి చెప్పడానికి సమయం కాదది. తన ఆలోచనలే ఒక తీరుకు రాలేదు — ఏమని చెప్పగలదు ?

''సమయం వచ్చినప్పుడు నా గత జీవితాన్ని మీకు తప్పకుండా చెప్తాను. అంతవరకు నన్ను క్షమించి మరే ప్రశ్నలు వేయవద్దు,'' అని వేడుకుంది.

''ఓ.కె,'' అని నిట్టూర్చి వార్డులలోకి వెళ్ళేడు డాక్టరు కృష్ణ

నీరజ మెల్లగా ముఖాన్ని కడుగుకుని తువ్వాలుతో తుడుచుకుని వార్డులోకి వెళ్ళింది.

రాత్రి పన్నెండున్నరకి వసుమతికి తెలివివచ్చింది.

జీవిత సమరం

కొంతసేపటికిగాని తన పరిస్థితి అర్థం కాలేదు. శరీరాన్ని కదల్చే స్థితిలోలేదు. తనకి దేహం ఉందో లేదో అన్న సందేహం ఆమెకు కలుగకపోలేదు. తన తలను ముఖాన్ని తప్పించి తన శరీరాన్నంతట్నీ ఓ సీసపు దిమ్మలో పోతపోసి ఉంచినట్లు ఉంది. ఏ అవయవము తన అదుపు ఆజ్ఞలో లేదు. తన శరీరమంతా బాధను భరించలేక చచ్చిపోయింది మెదడింకా చని పోలేదు. స్వరముందో లేదో వసుమతికి తెలియలేదు ఓ అయిదు నిముషాలు పట్టింది తన దుర్ఘటన తనకు తెలియవచ్చేసరికి. తన దీనావస్థకు తనకే మిక్కుటమైన జాలి, దయకల్గి మళ్ళీ కన్నులు వర్షించడం మొదలెట్టేయి. గట్టిగా నర్సును పిలుద్దామనుకుంది, అది ఆసుపత్రని గ్రహించి. కాని గొంతుక పిడచకట్టుకునిపోయి విడడం లేదు.

దూరాన్నుంచి వసుమతి మంచాన్నే చూస్తున్న నీరజ వసుమతి తల కాస్త కదలడం గమనించి త్వరగా అడుగులు వేస్తూ మంచం దగ్గరకు చేరింది, చేతిలోని టేపురికార్డరుతో. వసుమతి కన్నులు తెరచే ఉంది మంచానికి దగ్గరగా స్టూలును లాగుకుని నీరజ కూర్చుంది. వెంటనే టేపురికార్డరును ఆన్ చేసి వసుమతి తలకు చేరువగ ఉంచింది.

''ఏమమ్మా ! ఏమైనా చెప్పగలవా ? ఎల నిప్పంటుకుంది ?''

వసుమతికి నీరజ మాటలు వినిపించేయి కాని జవాబు చెప్పలేక పోతూంది. మెదడు నిండా మాటలే. అవి గొంతు నుండి పెగిలి బయటకు రావాలి. తను సమయం మించిపోకుండా అన్నీ చెప్పేయాలి. ఆ రాక్షసుడికి శిక్షపడాలి. వారిపాటికి ఎన్ని అబద్ధాలు చెప్తుంటారో ! తను నిజం చెప్పి వారి ముసుగుల్ని ఊడపెరకాలి — ఎలా ? అన్నిటికన్న ముఖ్యం తన తల్లి, తండ్రి రావాలి. వాళ్ళను ఒక్కసారి చూడాలి. వాళ్ళ సానుభూతి పొందాలి. అప్పుడే తన మనస్సుకు శాంతి లభిస్తుంది. ఈ రాక్షసులు తన దుస్థితిని తన వారికి తెలియపరచేరో లేదో. ఈ నర్సు ఎంతో కరుణతో తనవైపు చూస్తుంది. ఈమెకు చెప్తే ఈమె తనకు తప్పక సహాయం చేస్తుంది.

''చెప్పమ్మ వసుమతి— నేను నీకు అక్కలాంటి దాన్ని. నీకే సహాయం చెయ్యమన్నా చేస్తాను — చెప్పమ్మా. ప్రయత్నించు, మాట్లాడడానికి ప్రయత్నించు.''

ఆదేమిటి ఆ నర్సు కండ్లు తన దుస్థితికి చెమ్మగిల్లుతున్నాయి. మంచి మనిషే. తనకి అక్కలు లేరు. ఇన్నాళ్ళకు తనకు ఓ మంచి అక్క పరిచయమైంది.

''మాట్లాడమ్మా.''

వసుమతి తన సర్వశక్తులను కూడదీసుకుని పెదవులను కదల్చి, దీ. హీనస్వరంతో పలికింది తాపీగ ఒక్కొక్కమాటను అప్పుడే నేర్చుకున్న దానికిమల్లే.

''నా తండ్రిని, తల్లిని పిలవండి.''

''నీ తండ్రిగారి పేరు, ఎడ్రసు ?''

''కాసుల బంగారయ్య, సాయిబాబా వీధి, డాబాగార్డెన్సు, విశాఖపట్నం.''

''చెల్లీ ! ఈ యడ్రసు పుస్తకంలో రాసుకుని వస్తానుండు,'' అని నీరజ పరుగెత్తుకొని రెస్టు రూములోకి వెళ్ళి తన నోటుబుక్కులో ఆ యడ్రసు నోటు చేసుకుని, అప్పుడే ఈజీ ఛైరులో పడుక్కుని కునికిపాట్లు పడుతున్న డాక్టరు కృష్ణను లేపింది.

డాక్టరు కృష్ణ వెంటనే లేచి కూర్చున్నాడు.

''డాక్టరుగారూ ! ఆ అమ్మాయి వసుమతి మాట్లాడుతూంది. ఆ అమ్మాయి తల్లితండ్రులను చూడాలని కోరుతుంది. ఇంతవరకు ఆ రాక్షసి

గుండె గడియారం!

గుండె జబ్బులు వచ్చినవారికి వ్యాధి తగ్గినా భయం తగ్గదు. అటువంటివారికోసం పశ్చిమ జర్మనీ డాక్టర్లు ఒక గుండె గడియారాన్ని తయారు చేశారు. గుండె పని చేసే తీరును ఇది సదా హెచ్చరికల ద్వారా తెలుపుతుంటుంది. దీనిని ధరించటం కూడా తేలికే. ఇందులో రెండు చిన్న 'కాప్సుల్స్' ఉంటాయి. ఒక్కొక్కదాని బరువు 13 గ్రాములు. ఒకటిన్నర అంగుళాల వ్యాసంగల ఇవి చర్మానికి సులభంగా అతుక్కుంటాయి. ఒకదానిని రొమ్ముకు అతికిస్తారు. దీనిని మెజరింగ్ స్టేషన్ అని అంటారు. ఇది గుండె పనిచేస్తున్న తీరును రెండవదానికి రిలే చేస్తుంది. రెండవది ఒక చిన్న కంప్యూటరు. ఈ ఫలితాలను ఒక చిన్న తెరపై చూపుతుంది. కొద్దిపాటి శిక్షణతో రోగులు గుండె పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గుండె జబ్బులు రాగల అవకాశాలను తెలుపుతూ, తీసుకోవలసిన మందు మోతాదును కూడా ఇది వివరంగా తెలియచేస్తుంది!

కొత్తగొంతులు

టి.యల్. కాంతారావు

"ఈ కన్నీరు
ఏరుపెక్కినా
ఆ మున్నీరు
చెలియలి కట్టనెక్కినా
ఈ పృథివి కలగక తప్పదు
నవోషస్సు
అనవసర గతాన్ని
తుడిచిపెట్టక తప్పదు."

— ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

శర్మగారిది కవిపండిత వంశం. హనుమచ్ఛాస్త్రిగారు అటు సంస్కృతాంధ్ర సాహిత్యావలోకనంలోనూ, ఇటు కవితా సృష్టిలోనూ అందివేసిన చేయి. తెలుగు కవిత్వానికై కీర్తితోరణాలు కట్టినకవులు శాస్త్రిగారు.వారబ్బాయి ఇంద్రగంటి శ్రీకాంతశర్మ.

శ్రీకాంతశర్మగారి సాహిత్య సృజన వెనుక ఒక గొప్ప సంస్కారం ఉంది. సుష్టుగా చదువుకున్న కవిపండితుడు శర్మగారు. నవలా రచనలో, శీర్షికా రచనలో, కవితా సృష్టిలో, సాహిత్య పరామర్శలో ఒక ఆలోచనా ధోరణి కలిగినవాడు శర్మగారు. తూర్పున వాలిన సూర్యుడు నవల, సాహిత్య పరిచయం అనే పరిశీలనా గ్రంధం, ఆలోచన అనే విమర్శనా గ్రంధం, శిలా మురళి కావ్యం, అనుభూతి గీతాలు కావ్య సంకలనం ఇంకా అనేక పత్రికల్లో రాసిన ఇతర రచనలు శ్రీకాంతశర్మగారి రచనా పాటవానికి నికషోపలాలు. ఆయనతో మాట్లాడుతుంటే — వ్యాస కాళిదాస వాల్మీకి భవభూతులు మొదలుగాగల సంస్కృత కావ్య నాటక నిర్మాతలు దగ్గర్నుంచి, నన్నయ, తిక్కన, పెద్దన రాయాదులవరకూగల తెలుగు కవుల సాక్షాత్కారం జరిగినట్లుంటుంది.

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు సమకాలీనులలో నవీనులైనట్లే శ్రీకాంతశర్మగారు ఆధునిక సాహిత్యంలో నవీన దృక్పథం కలవారు. శిలామురళి కావ్యానికి పరిచయం రాస్తూ నండూరి రామమోహనరావుగారు "శర్మగారి భాష కుసుమ సుకుమారమైనది; భావన నిసర్గ సుందరమైనది; అదీ ఇదీ ఒకానొక సాధనచేత, సంస్కారం చేత సంప్రాప్తమైనట్టిది" అన్నారు. సంస్కారం పారంపర్యంగా వచ్చింది. సాధన అభ్యాసం, అధ్యయనం వలన వచ్చింది. ఆయన సాధనకూ, అధ్యయనానికీ ప్రతిభ తోడైంది. కనుకనే రచయిత, కవి, విమర్శకుడూ కాగలిగాడు.

సాహిత్యంలో సిద్ధాంత విభేదాలు ఎప్పుడూ ఉంటాయి. ఒక్కొక్క కవి దృక్పథం ఒక్కొక్క విధంగా ఉంటుంది. ఇతివృత్తానికి సంబంధించినంతవరకూ ఆయన మార్గంలో ఆయన ప్రయాణించాడు. శిలా మురళి కథా కావ్యం. అందులో ఆయన ఉపయోగించిన భాషకు (తెలుగు నుడికారం) సంస్కృత సంస్కారం అడ్డం రాలేదు. ఆ కావ్యం అచ్చయిన కాలానికి తెలుగు కవిత్వంలో ఉద్యమాల ఉధృతం ఎక్కువగానే ఉంది. శర్మగారిపై ఈ ఉద్యమాల ప్రభావం ఏమీ పడలేదు. కారణం— కవిత్వ పరంగా ఆయన దృష్టి కోణం వేరవటమే, అప్పుడు వీస్తున్న గాలికి ఈ కావ్యం ఎదురు ఈదినదీ లేదు; అడ్డం పడినదీ లేదు; గాలి వాటుగా ప్రయాణించిందీ లేదు. రెండు భిన్న



సంస్కారాలమధ్య నలిగిపోయి శిలగా మారిన ఒకానొక సంగీత సాధకుని జీవన ప్రస్థానం శిలా మురళి. కరుణ రసమే కవితా సంగీతంగా మోగింది ఈ కావ్యంలో.

"పచ్చపచ్చని చెట్టుమీద పిడుగొకటి పడి
వసుధ గుండెలమీద కూలగొట్టేసింది
భద్రావతీ నదిని గాలిగోళం ఒకటి
భయదమై వరదగా పరుగెత్తిపోయింది."

ప్రకృతిలోని బీభత్సాన్ని చెబుతూ రాబోయే విషాద పరిసమాప్తికి సూచ్యార్థ సూచకంగా అలలు మాటలతో అనల్పమైన ఆలోచనలను కలిగిస్తాడు శిలా మురళిలో. కావ్యంలో భావం, భాష, ఛందస్సు పెనవేసుకుపోయాయి.

అనుభూతి గీతాలు కావ్య ఖండికలు. ఇటీవల కొంత కాలంగా కవిత్వంలో అనుభూతి వాదం అనే అంశంపై తర్జనభర్జనలు జరిగాయి. శ్రీకాంతశర్మగారు అనుభూతివాదాన్ని సమర్థించిన వారు. నాకైతే ఈవాదం చాలా విచిత్రంగా ఉంది. అనుభూతికి అతీతమైన కవిత్వం ఒకటుంటుందా? ఈ ప్రశ్నకు సమాధానంగా భావ కవిత్వాన్ని పేర్కొని భావం లేకుండా కవిత్వం ఉంటుందా? అని ఎదురు ప్రశ్న వేసే అవకాశం ఉంది. భావకవిత్వం ఒక ఉద్యమం. భావకవిత్వం అనంగానే ఒక దృక్పథం కనపడుతుంది. అనుభూతి కవిత్వానికి అట్లాంటి దృక్పథం ఉన్నట్లు కనబడటం లేదు. ఎవరి అనుభూతి వారిది అనుకుంటే పేచీలేదు. తిలక్ చెప్పినట్లు అనుభూతి ఆకారం పాఠకుని హృదయానికి హత్తుకోవాలి. కనీసం 'ట్రాన్స్పరెంటు చీకటి' అయినా అయి ఉండాలి. అలా కాకపోతే కవిని పాఠకుడు అందుకొనటం కష్టం. శర్మగారి అనుభూతి గీతాలు దుర్గ్రాహ్యాలు కావు. ఆయన ఏం చెబుతున్నాడో మనకు తెలుస్తుంది. అనుభూతి గీతాల్లో చాలా భాగం ఛందస్సును వదలి వేసినవే. అక్కడక్కడా కొన్ని వృత్తాలు కనబడతాయి. ఈ గీతాల్లో మనిషి — మనస్సు ప్రధానమైన అంశాలు. అంతర్ముఖీనమైన ఆవేదన ఈ గీతాలకు ప్రాణం.

"నగరాల చీకటి సందుల మూలుగులూ
చీకటి పల్లెల గాధల మాలిన్యాలూ
భగ్న ప్రణయాల తెగిపడిన రుతులూ
కరిగిన కండల నిష్ఠుర సత్యాలూ
శిధిల వసంతాల చిటిలిన నెత్తుటి చివుళ్ళూ
ఎన్నెన్నో జ్ఞాపకాల విరిగిన ఇంద్రధనువులూ
వింత వింత రంగుల్లో"

ఈ అనుభూతి గీతాల్లో దర్శనమిస్తాయి. ★

అత్తగారు వాళ్ళకి కబురంపినట్లులేదు. ఆ తండ్రియడ్రసు ఇదిగో ఈ పుస్తకంలో రాసేను. మీరు క్రింద ఆఫీసులోకి వెళ్ళి మొదట పోలీసు స్టేషనుకు టెలిఫోను చేసి అక్కడున్న ఇన్స్పెక్టర్ను అర్జంటుగ ఇక్కడకు రమ్మనండి. ఈలోగా నేను ఆమె వాఙ్మూలాన్ని టేప్‌రికార్డు చేస్తుంటాను. తరువాత ఆ తండ్రికి అర్జంటు టెలిగ్రాం పంపండి వెంటనే రమ్మనమని," అని చెప్పేసి మళ్ళీ వసుమతి దగ్గరకు చేరింది.

"చెప్పమ్మా! మీ నాన్నగార్కి టెలిగ్రాం యివ్వడానికి డాక్టరుగారు వెళ్ళేరు. రేపు ప్రొద్దున్నసర్కి మీవాళ్ళు నిన్ను చూడడానికి వస్తారులే."

వసుమతి కృతజ్ఞతతో నీరజను చూసింది. నీరజ నిజంగా తన అక్కే!

"ఏమమ్మా ఎలా నీ ఒంటికి నిప్పంటుకుంది?"


"ఆ రాక్షసుడు — అదే నా భర్త ఇంకా బ్రతికి ఉన్నాడా?"

నీరజ కొంత గ్రహించింది జరిగిన విషయాన్ని. ఆ అమ్మాయి గొంతుకలోని బాధను, ఆ భర్తమీద ఆమెకున్న కసినిబట్టి.

(ఇంకా వుంది)

ది గ్రేట్

పాలడుగు వెంకటేశ్వరరావు



సీతారామయ్య పల్లెటూళ్ళో పుట్టి పెరిగినవాడు. పుట్టి పెరిగిన వూరినే పట్టుకుని వేళ్ళాడుతూ వున్నవాడు ఆ మట్టిలోనే కలిసిపోవాలని కలలు కంటున్నవాడు పల్లెటూళ్లల్లో బస్తీల్లోలాగాకాదు, అక్కడ ప్రతివాడూ—మంచి అయినా, చెడు అయినా, ప్రక్కవాడ్ని గురించి తప్పకుండా పట్టించుకుంటాడు తనకు సంబంధించకపోయినా ప్రతీ విషయాన్నీ పూసుకుందామనుకుంటాడు. సీ తా రా మ య్య కు పిల్లల్లేరు భార్యా, తనూ — ఇద్దరే పూర్వీకులు ఇచ్చిపోయిన పొలం కొద్దిగా వున్నది దానిమీద ఏటా ఎంతో కొంత వస్తుంది తిటానికీ, వుంటానికీ ఆ ఇద్దరికీ అది చాలు. అందువలన సీతారామయ్యకి ఆ సంసారాన్ని లాగటం గురించిన చింతలులేవు బాదరబందీలూ లేవు చికాకులు లేవు

ప్రొద్దున్నే కాఫీ పుచ్చుకుని, స్నానం చేశాక, మళ్ళీ భోజనాల వేళవరకూ సీతారామయ్యకు తీరుబడే! వుతికిన నీరుకావి సంచా, చేతుల బనీనూ ధరించి, వూరిమీద పడతాడు సీతారామయ్య అతనికి ఆ వూళ్ళో తెలీనివాళ్ళు లేరు ఆడా, మగా, పెద్ద వాళ్ళూ, పిల్లలూ, ముసలివాళ్ళూ, ముతకవాళ్ళూ వూళ్ళో కలయదిరుగుతూ కనపడిన ప్రతివాళ్ళనూ, చనువుగా పలకరించిగానీ ముందుకు కదలడు సీతారామయ్య అంతేగాదు, పొలిమేరల వరకూ విస్తరించివున్న ఆ వూరి పంట పొలాల్నీ, చెట్లూ చేమల్నీ, బావుల్నీ, తోటల్నీ, కాలవల్నీ, కంపల్నీ, తరచూ, పనివున్నా లేకపోయినా కూడా, కలిసి పరామర్శించటం సీతారామయ్య అలవాటు! మధ్యాన్నం భోజనం ముగించాక, కాసేపు విశ్రాంతిగా నడుం వాల్చి, ఆ తరవాత చల్లబడినాక, బయలుదేరి పోయి వూరికి రెండు ఫర్లాంగులు దూరంలో వున్న కాలువ వంతెనమీద కూర్చుని, బాగా ప్రొద్దు పోయేదాకా, కాలవగట్టుమీద వున్నతారు రోడ్డుపై పోతూన్న బస్సుల్నీ, కారుల్నీ వాటిల్లో ప్రయాణం చేసే మనుషుల్నీ చూడటం, ఆ వంతెనమీంచి పొలం పనులకు వచ్చిపోతూవుండే పశువుల్నీ, రైతుల్నీ, పల్లెపడుచుల్నీ, యువకుల్నీ, స్కూలు కుర్రాళ్ళనీ పలకరించి, అదీ ఇదీ ముచ్చటించటం, సీతారామయ్య అలవాటు సీతారామయ్య పెద్దవాళ్ళల్లో పెద్దవాడు చిన్నవాళ్ళల్లో చిన్నవాడు ఆడంగులకు తలలో నాలుక లాంటివాడు వూర్లో ఎవరి దగ్గరా అతనికి అరమరికలు లేవు ఎవరికీ కూడా అతని దగ్గర రహస్యాలు వుండవు సీతారామయ్య పట్టె బోళా మనిషి మంచి మనసున్నవాడు

ఇప్పుడు సీతారామయ్య వయస్సు అరవై సంవత్సరాలు అయినా ఏ జబ్బూ ఇంతవరకూ ఎరుగని అతని కాయశరీరం ఉక్కులాగా వుంటుంది వొంట్లో బలం తగ్గలేదు కంటిచూపు ఏ మాత్రం తగ్గలేదు చకచకా అడుగువేసి గంటకి పదిమైళ్ళు అవలీలగా నడిచేయగలడు అతని చెవులు ఈనాటికీ పాము చెవులే!

ఆ రోజూ — మామూలుగానే సూర్యుడు తూర్పువేపు వుదయించాడు గాలి వీస్తూ వుంది తారురోడ్డుమీద బస్సులూ, కారులూ పరుగులు దీస్తూనేవున్నాయి పచ్చని పంట పొలాల మధ్యన, చుట్టూ విస్తరించివున్న మామిడి తోపుల చాటున, ఆ వూరు, పరువం అందిపుచ్చుకున్న పడతిలాగా, ముగ్ధమనోహరంగానే వున్నది! కానీ — ఆ రోజు సీతారామయ్య నిత్యకార్యక్రమానికి ఆటంకం ఏర్పడింది!

ఆ రోజు — ఇంకా పూర్తిగా తెల్లవారకుండానే ప్రక్క ఇంటిలోనుంచి కావమ్మ ఏడ్పులు వినపడ్డాయి! గుండెలు గుబగుబలాడిన సీతారామయ్య అక్కడికి పరుగెత్తాడు కావమ్మ ఏడుస్తూ వుంది వినేవాడి గుండెలు, అవిసేలాగా ఏడుస్తూవుంది అప్పటికే నలుగురూ పోగయివున్నారు అందరూ ఆమెను ఓదారుస్తున్నారు రిక్షాలోంచి కావమ్మ చిన్నకోడలి శవాన్ని క్రిందకి దించుతున్నారు నెల్నాళ్ళనుంచీ కోడలు గుడివాడలో హాస్పటల్‌లోవుంది బిక్క మొహాలు పెట్టుకుని దీనంగా కావమ్మ ప్రక్కన నుంచునివున్న పదేళ్ళ కుర్రవాడ్నీ, ఏడు సంవత్సరాల చిన్నదాన్నీ చూసి అక్కడ చేరిన నలుగురూ జాలి పడ్డారు. వాళ్ళు ఆ చచ్చిపోయినావిడ పిల్లలు ఆ ఇంట్లో ఆరేళ్ళు కాపురం చేసినా, ఆ కోడలు ఏనాడూ సుఖపడిందిలేదు! ఆమె భర్త మంచివాడు కాదు ఆవిడ్ని అతను ఎన్నోవిధాలుగా హింసించాడు అతనికి లేని దురలవాటు లేదు తాగివచ్చి తిట్టేవాడు కేకలేసి, డబ్బులు గావాలని కొట్టేవాడు తల్లని గౌరవం లేదు పెళ్ళాంమీద ప్రేమలేదు కనిపెంచి నందుకు కావమ్మా, పెళ్ళి చేసుకున్నందుకు ఆ భార్యా, అతనివల్ల నరకయాతన అనుభవించారు అతనంటే అందరికీ అసహ్యం అతని బావమరదులు ఎద్దుల్లాంటివాళ్ళు కోపంతో వాళ్ళు అతనికి చాలాసార్లు బడితపూజ చేశారు! ఆ కోపమంతా అతను వడ్డీతో సహా పెళ్ళాంమీద తీర్చుకునేవాడు బాగా తాగి తాగి గుండె ఆగిపోయి, అతను చచ్చిపోయి రెండు సంవత్సరాలే అయింది! ఇప్పుడు పాపం ఆ కోడలూ పోయింది! పిల్లలు మిగిలిపోయారు వీళ్ల పని ఏంకాలి? అనుకున్నాడు సీతారామయ్య అతని ఆలోచనలు వెనక్కిపోయేయి

కావమ్మ ఆ వూరికి కాపురానికి వచ్చిన సందర్భం సీతారామయ్యకీ బాగా గుర్తువుంది కొత్తబట్టలు కట్టుకుని నవవధువుగా ఆ ఇంట్లో అడుగు పెట్టింది! ఇనప్పెట్టెలాంటి పెంకుటిల్లూ, పొలం , పుట్రా,

దొడ్లూ, పాములూ తోటలూ, తోపులూ, అన్నీ వున్న సంసారం చాలా సంవత్సరాలు సంసారం చేసినా, కావమ్మకి పిల్లలు కలగలేదు ఎంతోబాధపడి పూజలు వ్రతాలు చేసింది గుళ్ళూ గోపురాలు దర్శించింది చివరకు ఆమె నోము ఫలించింది పిల్లలు పుట్టుకువచ్చారు

కావమ్మకు ఐదుగురు కొడుకులు, ఒకకూతురూ పుట్టారు కూతురు పెద్దది, అందర్లోకీ ఆమెను ఘనంగానే పెళ్ళిచేసి పంపించారు ప్రక్క వూళ్ళోనే ఒక కలిగిన ఇంటికి ఇల్లాలుగా వెళ్ళింది కూతురు కొడుకులు నలుగురు పెద్దవాళ్ళయినాక, చిన్నవాడు కడుపున పడ్డాడు అప్పటికే నలుగురు కొడుకులకూ వివాహాలు అయినాయి వాళ్ళ చదువులు బాగానే సాగాయి పెద్దవాడు బి ఎ చదివి రెవిన్యూడిపార్టు మెంటులో చేరాడు రెండవవాడు డి హెచ్ ఎం చదివి అత్తవారి వూర్లో ప్రాక్టీసు పెట్టాడు మూడోవాడు ఎం ఎ బి ఇ డి చదివి టీచర్‌గా పనిచేస్తున్నాడు నాలుగోవాడు ఎల్ సి చదివి పీ డబ్ల్యు డీలో సూపర్వయిజరుగా పని చేస్తున్నాడు అందరూ బాగానే నిలద్రొక్కుకున్నారు ఉద్యోగాలనిమిత్తం వూరొదిలిపోయి మంచిస్థితిలోనే ఉన్నారు బాగానే సంపాదించుకున్నారు కూడా

చిన్నవాడు ప్రాకే దశలో వున్నప్పుడు, కావమ్మ భర్తపోయాడు పుట్టెడు దుఃఖం కావమ్మగుండెల్లో గూడు కట్టుకుంది గుండెలు అవిసేలాగాశోకించింది ఎవరు ఎంతగా ఓదార్చినా ఆమె దుఃఖానికి అడ్డు కట్ట వెయ్యలేకపోయారు టెలిగ్రాములు వెళ్ళాయి అందరికీ కూతురూ అల్లుడూ వచ్చారు నలుగురు కొడుకులూ కోడళ్ళూ వచ్చారు ముసలాయన దినం ఘనంగా జరిగింది వూరందరూ వచ్చి భోజనాలు చేసారు అందరూ ఘనంగా చెప్పుకున్నారు కార్యం చాలా బాగా జరిగిందన్నారు

ఆ నాలుగురోజులూ సీతారామయ్య మకాం అక్కడే జరిగిన ప్రతి విషయానికీ అతను ప్రత్యక్ష సాక్షిగా నిలిచాడు దినంపూర్తయినాకపడమటింటిలో కూర్చుని, ఇనప్పెట్టె తలుపులు తెరిచి చూసి, కొడుకులూ కూతురూ గుంపు చింపులు పడ్డారు కోడళ్ళు కావమ్మని సాధించారు కూతురు తమ్ముళ్ళని సాధించింది ప్రక్కవాడికి తెలీకండా గుట్టుగా పాతికేళ్ళపాటు సాగిన సంసారం వీధిన పడింది, నలుగురి నోళ్ళలోనూ పడింది అప్పుల వాళ్ళు వచ్చి అరుగులమీద కూర్చున్నారు మూసి వున్న గుప్పెట తెరిస్తే ఏముంది ?

కావమ్మది చాలా పెద్దసంసారం! కూతురి పెళ్ళి కర్చులూ, ఆపైన పెట్టుపోతలూ బాగానే జరిగాయి నలుగురు కొడుకుల చదువులూ, పెళ్ళిళ్ళూ, వారికి పెట్టుపోతలూ, ఘనంగా జరిగిన పుత్సవాల ఖర్చులూ, అన్నీ అందులోనుంచే గదా జరిగిందీ! ఇనప్పెట్టెలాంటి పెంకుటిల్లు ఎండలకీ వానలకీ తుపానులకీ నిలద్రొక్కుకుంది కానీ కొద్దిగా కొరిగింది దూలాలూ, వాసాలు పుచ్చు పట్టేయి కప్పుపైన చాలాచోట్ల పెంకులు పగిలాయి గట్టిగా వానపడితే కారటం మొదలు పెట్టింది గోడల సున్నం పెచ్చులూడి క్రింద పడిపోసాగింది ఆ ఇంటి నడుం విరిగినట్లయింది

మొహానికి నల్ల కళ్ళజోడు పెట్టుకున్న పెద్ద కొడుకూ, కోటు ధరించిన రెండవ కొడుకూ, వేప బెత్తం చేత్తో పట్టుకున్న మూడోవాడూ, టోపీ పెట్టుకుని కూర్చున్న నాలుగో వాడూ లెక్కలు వేసారు! ఎన్నో సంవత్సరాలు నుంచీ, పాపంలాగా పెరిగిన వడ్డీలతో విశ్వరూపం ధరించిన అప్పులు భయంగొలిపాయి! ఆ వున్న పొలం పుట్రలు తెగనమ్మి, ముందు ఆ అప్పులు తీర్చాలని ప్రయత్నిం చాడు రెండవ వాడు పిత్రార్జితాన్ని తెగనమ్ముకోటం ఎందుకు ? నలుగురూ నాలుగు భాగాల్నివేసుకుని ఆ అప్పుల్ని తీర్చేస్తే బాగా వుంటుందని—తోచిన సలహా చెప్పాడు సీతారామయ్య నోరుజారి ఆ మాట అన్నందుకు అందరూ అతనివైపు గుర్రుగా చూశారు అది జరిగేపనికాదని ఖండితంగాచెప్పేశారు లెక్కల ప్రకారం పొలం, తోటలూ, దొడ్లూ అన్నీ అప్పులకే సరిపోయాయి! అలాచేస్తేనే బాగా వుంటుందని ఏకగ్రీవంగా నిర్ణయించారు, వాళ్ళు

అప్పుడు— మరి నాసంగతేమిటని రంగంలోకి దిగింది కూతురు, పట్టుచీర గరగరమనగా అలా బయటపడిన ఇల్లాలి చాకచక్యాన్ని చూపులతోనే— అభినందించాడు ఆమె భర్త ఆమెకి లేదనిగాదు, పుట్టింటినుంచి ఇంకా పట్టుకు పోవాలనే !

'ఇంకా నీకేమిటీ ? నీకు కావలసిందంతా ఎప్పుడో దోచుకుపోయావ్!' అని రెండోవాడు యుద్ధం ప్రకటించాడు ఆ ఇంటిని ఆవిడ బాగా దోచుకుందని అతని నమ్మకం

'నేను ఈ ఇంటి ఆడపడుచుని నాకు అన్యాయం చేస్తారా?!' అంటూ ముక్కు చీదుకుంది ఆవిడ, బాధపడి

'ఇందులో అన్యాయం ఏముంది? అసలు మిగిలింది ఏమన్నా వుంటేగా?! కావాలంటే సర్వా ఒక అప్పుని పట్టుకుపో' అన్నాడు నాలుగోవాడు, ఎకసక్కెంగా కోపం వచ్చి, పెద్దగొంతు పెట్టుకుని, అప్పుడు— అల్లుడు రంగంలోకి దిగాడు పెద్దవాదన అయింది అది పెరిగి పరస్పర తీవ్ర దూషణలు సాగాయి చివరికి రంకెలు వేసి, కేకలు వేసుకుని, జుట్టుపట్లు పట్టుకున్నారు వాళ్ళు నానా దద్దా యాగం చేసి, తల్లినీ, తమ్ముళ్ళనీ తిట్టిపోసి, ఆ ఇంటితో ఇక తనకి ఏమీ సంబంధమేలేదని ప్రకటించి ఆ క్షణమే భర్తను తీసుకుని వెళ్ళిపోయింది కూతురు

'అంతా బాగానే వుందిగాని, వున్నదంతా ఆ అప్పులవాళ్ళకి అప్పజెప్పి మీరంతా కూడా ఎవరిదారి వాళ్ళు చూసుకుంటే— మరి ఆ చిన్నవాడి సంగతి ఏమిటయ్యా?' అన్నాడు సీతారామయ్య, వుండబట్ట లేక ఆదుర్దాని కడుపులో దాచుకోలేకపోయాడు

'నిజమే కానీ, ఏదీ? ఏమయినా మిగిలితేగదా! నువ్వే చెప్పు ఏం చెయ్యమంటావో!' అని వాళ్ళు నలుగురూ అనగా, తను ఏమీ చెప్పలేకపోయాడు సీతారామయ్య అతని కడుపులో బాధ బాధగానే మిగిలిపోయింది అప్పులన్నీ తీర్చగా, కొడుకులందరూ, ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోగా, పడిపోవటానికి సిద్ధంగా వున్న పెంకుటిల్లూ, ఎకరం మామిడితోటా, అరెకరం కొండ్రా మిగిలేయి

'అన్యాయం జరిగిం' అనుకున్నారు వూళ్ళో వాళ్ళు

ఏం జరిగినా, ఎవరేం అనుకున్నా నోరు మెదప లేదు కావమ్మ అలా వెళ్ళిపోయిన కొడుకులూ, కూతురూ మళ్ళీ తిరిగి చూడలేదు పుట్టెడు దుఃఖాన్నీ, తట్టెడు సమస్యలనీ ఆ చిన్నవాడి కోసమనే దిగమ్రింగి, ఎదుర్కొని మొండిగా నిలబడింది కావమ్మ పన్నెత్తి ఎవర్నీ ఏ మాటా అనలేదు ఎవరితోనూ ఏమీ చెప్పుకుని ఇదవలేదు కూడా

'ఏమిటమ్మా! కావమ్మక్కా! నీ కొడుకులు ఇట్లా చేసి పోయారూ? ఎటువంటి సంసారం ఎలాగ అయిపోయిందీ!' అన్నాడు సీతారామయ్యే కావమ్మ మాట్లాడ లేదు ఆ గాజు కన్నులు శూన్యంలోకి చూసాయి

'నీకు కన్న కొడుకులే ఇంత అన్యాయం చేస్తారంటే నేను వూహించలేకుండా వున్నానమ్మా ఎవరికయినా అంత స్వార్థం పనికిరాదు' అని మొత్తుకున్నాడు సీతారామయ్య చిరునవ్వే కావమ్మ సమాధానం అయింది సీతారామయ్యకి అర్థం కాలేదు ఆ చిన్నవాడ్ని పెంచి పెద్దవాడ్ని చేయటాన్కి కావమ్మ ఎన్నో కష్టాలు పడింది తన కళ్ళతో స్వయంగా ఏళ్ళతరబడి గమనించాడు సీతారామయ్య ఆమె అవస్థని

కావమ్మ చిన్నకొడుకు రెపరెపా ఎదిగివచ్చాడు వాడి గురించే కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకుని బ్రతికింది కావమ్మ! చీమలాగా శ్రమ పడింది తను తిన్నా తినకపోయినా, వాడు కడుపు నిండితే చాలని, సంతోషపడింది ఆ వున్న ఇల్లూ, తోటా, మడచెక్కా అన్నీ అమ్మేసి అయినా, వాడికి చదువు సంధ్యలు చెప్పించి, అన్నలంతటివాడ్ని చేయాలని తాపత్రయ పడింది

ఆ తర్వాత ఏనాడూ మంచీ చెడూ చూడక పోయినా, అజాపజా కనుక్కోకపోయినా, తమ తమ భర్తలకు కళ్ళాలు బిగించి పట్టుకుని స్వార్థమే పరమార్థంగా నడిచినా— ఆ కోడళ్ళూ కూతుర్నీ ఏనాడూ పన్నెత్తి ఒక్కమాట అనలేదుగానీ, 'కావమ్మ వట్టి స్వార్థపరురాలు ఆవిడకి చిన్నకొడు కంటేనే ప్రేమ మేమెవరమూ ఆవిడకి అవసరం లేదు కడుపులో లేనిది కావిలించుకుంటే మాత్రం వస్తుందా' అంటూ ఆమెను నానారకాలుగా తిట్టి పోసాగారు శాపనార్థాలు పెట్టారు

స్వయంగా అవన్నీ, వినీ, చూసీ,— 'ఈ ప్రపంచం పోకడ ఎంత చిత్రమయినదీ' అనుకుని ఆశ్చర్యానికి లోనయ్యాడు సీతారామయ్య

మొదట్నుంచి చిన్నకొడుకువన్నీ గాలిబుద్ధులు ఇంట్లో కావమ్మ దాచిన చిల్లర డబ్బుల్నీ, సందుగా పెట్టెలో వున్న బంగారం వస్తువుల్నీ పట్టుకుపోయి అమ్మి, జల్సాగా ఖర్చుపెట్టి, తిరిగి తిరిగి ఇల్లు చేరేవాడు, వాడికి సిగ్గులేదు చదువు అబ్బలేదు జల్సాగా ఖర్చు చెయ్యడమే అలవడింది ఆ బాధల్ని ఓర్పుగా భరించిన కావమ్మ వాడినేమీ అనలేదుగాని అలాగ చెడిపోయి వాడు చివరికి ఏమయిపోతాడోననే భయపడేది బాధపడేది వాడు అలాగ అల్లరిపడి పెద్దవాళ్ళలోనూ చులకన అయిపోతున్నాడే అని దిగులు పడిపడి కన్నీ పెట్టుకునేది లోలోపల కుమిలి పోయేది

'ఏమమ్మా! కావమ్మా! బిడ్డలు బిడ్డలు అని రాత్రయింబవళ్ళూ బిడ్డల్ని కన్నావు కని, పెంచి,

ప్రేమని రంగరించి, ప్రాణం పెట్టి పెంచుకుని వాళ్ళని పెద్దచేసావు ఆ పెద్దవాళ్ళు తమ దారి తాము చూసుకుని అలా వెళ్ళిపోయారు ఈ చిన్న గాడిద ఇలా తయారయి నిన్ను నానా బాధలూ పెడుతున్నాడు ఇప్పటికయినా నీకు గ్రహింపు లేదా? ఎందుకమ్మా నీకీ తాపత్రయం? సంగమూరులో నాకు తెలిసిన ఒక పెద్దమనిషి ఒక ఆశ్రమం నడుపుతున్నాడు అన్నీ వదిలేసి నువ్వు అక్కడ చేరి, శేష జీవితాన్ని కృష్ణా, రామా అంటూ గడిపెయ్యి—' అన్నాడు ఒకనాడు సీతారామయ్య

చిరునవ్వు నవ్వింది కావమ్మ అంతేగాని అతని సలహాని పట్టించుకోనలేదు

గంతకుతగ్గ బొంతా, అని — చిన్నకొడుక్కి పిల్లనిచ్చి పెళ్ళి చేస్తానని వచ్చాడు ఒక పెద్దమనిషి పెళ్ళి అనగానే ఎగిరి గంతులేసాడు వాడున్నూ హంగూ, ఆర్భాటమూ లేకుండానే పెళ్ళి అయింది, అన్నలూ, అక్కా, ఎవరూ రాకపోయినా!

నాలుగు సంవత్సరాలు బాగానే సాగింది సంసారం పిల్లాడూ, పిల్లదీ పుట్టారు ఆ తరువాత మోజు తీరింది వాడు పశువే అయ్యాడు విశృంఖలంగా ప్రవర్తించాడు. నరకాన్నే చవిచూపాడు భార్యకీ, తల్లికీ కూడా

'ఈ కావమ్మకి బుద్ధిలేదు వయసు మీద పడినా ప్రపంచంమీద ఆమె భ్రాంతి తీరలేదు ప్రతిరోజూ ఆ పశువు నానా గొడవా చేస్తాడు. ఈ భవబంధాల్ని త్రెంచుకుని, అన్నీ వదులుకుని ఆ ఆశ్రమంలో పడివుండమని, చిన్నపిల్లకి చెప్పినట్లు చెపుతున్నాను కాని నా మాట వినిచావదే! ఆ బాధల్లోనే తను పడివుంటానంటుందే! ఆ బుద్ధి ఆ కొడుక్కు లేదు ఈ జ్ఞానం ఈవిడకి రాదు ఇక రాదు' — అని చిందులు వేసాడు సీతారామయ్య

అట్లాగ నానా గత్తరా చేసి, అయినవాళ్ళతోనూ కానివాళ్ళతోనూ ఎన్నో పెంటగొడవలుపడి, తన్నులు తిని, అయినా బుద్ధిరాక, బురదలోపడి దొర్లే పందిలాగా, జ్ఞానం ఏంలేని పశువులాగా బ్రతికి, తను కావాలనుకున్నవాళ్ళందరికీ కన్నీళ్ళు తెప్పించి, వాళ్ళని నానా విధాలా నరకయాతనలకీ గురిచేసి, పాపిష్టి బ్రతుకు బ్రతికి, తప్పతాగి రోడ్లమీద అచేతనంగా పడిపోయి — తాగుడెక్కువయిపోయి, గుండెలు పుచ్చి, ఆ చిన్నకొడుకు అట్లా చచ్చిపోయి, పోయాడా —

పోతేపోనీ పీడ విరగడయిందని ఒక ఏడుపేడిచి, వూరుకోక, వాడిగురించే ఎన్నాళ్ళో గుండెలు పగిలేలాగా ఏడ్చి ఏడ్చి, చాలా రోజులు నీళ్ళూ నిప్పులూ మానేసింది కావమ్మ!

అదయింది

ఇక ఇప్పుడు — ఆ చిన్నపిల్లలిని గాలికి వదిలేసి, ఇక ఈ సంసారయాతన నాకు చాలురా భగవంతుడా అన్నట్లు — ఆ కోడలుపిల్లా — చచ్చి తన దారి తాను చూసుకుంది ఆ కావమ్మకే తనూ అన్యాయం చేసి వెళ్ళిపోయింది!

కావమ్మ ఏడుస్తూవుంది

ఏడుపే తన జీవన విధానం అన్నట్లుగా కోడలు శవం దగ్గర కూర్చుని మనసు మెలిదిరిగేలాగ శోకిస్తూ వుంది!

ది గ్రేట్

కావలసినవాళ్ళకి కబుర్లు వెళ్ళినట్లున్నాయి

కావమ్మ చిన్నకోడలి పుట్టింటివాళ్ళు — కోడలి అన్నలూ, వదినలూ — శోకాలుపెడుతూ బండ్లు గట్టుకుని వచ్చేరు వారి నోళ్ళు చాలా పెద్దవి. వాళ్ళ మాటలు మొరటుగానూ అసహ్యంగానూ వున్నాయి వాళ్ళు కావమ్మనీ, కావమ్మ కొడుకుల్నీ ఆమె కూతుర్నీ, ఆమె కుటుంబాన్నీ అందర్నీ విడివిడిగానూ, కలిపి జమిలిగానూ — ఏడుస్తూనే — నానా మాటలూ అన్నారు దుమ్మెత్తిపోసారు కడుపు మంట తీరేదాకా తిట్టారు తమ పిల్లను ఆ ఇంట రాచి రంపాన పెట్టేరని అరిచి గోలపెట్టి బుడిబుడి ఏడుపులు ఏడిచేరు కబురు తెలిసిన కావమ్మ పెద్ద కొడుకు మాత్రమే — నల్ల కళ్ళజోడు పెట్టుకుని దిగేడు మిగతావాళ్ళు ఎవరూ రాలేదు

చిన్నకోడలి శవం వాకిట వుంది రావిచెట్టు క్రిందనుంచి భోరుమని ఒక కుక్క ఏడిచింది —

సీతారామయ్య తన ఆలోచనలని ఆపి, లేచి, కావమ్మ పెద్దకొడుకు దగ్గరకి వెళ్ళేడు అతన్తో — కావలసిన కార్యం గురించి ప్రస్తావించాడు అతను లోపలికి వెళ్ళి, కావమ్మతో మాట్లాడి, మరలా సీతారామయ్య దగ్గరకి వచ్చేడు — సీతారామయ్య చేతిలో నాలుగు బంగారపు గాజులు పెట్టేడు 'ఇదిగో ఇవి అమ్మి కార్యం జరిపించండి' అన్నాడు, నిర్లిప్తంగా

'అబ్బాయ్, ఎక్కడివీ ఇవి?' అని అడిగాడు సీతారామయ్య, కడుపులో దేవినట్లయి

'ఇవా! ఇవి మా అమ్మ గాజులులెండి' అని హడావుడిగా అవతలికి వెళ్ళిన, ఆ సుపుత్రుడ్ని చూసి పళ్ళు పటపట కొరికాడు, సీతారామయ్య

ఎలాగోలాగ, చిన్నకోడలు మట్టి అయిపోయింది అంతే తమ పని అయిపోయిందన్నట్లుగా చేతులు దులుపుకుని, ఆ బిడ్డలు ఇద్దర్నీ గాలికే వదిలేసి — ఎంతో ఆర్భాటం చేసినా ఆమె పుట్టింటివారు, అంత ఆర్భాటంగానూ, తమకేదీ పట్టనట్లుగా, బళ్ళు గట్టుకుని — తమ ఇళ్ళకి వెళ్ళిపోయారు తనకి మాత్రం ఏం పట్టింది అన్నట్లుగా —

ఆ కావమ్మ పెద్దకొడుకూ, అన్నీ దులుపుకుని, ప్రయాణానికి సిద్ధమవుతూ, పోటానికి రడీగా వుండగా, ఇక ఉండబట్టలేక, అతన్ని అడిగాడు సీతారామయ్య, దిగులుగా

'అబ్బాయ్! వెళ్ళిపోతున్నావా? నువ్వుకూడా ఇప్పుడే వెళ్ళిపోవాలా?'

'ఆఁ అవతల పనున్నాయ్ వెంటనే వెళ్ళాలి' అన్నాడతను, దర్పంగా

'మరి, ఆ దిక్కూమొక్కూలేని పిల్లల్ని ఏంచేద్దామంటావ్? ఆలోచించాలి గదా'

'ఇది బాగానే వుందండోయ్! నన్నేం చెయ్యమంటారూ?' కస్సుమన్నాడు అతను

'వాళ్ళు ఎంత కాదనుకున్నా నీ స్వంత తమ్ముడి పిల్లలు బాబూ! వాళ్ళయొక్క దురదృష్టంకొద్దీ, తల్లీ తండ్రీ లేనివాళ్ళయ్యారు అటువంటి పరిస్థితుల్లో'

'భలేవారండీ! అసలు మొహం కూడా చూపించని, మా తమ్ముళ్ళూ ఆ మిగతావాళ్లూ మంచివాళ్ళా?! ఏదో — పాపం అని వచ్చిన పాపానికి ఈ నెపం నామీద పెడుతున్నారా?! ఇదెక్కడి న్యాయమండీ?!' — కరిచాడతను

'నే నెవరిమీదా నెపం వెయ్యటంలేదు బాబూ! బాధ్యత అంటూ ఒకటి వుంటుంది గదా! ఈ పరిస్థితుల్లో ఆ పిల్లల్ని గాలికి వదిలేసి — ఎవరిదార్ని వాళ్ళం వెళ్ళిపోతామా? న్యాయం గాదు గదా? ధర్మం అంటూ ఒకటి వుంటుంది, చూడూ'

గలగల వికటంగా నవ్వి — 'పోనీ ఒక పని చెయ్యరాదా?' కళ్ళు ఆర్పుతూ అన్నాడు అతను

'అలాగే చేద్దాం చెప్పు ఏం చేద్దాం?!' ఉత్సాహంగా ఎదురుచూశాడు సీతారామయ్య

'పాపం వాళ్ళంటే మీకు జాలిగావున్నట్లుంది మీకూ పిల్లలు లేరుగదా! ఆపిల్లల్ని మీరేపెంచుకోండి' అనేసి రొమ్ము విరుచుకుని స్టయిల్‌గా నడిచి వెళ్ళిపోయాడు, పెద్దకొడుకు అసహ్యంతో తుపుక్కున రేగు కంపమీద వూశాడు సీతారామయ్య అతని కళ్ళు ఎర్ర బడ్డాయి నల్లకళ్ళజోడు పెట్టుకుని, సిగరెట్ని వూపుకుంటూ, వెళ్ళిన అతని వెనకాలే వంతెన దాకా వెళ్ళాడు సీతారామయ్య, పళ్ళు నూరుతూ అలా తన వెనకాలే వచ్చిన సీతారామయ్యని శత్రువుని చూసినట్లుగా చూసి అటువైపునకు తిరిగి నుంచున్నాడు, కావమ్మ పెద్దకొడుకు ఎవర్తోనో అనవసరమైన హస్కు కొట్టాడు

చాలాసేపయింతర్వాత బస్సు వచ్చింది రాక్షసిలాగా

గబగబ అందులో ఎక్కి, తిరిగిచూడకుండా వెళ్ళిపోయాడు. — కావమ్మ పెద్దకొడుకు ఎర్రగా దట్టంగా దుమ్మురేగింది, బస్సు వెనకాల్ల

వికలమైన మనస్సుతో—చాలాసేపు ఆ వంతెన గోడమీదే కూర్చున్నాడు సీతారామయ్య అతనికి కళ్ళు తిరిగినట్లయింది కడుపులో దేవినట్లుగా వుంది అయోమయం అన్పించింది

తల్లీ తండ్రి లేని ఆ పిల్లలు — ఆ ఇద్దరూ అతని కళ్ళలోనే మెదుల్తున్నారు ముడ్డిమీంచి జారి

రోడ్డు ప్రమాదాల్లో పిల్లలు!

పశ్చిమ జర్మనీలో రోడ్డు ప్రమాదాల్లో చిన్నపిల్లలు ఎక్కువగా మరణిస్తున్నారు రోజుకు సగటున వీరి సంఖ్య 32 ఉంటుంది వీరుకాక మరో 1300 మంది ప్రమాదాల్లో గాయపడుతున్నారు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం ఒక బృందాన్ని నియమించింది కార్ల వేగం నివాస ప్రాంతాలలో 30 కి మీ, రహదార్లపై 130 కి మీ మించరాదని ఈ బృందం సిఫారసు చేసింది వేగం అదుపు మించటం, డ్రైవింగ్ చేసేటప్పుడు ఏర్పడే మొండితనం ప్రమాదాలకు కారణమని ఈ బృందం తెలియచేసింది మామూలు మనుషులు సైతం డ్రైవింగ్ సీట్లో కూర్చుంటే మొండి మనుషులుగా తయారవుతారని ఈ బృందం విచారం వ్యక్తం చేసింది

పోతున్న లాగు, చెదిరి మొహంమీద పడినజుట్టు, ఏడ్చి ఏడ్చి వుబ్బిన లేతకళ్ళతో దీనంగా చూస్తున్న పిల్లవాడు వెలిసిపోయిన గౌనూ, చిందర వందరగా అస్తవ్యస్తంగావున్న చింపిరి జుట్టూ, అమాయకంగా గుండెల్ని కెలికే చూపులూ వీళ్ళిద్దరూ దిక్కులేని ఆ చచ్చిపోయినావిడ పిల్లలు! అందరూ వీళ్ళని గాలికి వదిలేసి వెళ్ళిపోయారు!

ఈ పిల్లలు ఏం గావాలి? వీళ్ళ భవిష్యత్తు ఏమిటి? ఏమో! వాళ్ళు వెక్కి వెక్కి ఏడ్చినా, ఎవరికి పుట్టిన బిడ్డలని, ఎవరికీ జాలీ? ఎందుకూ? ఏమవసరమనీ?

చీకటి పడింది నరసంచారం తగ్గిపోయింది రోడ్డుమీద ట్రాఫిక్కూ లేదు

చలిగాలి మొదలయింది ఆకలిగా అన్పించింది సీతారామయ్యకి నీరసంగా వుంది

లేచి వూళ్ళోకి నడక సాగించాడు సీతారామయ్య పెచ్చుమీరి, కరడుగట్టిన స్వార్థం వంటి కటికచీకటి కన్ను పొడుచుకున్నా కానరావటంలేదు, ఆ చీకట్లో

నీరసంగా అన్పించింది సీతారామయ్యకి వూరి తూర్పు భాగం బజార్లలో — కసిగా కలబడిన కుక్కలు మొరుగుతున్నాయి

అప్రయత్నంగానే సీతారామయ్య కాళ్ళు ఆ ఇంటి దగ్గర ఆగేయి చీకట్లో ఒంటరిగా గంభీరంగా నిలబడి వుంది కావమ్మగారి పెంకుటిల్లు ఎన్నో తుపానుల్ని ఎండల్ని, కరువు కాటకాల్ని, జడివానల్ని ఎదిరించి నిలబడి ఈనాటికీ— జీర్ణ దశలోవున్నా—, ఆ ఇల్లు ఇంకా మనిషికి రక్షణ ఇవ్వగల దశలోనే వుంది అందమయిన జీవితాన్ని భవిష్యత్తులో నిలుపుకున్న ఆ ఇద్దరు పసిపిల్లలకీ— ఎంతో కొంత ఇంత నీడని తాను ఇవ్వగలనని చెప్తున్నట్లుంది ఆ ముసలి పెంకుటిల్లు!

'కావమ్మక్కా! కావమ్మక్కా'— పిలిచేడు సీతారామయ్య అతని కంఠం దుఃఖంతో పూడుకుపోయింది గొంతు రుద్ధంగా అయింది! గుండెల్లో కలక అన్పించింది ఆ ఇంటి గుమ్మానికున్న విరిగిన చెక్కల తలుపు తెరుచుకుంది

లోపల్నించి బుడ్డి దీపం వెలుగులు, చీకట్ని చీల్చి చెండాడుతూ, బయటికి దూసుకుని వచ్చేయ్! ఆ వెలుగుల్ని తనే విరజిమ్ముతున్నట్లు, కావమ్మ పండు మొహం తొంగి చూసింది, గుమ్మంలో

'ఎవరు బాబూ? ఏం కావాలి నాయనా?'— అని అడిగింది కావమ్మ

'నేనేనక్కయ్యా సీతారామయ్యనిలేవే'

'నువ్వా బాబూ! రా కూర్చో''

లోపలికడుగేసి, పీటమీద కూర్చున్నాడు సీతారామయ్య

తల్లిదండ్రులేని ఆ పిల్ల లిద్దరూ అమాయకంగా నులక మంచంమీద పడుకుని ఆదమరచి నిద్రపోతున్నారు

'మంచినీళ్ళు తాగుతావా? సీతారామయ్య బాబూ?'


'వద్దులే, అక్కాయ్'

'అన్నం తిన్నావా, నాయనా?'

'నువ్వూ? నువ్వు తిన్నావా, కావమ్మక్కా?'

'పిల్లలకి పెట్టానులే. నాకు తినబుద్ధిగాలేదు. తినను'

వేమన పద్యాలు



జీవి పోతమునుపె జీవవస్తువులిచ్చి
జీవి నిలుపవలయు జీవనముగ
జీవితాలగు వెనుక జీవవస్తువదేల
విశ్వదాభిరామ వినురవేమ.

చాలాసేపు అక్కడేకూర్చున్నాడు సీతారామయ్య. కావమ్మ వూ కొట్టగా ఆ కబురూ ఈ కబురూ చెప్పాడు. కడుపులో ఆకలి నకనకలాడుతూవున్నా అక్కడ్నించి అతనికి కదలబుద్ధిగాలేదు. ఆలా కబుర్లు చెప్తూనే, అతని మనసు, ఆ ఇంటి గత చరిత్రను మొదటినుంచీ, మళ్ళీ సింహావలోకనం చేసింది. ఏ వొక్క సంఘటననీ కూడా వదిలిపెట్టకుండా మనసులోని ముద్రలని మననం చేసుకున్నాడు సీతారామయ్య. అతని కళ్ళు చమర్చాయ్! బాగా పొద్దుపోయింది. సీతారామయ్య లేచాడు.

'నేను వస్తానక్కా. ప్రొద్దుపోయింది. రేపు వస్తానులే. వెళ్తానూ! తలుపులు వేసుకో' అని చెప్పి ఇవతలకి వచ్చాడు. అతని వెనకే తలుపు మూతపడింది.

ఎదర రోడ్డుమీదకివచ్చి నిలబడి, వెనక్కి తిరిగి, కొన్ని నిముషాలుపాటు, ఆ ఇంటివయిపే చూసాడు, సీతారామయ్య. గుండెల్లోంచి తన్నుకుని పైకివచ్చిన ఒక అనిర్వచనీయమయినభావనతో, అప్రయత్నంగానే, రెండు చేతులూ జోడించి, భక్తిగా నమస్కరించాడు సీతారామయ్య, ఆ చీకట్లోనే......... ★

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. వి. ఆర్. – హైదరాబాదు

జండా ఎందుకు? అది లేకపోతే సగం తగాయిదాలుండవు?

★ ఇదేం ప్రశ్నయ్యా బాబూ? దాన్నక్కడ ఎగిరించడానికై సమసిపోయిన వారికి – మనం పడివున్న రుణం. అంతేకాదు. దాన్నక్కడ రెపరెపలాడించడానికై బ్రతికివుండి తాపత్రయ పడుతున్న వారికి మనం తీర్చవలసిన రుణం – జండా పట్ల గౌరవం.

మనిషికి చావు లేదంటే మీరూ నమ్ముతారా?

★ శరీరానికి చావుంది. కాని మనం వదిలి వెళ్లిన వారిలో మనం జీవిస్తూ వుండమా? అని నా అనుమానం.

నరంలేని నాలుక కెందుకండీ అంత భయబడతారు?

★ నాలిక్కి ఎముకలు లేవుగాని, అది ఎన్నిటినేనా విరక్కొట్ట కలదు. అందుకే మాటాడే ముందు ఆలోచించాలి. తరవాత కాదు!

పొదుపు చేయడం ఎలా కె.రా.గారూ?

★ అలవాట్లు పొదుపుగా వుంటే–అవసరాలవే తగ్గుతాయి! ఎలాగా రాబడి పెరిగినట్టు కనబడదు కనుక.

కె. ఆర్. ఎమ్. — మెట్‌పల్లి

నేను ప్రేమించేది ఒకరిని. నన్ను ప్రేమించేది ఇద్దరు. ఏ ఒక్కరిని చేసుకున్నా – ఇంకొకరు బ్రతకరని తెలుసు. ఏం చేయాలి?

★ ఆఁ మీకు మార్గాలు తెలియకా?! ఒకరిని పబ్లిక్‌గానూ రెండవ వారిని రహస్యంగానూ చేసుకోవడం ఒకదారి. ఇద్దర్నీ పబ్లిక్‌గా చేపట్టి – సన్యసించిపోవడమో బైగామీ కేసు పెట్టించి – పోయి జైల్లో కూర్చోడమో రెండో దారి. మొదటి దారిలో ఎవరూ సుఖపడరు. రెండో దారిలో కనీసం మీరేనా సుఖంగా వుంటారు!

వి. యు. ఎమ్. - కాశీబుగ్గ

నాకు మీరంటే యిష్టం. మీ జవాబులు చదవనిదే మరేదీ చదవను. నా సమస్యలు మీతో చెప్పుకోవాలని ఆశ.

★ వెల్‌కమ్ ఎంగ్‌మాన్? కాని పత్రికలోనే నేను వ్యక్తిగతమైన జవాబు లివ్వను. దీట్లో ఛాలెంజి వుంది– దాన్లో బాధ్యత ఉంటుంది. తెలియని– వ్యక్తిగతంగా తెలియని వ్యక్తుల ప్రయివేటు సమస్యలకి వ్యక్తిగతమైన జవాబులివ్వడం అంత మంచిది కాదు.

నా దృష్టిలో పెళ్లిళ్లు మూడు రకాలు. ఒకటి లవ్ మేరేజి. రెండు రిజిస్టర్ మారేజి. మూడు పబ్లిక్ మారేజి. వీటిలో ఏదిబాగుంటుంది?

★ మూడూ ఒకటే– ఉదాహరణకి– నాటి లవ్ / రిజిస్టర్డ్ / పబ్లిక్ / మారేజి!

ఓ. ఎన్. ఎప్. నాగులవరం

అక్కయ్యా నాకు కథ రాయాలని వుంది. కాని పిరికితనం అడ్డు వస్తూంది. ఏం చేయిమంటారు?

★ దొంగ పేరు పెట్టుకుని రాస్తేసరి. ఒస్తుందా పేరు – బయట పడవచ్చు. రాదూ, గుప్‌చిప్‌గా వూరుకోవచ్చు! ఎలా వుంది ఐడియా?

శివాని - మచిలీపట్నం

నాకు మిమ్మల్ని చూడాలని మీతో తనివితీరా మాట్లాడాలనీ వుంటుంది. వాస్తవంలో నేను నా వూహలంత ఎత్తు ఎదగగలనంటారా?

★ తప్పకుండాను: మనసుంటే మార్గం అదే వుంటుంది. అందుకే అన్నారు– ఊహలు చుక్కలంత ఎత్తున ఎదగనిస్తే– కనీసం చెట్టు కొమ్మలదాకానేనా వాస్తవంలో ఎదుగుతాయి అని. వూహలు గాలిలో కాళ్ళు నేలమీదా వుండాలని నా వుద్దేశ్యం. అప్పుడే మనిషి మానవత్వంతో ఆలోచించడం జరుగుతుంది.

వి. ఎస్. ఎన్. - తుమకూరు

అందాన్ని ఆరాధించడం నా ఆచారం. కాని నా చుట్టూవున్న వారికది అనాచారం. నా ఆరాధనకు అంతమే శరణ్యమా?

★ కాక! ఒకరి ఆచారం అందరికీ ప్రాణ సంకటం కాకూడదు.

ఎస్. జె. ఆర్. – పెద్దపల్లి

ఒక మంచి మనస్సు వున్న వివాహిత స్త్రీతో నాకు స్నేహం ఏర్పడింది. కాని ఆవిడ మనస్సులో ఓ కోరిక వుంది. తీర్చకపోతే –

★స్నేహం పోతుందంటారు. ప్రవరాఖ్యులు వివాహితలతో స్నేహం తలపెట్టకూడదు!

ఆర్ వి. ఎస్. కె. – కిర్లంపూడి

నేను ఒకామెను ప్రేమించినంత మాత్రాన పెళ్లిచేసుకోవాలా? చేసుకోకపోతే ప్రేమ లేనట్టేనా? ఈ దేశంలో పుట్టి ప్రేమించి పెళ్లి చేసుకుని జీవించేకంటే పిచ్చివాడిగా పుట్టి జీవించడమే మేలు ...

★ ఎప్పుడూ అలాంటి కోరిక కోరకండి – ఈ దేశంలో పిచ్చివాళ్ల నరకాన్ని మించినది వేరొకటి వుండదు – కావాలంటే కొన్నిరోజులపాటు పిచ్చాసుపత్రి జనరల్ వార్డులు చూడండి–అప్పుడు– ఏమంటారో వినాలని వుంది.

జి. వి. ఆర్. – హైదరాబాదు

స్నేహంపై మీ అభిప్రాయం?

★ నిజమైన స్నేహం కొత్త నేలలో నాటిన మొక్క లాంటిది. నెమ్మదిగా వాతావరణపు ఒడిదుడుకులు దాటి, ప్రాణం పోసుకుని పెరగడం ప్రారంభిస్తుంది.

జి ఎస్ – కొత్తగూడెం

మగవారు తొందరగా ప్రేమిస్తారు. విఫలమైతే ఆలస్యంగా మరచిపోతారు. ఆడవాళ్ళు ఆలస్యంగా ప్రేమించి తొందరగా మరచిపోతారు. వీరిలో ఎవరి ప్రేమ గొప్పది?

★ డెఫినిట్‌గా ఆడాళ్లదే! ప్రేమించి, విఫలమైతే– దాన్ని మరిచి కట్టుకున్న వాడితో సుఖంగా బ్రతకడం నేర్చుకుంటారు. కాని మగవాళ్లలా కాదే– పెళ్లి చేసుకున్నదానికి తమ విఫల ప్రేమ కథలు చెప్పి తామెంత త్యాగంచేసి యీ పెళ్లాడినదీ జ్ఞాపకం చేస్తూనే వుంటారు. ★

పంచాయితిరాజ్ మంత్రి శ్రీ కె. రామచంద్రరావు జల్‌పల్లి గ్రామంలో ఇటీవల ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ నిర్వహిస్తున్న గ్రామసేవా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్నప్పటి చిత్రం. కుడివైపునుండి: గ్రామసర్‌పంచ్ శ్రీ కె. రాములు; మంత్రి, ప్రకాశం సంస్థ కార్యదర్శి డా॥ టి. సూర్యనారాయణరావు; ప్రాజెక్ట్ ప్రకాశం డైరెక్టరు శ్రీ ప్రసాద్ (టోపీతో).




ప్రకృతి కానుక
ప్రతి ఒక్కరికీ.
కోమల,యవ్వన
ఛాయ సర్వాంగాలకీ
పోర్చుగీస్‌లో వేప పేరు మార్గోసా. వివిధ రూపాల్లో
వేప దేహానికి, చర్మానికి చేసే విశేషమైన
మేలుకు తిరుగులేదు. అందుకే తరతరాలుగా వేప
అన్న అంత ఆదరణ
మార్గో సబ్బు ఒక్కటిలోనే అధిక భాగం వేపనూనె వుంది
శుద్ధమైన, సహజసిద్ధమైన మార్గో సబ్బు శరీరాన్ని
పరిశుభ్రంగా నుంచి అంగాలన్నిటి చర్మాన్ని సంరక్షిస్తుంది
ప్రకృతికి తరలండి మార్గోతో స్నానం
చెయ్యండి మీరు ప్రతిసారి స్నానం చేసేక
మీ శరీరమంతా పరిశుభ్రంగా తాజాగా,
మెరుస్తూ వుంటుంది
శరీరమంతా పరిశుభ్రం
తల్లిలా చేసే సంరక్షణ
Margo
HERBAL TOILET SOAP
మార్గో–స్వచ్ఛమైన వేప నూనెతో
ప్రత్యేకంగా చర్మ సంరక్షణకై చేయబడిన సబ్బు

సీరియల్

అందానికి అవతలివైపు

— కేఎస్వీ

23

(గత సంచిక తరువాయి)

ఒక ఆదివారం మురళితో కలిసి మ్యాట్నీకి వెళ్ళింది సుందరి ఏదో మలయాళం సినిమా. సెక్స్ దృశ్యాలు చాలా ఉన్నాయి. కథ కూడా ఆట్టే ఉన్నట్టు లేదు.

సినిమా తరువాత స్టార్ హోటెల్‌లో ఏ సీ గదిలో టిఫిన్ పెట్టించాడు మురళి

చూసిన సెక్స్ సినిమా మురళిమీద బాగానే పనిచేసినట్టుంది, అతను సినిమా గురించి ఒక్క ముక్కా మాట్లాడలేదు

"భాష అర్థం కాకున్నా, సినిమా ఇంటరెస్టింగ్ గానే ఉంది " అంది సుందరి, ఏదో ఒకటి అనాలని

"అవుమా సెక్స్ దృశ్యాలు వాళ్ళంత బాహాటంగా తీస్తారుగదా.. మనవాళ్ళెందుకు తియ్యరు? "

"మనవాళ్ళూ తీస్తారు— డాన్సులూ పాటలూ దట్టించి అందులో సెక్సుని జొప్పించి— డబ్బు చేసుకోవాలనుకుంటారు "

మురళీ ఏమీ మాట్లాడలేదు

హోటల్ నుంచి వచ్చాక, నడుస్తూ నడుస్తూ— "ఇక్కడికి దగ్గరే మా రూము. ఐ మీన్— నా రూము ఒక్కసారి చూసిపోవచ్చుగా తర్వాత నేనూ మీ ఇంటిదాకా దిగబెడతాను—" అన్నాడు

"లైమైపోతోంది "

"మరేం ఫరవాలేదు కమాన్ "

మరీ మొహమాట పడటం బాగుండదని అలాగే అంది

మేడమీద ఒకే ఒక్క గది.

గదిలో వస్తువులు చూస్తుంటే ఒక్కడే ఉంటున్నట్టు తెలుస్తోంది. పుస్తకాలు, పత్రికలు, బట్టలు, టేబిల్, ట్రాన్సిస్టర్ కమ్ టేప్ అన్నీ నీటుగా సర్ది ఉన్నాయి

కుర్చీలో సుందరిని కూచొమ్మని, టేప్ ఆన్ చేసి, టవల్ తీసుకుని "ఇప్పుడే వస్తా" అంటూ బాత్‌రూమ్ వైపు వెళ్ళాడు మురళి.

అనుకోకుండా ఆ రూములోకొచ్చి అలా సంగీతం వింటూ ఉంటే ఏవో దృశ్యాలు కనిపించసాగాయి సుందరికి

అవి ఇందాకా చూసిన మలయాళం సినిమాలోని దృశ్యాలే

అందులో హీరోయిన్ తనుగాని అయితే... అనిపిస్తూ ఉండగానే.. తనేనని రూఢిగా అనిపించింది.

అందుకు కారణం— భుజాలమీద బిగుస్తున్న రెండు చేతులు

చప్పుడు కాకుండా లోపలికొచ్చి గది గడియ పెట్టిన మురళి సుందరిని జాగ్రత్తగా నెమ్మదిగా పొదువుకుంటూ— "సుందరీ . మై డ్రీమ్ గర్ల్ మై డార్లింగ్ " అంటున్నాడు గుసగుసగా

టేప్ నుంచి వస్తున్న పాశ్చాత్య సంగీతపు లయతో కలిసిన ఆ గుసగుస ఇందాకటి సినిమాలోని మధురమైన దృశ్యాల్ని రక్తంలోకి వేగంగా పంపిణీ చేస్తోంది

"మురళీ ఏమిటిది?. ." అంది సుందరి, ఉలిక్కిపడి; అంతలో ఏదో పారవశ్యం ముంచేస్తుండగా.

"ష్ . మై డ్రీమ్ గర్ల్ నన్ను చంపు కొట్టు . కాని . నన్ను కాదనకు ప్లీజ్ నీ పాదాల దగ్గర తలకొట్టుకుని చచ్చిపోతాను . సినిమా స్టార్లు దిగదుడుపు నీముందు . ప్లీజ్. .దగ్గరికిరా"

మెళకువలు తెలిసిన మురళి సుందరిని ఊహల అంచుకి తీసుకెళ్తున్నాడు

కొత్తబ్లేడుని తాకుతున్నాడు, సున్నితంగా, స్పష్టంగా, జాగ్రత్తగా,

"మురళీ ప్లీజ్ . దిసీజ్ నాట్ గుడ్ అయామ్ యువర్ ఫ్రెండ్ ."

"యు ఆర్‌మై డ్రీమ్‌గర్ల్ క్వీన్ ఆఫ్ ఆల్ రోజెస్ నా గులాబీ జాబిల్లివి నువ్వు "

మైమరపులో సోలుతూ ఛాతీ మీద తల వాల్చింది సుందరి

"సుందరీ . నన్ను నీ కన్నుల నీడలలో "

తమకంతో ఆమె కళ్ళమీద ముద్దు పెట్టబోతున్నాడు మురళి,

దబదబమని తలుపు చప్పుడయింది

ఉలిక్కిపడ్డాడు మురళి ఉలిక్కి పడింది సుందరి "ఉండు అని సుందరికి సైగచేస్తూ "ఎవరూ ?" అంటూ వెళ్ళాడు మురళి తలుపు కొద్దిగా తీసి గబుక్కున అవతలికి వెళ్ళి తలుపు వేసుకున్నాడు

"ఓ మిరా! ఏమిటేలా ?... అబ్బే ఎవరూలేదు అ. ఛ కాదు అవును వెళ్ళండ్రా—ప్లీజ్ సుందరే కాని "

తలుపుతీసిన ఆ కొంత సేపట్లోనూ వచ్చిందెవరో తెలిసింది సుందరికి మురళి ఫ్రెండ్స్! తమ కాలేజీవాళ్ళే!

వాళ్ళు మాట్లాడుతున్నది సరిగా వినిపించటం లేదు అయినా పరిస్థితి అంతా అర్థమైపోతోంది

"ముందు మీరు వెళ్ళండ్రా సరే అలాగే ముందు నేను కానీ తరువాత "

"తప్పితే "

"ప్రామిస్ గంట తర్వాత రండి ష్యూర్ "

మరో నిమిషానికి వాళ్ళు మేడమెట్లు దిగిపోయేరు మురళి గదిలో కొచ్చాడు.

సుందరి అలాగే మంచంమీద పడుకుంది

"సారీ సుందరీ ఫ్రెండ్సు ఏదో పనుండి "

'ఆటో స్టాప్' టేపు టక్‌మని ఆగిపోయింది వేరే కాసెట్ పెట్టాడు మురళి

మత్తు దిగిపోయింది సుందరికి గుండె దడదడ చెవుల్లో వినిపిస్తోంది

బైట చీకటి పడుతోంది గదిలో లైటు వేస్తూ, నవ్వాడు మురళి అతని నవ్వు చాలా క్రూరంగా అనిపించింది సుందరికి

క్షణం సేపటిలోనే అతి తీవ్రంగా ఆలోచించింది సుందరి

"మురళీ — మై స్వీట్ బోయ్ ! —" అంది చేతులు చాస్తూ

మతిపోయినట్టు నవ్వుతూ "సుందరీ —" అంటూ ఆమె చేతుల్లో వాలాడు మురళి

"జస్టె మినిట్" అంటూ లేచి టవల్

జరిగిన కథ—4 సుందరి చాలా అందంగా వుంటుంది ఆ పిల్ల కళ్ళు ఇంకా బావుంటాయని చూసిన వాళ్ళంతా అనుకొంటుంటారు సుందరికి ఇంట్లో జరిగే తతంగం, బయటి వాతావరణం తెలిసీతెలియనట్టుగా వుండి ఎన్నోప్రశ్నలకు దారితీస్తాయి ఇంట్లో ఏవో గొడవలు జరుగుతాయి ఆ తర్వాత తల్లిదండ్రులతోపాటు గుంటూరు నుంచి ఆ వూరుకు వచ్చేస్తుంది సుందరి అక్కడ తండ్రి ఎలిమెంటరీ స్కూల్లోచేరుస్తాడు ఆ స్కూల్ నుంచి హైస్కూల్లో, అక్కడ్నుంచి కాలేజీలోకి వస్తుంది సుందరి చాలా పట్టుదలతో చదువుతుంటుంది. సుందరిని ఆమె స్నేహితురాలు అన్న సుమంత్ ఆరాధిస్తుంటాడు. కానీ ఆ ఇద్దరికీ పొత్తు కుదరక విడిపోతారు. ఆ తర్వాత సుందరి యూనివర్సిటీలో చేరుతుంది అక్కడి వాతావరణం ఆమెకు చాలా తమాషాగా వుంటుంది మురళి అనే ఓ సీనియర్ విద్యార్థి సుందరితో స్నేహం చేయటానికి ముందుకు వస్తాడు అతనికి సుందరి గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది

అందుకుని బాత్‌రూమ్‌కి అన్నట్టుగా తలుపు తెరుచుకుని బైటపడింది.

ఆమె తలుపు బైటనుంచి బోల్టు చేస్తుండగా జరుగుతున్నది గ్రహించి, "సుందరీ! సుందరీ!" అన్నాడు మురళి ఉండబట్టలేక

టవల్ కిటికీగుండా లోపలికి విసిరేసి "గుడ్‌బై యూ – ఇడియట్!" అంటూ చకచకా మెట్లు దిగి రోడ్డునపడి అటుగా వెళ్తున్న రిక్షాని కేకేసింది సుందరి

సాయంత్రం సినిమా తరువాత జరిగినదీ, జరగనిదీ కూడా ఆ రాత్రి సుందరిని కలవరపరచి కలత పెట్టాయి

మరునాటి ఉదయం కాలేజీలో కొన్నిచోట్ల సుందరిని గూర్చి కొన్ని మాటలు గుప్పుమన్నాయి

"ఏంటి సుందరీ మురళితో కలిపి నిన్ను గూర్చి రకరకాలుగా అనుకుంటున్నారు –" అంది జలజ

"వాడొక ఇడియట్" అంది సుందరి "రకరకాలుగా అనుకుంటున్నారా? అనుకోనీ" అంటూ ఆనందిస్తున్నట్టుగా నవ్వింది

ఆ నవ్వువంక అదోలా చూసింది జలజ

24

"అయితే మీకు ఒక్కతే కూతురూ, ఒక్కడే కొడుకూ నన్నమాట అయితేనేంలెండి రత్నాల్లాంటి పిల్లలు అమ్మాయి ఎమ్మెస్సీ అన్నారా? మంచిదేలెండి చదువుకోవటం మంచిదే అమ్మాయి ముఖంలో ఎంచక్కటి కళుందండీ ఇప్పుడు మన ఫీల్డులో స్టార్సందరూ దిగదుడుపు"

కామేశ్వరరావుకి దూరపు బంధువు జగన్మోహన్ ముప్ఫయిదాటుతున్నవాడు ప్రస్తుతం మదరాసులో ఫీల్డులో ఉంటున్నాట్ట రెండు మూడు సినిమాలకి అసిస్టెంటు డైరెక్టరుగా పనిచేశానన్నాడు ఒక దాంట్లో పేరు వెయ్యలేదుట ఆ మరో సినిమా ఏదో చూసినట్టే ఉంది సుందరికి దాంట్లో ఇతని పేరు చూసిన గుర్తులేదు అసిస్టెంటేగా – గుర్తుండదు!

తండ్రి పరిచయం చేయగా– సుందరీ, సురేష్ కూడా జగన్మోహన్‌తో సరదాగా మాట్లాడారు

"ఈ సినిమా హీరోయిన్‌లందరూ చాలాకాలం 'కుమారి'లు గానే ఉంటారెందుకండీ?" అన్నాడు సురేష్ – "పెళ్ళయితే వాళ్ళ సినిమాలెవ్వరూ చూడరనా?"

"అదేం లేదు – నటనకీ పెళ్ళికి సంబంధమేముందీ? అంటే 'కుమారి'లు గానే ఉండటానికి చాలా కారణాలుంటాయి"

ఆసక్తిగా వింది సుందరి

సినిమాలు చూడటం, సినిమా పత్రికలు తిరగెయ్యటం తప్ప– ఆ మనుష్యులతో మాట్లాడటం ఇదే మొదలు

తెరవెనుక ఉండే కథల్ని ఊహించుకోవటంలో ఎంతో 'థ్రిల్' కనిపించింది సుందరికి

సాయంత్రం దాకా ఉండి, మళ్ళీ వెంటనే మదరాసు వెళ్ళిపోవాలనీ, ఈసారొచ్చినప్పుడు కలుస్తాననీ—కామేశ్వరరావు దగ్గర శెలవు తీసుకుని వెళ్ళిపోయాడు జగన్మోహన్

"ఈ సినిమా వాళ్ళెప్పుడూ బిజీగా వుంటారు కాబోలు–" అన్నాడు సురేష్ జనాంతికంగా

జగన్మోహన్ గురించి ఆ తర్వాత ఏదో చర్చ జరుగుతుందనుకుంది సుందరి కామేశ్వరరావు ఏదో మొదలెట్టబోతే కౌసల్య ముభావంగా ఉండిపోయింది ఎందుకో సుందరికీ కొంచెం నిరుత్సాహంగా అనిపించింది

25

ప్రీవియస్ రిజల్ట్సు వచ్చాయి ఇందులోనూ సుందరికి హై సెకెండ్ క్లాసే వచ్చింది జలజ చాలా మార్జిన్‌లో పాసయింది క్లాసురూములో జలజ వేరే స్నేహితురాళ్ళతో కలుస్తుంది సుందరితో ఇటీవల బొత్తిగా మాటలులేవు

ఫైనల్ ఇయర్‌కి వెళ్ళిన కొద్దిరోజులకే, చదువు గురించీ జీవితంగురించీ – సుందరిలో అదివరకూ లీలామాత్రంగా ఉన్నకొన్ని అభిప్రాయాలు స్థిరపడ్డాయి

ఉద్యోగాలు దొరికే అవకాశాలేవీ కాచుకుని లేవు ఏదో కాలం గడవాలిగదా అని రీసెర్చి పేరిట ఇంకా యూనివర్శిటీలోనే గడిపే యువతీ యువకుల్ని చూస్తే జాలి అనిపిస్తుంది ఆ రీసెర్చి మీదయినా వాళ్ళకి పూర్తి ఇష్టం ఉంటుందా అంటే అదీలేదు

ఆడపిల్ల పెద్దచదువు చదివితే, భర్తకాబోయే



వాడు ఇంకా ఎక్కువ చదువు చదివి ఉండాలి. నాలుగంకెల జీతగాడు కావాలి, సరే, అందగాడూ కావాలి అటువంటి వాడు పెద్దకట్నం లేకుండా అందడు.

ఉన్నంతలో ఔననిపించుకొని పెళ్ళిళ్ళుచేసుకున్న 'చదువుకున్న ఆడపిల్ల'ల బ్రతుకులు సాక్షాత్తూ త్రిశంకు స్వర్గాలే వాళ్ళ ముఖాల్లో కాగడావేసి గాలించినా అందమూ ఉల్లాసమూ కనుపించవు. కలలుగన్న జీవితానికీ అందుకొన్న బ్రతుకుకీ చెప్పలేనంత తేడా ఉంటుంది

అప్పుడప్పుడూ సుందరికి అపరిచిత యువకుల నుంచి లేఖలు వస్తుండటం మామూలే

వాటిలో కావలసినంత ప్రేమ కవిత్వం ఉంటుంది

సుందరిని నఖశిఖ పర్యంతమూ వర్ణించే ప్రబంధ ధోరణులు ఉంటాయి అవి అప్పుడప్పుడూ అశ్లీలత అంచులు తాకుతూ ఉంటాయికూడా.

అలవాటయిపోయిన అలక్ష్యంతో వాటిని అలా అలా చదువుకుని, ఔకసారి నవ్వుకుని—చించి అవతల పారేస్తుంది సుందరి

ఒకరోజు ఉదయం పోస్టులో కాలేజీకివచ్చిన ఒక ఉత్తరాన్ని మాత్రం అలా చించిపారెయ్యలేక పోయింది సుందరి

ఆ ఉత్తరం చాలాక్లుప్తంగామూ, సూటిగానూ ఉంది

''మిస్ సుందరీ !

మీతో పరిచయానికి ఇంతకంటె మార్గంలేక ఇలా రాస్తున్నందుకు మన్నించాలి

రేపు శనివారం సాయంత్రం ఐదుకి ఆడిటోరియం దగ్గర లాన్స్‌లో నేను తెల్లబట్టల్లో ఉంటాను

దయచేసి మీరు వస్తే మీతో కొంత మాట్లాడాలనుకుంటున్నాను చాలా ముఖ్యం

— శ్యామలరావు ''

చించి పారెయ్యకపోగా, ఉత్తరాన్ని రెండు మూడుసార్లు చదువుకుంది సుందరి.

శ్యామలరావు అనే వ్యక్తిని యూనివర్శిటీలో ఎప్పుడూ ఎక్కడా చూసినట్టుగానీ అలాటివాణ్ణి

అందానికి అవతలివైపు

గురించి విన్నట్టుగానీ గుర్తులేదు.

ఉత్తరం ధోరణి చూస్తే మామూలుగా కలిగే అనుమానాలు కలగటంలేదు 'శ్యామలరావు' అనేది మారుపేరులాకూడా తోచదు ఎవరో తనని తమాషా పట్టించటానికి రాశారా అనుకుంటే— నమ్మబుద్ధి కావటంలేదు. కవరుమీద తపాలా ముద్రనుబట్టి చూస్తే అది టౌనులో హెడ్ పోస్టాఫీసులో పోస్టు చేసినట్టు తెలుస్తోంది యూనివర్శిటీ పోస్టాఫీస్‌లో కాదు

శనివారం సాయంత్రం గురించి ఎటూ తేల్చుకోలేదు సుందరి కాని ఆ రోజు, ఆవేళ దగ్గర పడేసరికి-- ''చూద్దాం. ఏమౌతుందో. వెళ్ళి చూస్తే '' అనుకుంది.

* * *

ఆడిటోరియం దగ్గర ఐదు గంటలకి జన సంచారం సుమారుగానే ఉంది.

అటుగా వెళ్తూనే గమనించింది సుందరి, దూరానికి కనిపించాడు— తెల్ల బట్టల్లో ఉన్న ఒక ఆరడుగుల మనిషి.

''హలో—'' అన్నాడతను, సుందరి దగ్గర పడుతుండగా

''మీకు యిబ్బంది కలిగించివుంటే క్షమించాలి ఏ రకమైన ఇబ్బంది అయినా సరే నన్ను మన్నించాలి. ప్లీజ్ ''

అతణ్ణి సుమారుగానే కోప్పడాలనుకుంది సుందరి

లోపల లేకున్నా, పైకైనా చిరాకుగా మాట్లాడాలనుకుంది

కాని క్షమాపణలోనే అతని పలకరింపు మొదలు పెట్టటంతో మరేమీ అనలేకపోయింది

''మిస్టర్ శ్యామలరావు— మీరేననుకుంటాను ''

''అవును— మీకు ఉత్తరం రాసింది నేనే ఇక్కడే ఒక బ్యాంక్‌లో పనిచేస్తున్నాను. టౌనులోనే ఉంటున్నాను నాకు ముందూ వెనకా ఎవరూ లేరు ఒకసారి ఏదో పనిబడి ఇక్కడికి— యూనివర్శిటీకి వచ్చాను. అనుకోకుండా మిమ్మల్ని చూశాను ఆనాటి నుంచి .. అవన్నీ ఎందుకులెండి... మిమ్మల్ని నాకు పరిచయం చేసేవారెవరూ లేరు. అందుకే ఉత్తరం రాశాను .''

''స్మార్ట్ '' అని మనసులో అనుకోకుండా ఉండలేక పోయింది సుందరి. అలవోకగానే అతణ్ణి ఆపాదమస్తకమూ పరిశీలించింది

ఒడ్డూ పొడుగూ చక్కగా ఉన్నాడు

ముఖం కేసి ఒకసారి చూస్తే మళ్ళీ అలాగే చూడాలనిపిస్తుంది

అతను సన్నగా నవ్వితే ఎంతో అందంగా అనిపిస్తుంది

''అయితే ఇంతకీ ఏమంటారు ?'' అంది సుందరి శ్యామలరావులో బెరుకుతనం లక్షణాలేవీలేవు—

''నేను అనాల్సింది— అనేశాగా ఇక మీవంతు ముందిది చెప్పండి మీరు నన్ను క్షమించినట్టేగా ''

''అచ్ఛా లీవిట్ ''

''అయితే—అలా క్యాంటీన్‌కి వెళ్దామా ?''

''నో—థేంక్స్ ! ''

''అలా నడుస్తూ మాట్లాడుకుందామా ? ఇలా కూచుని మాట్లాడుకుందామా ?''

''ఎలాగైనాసరే—నాకు మాత్రం అట్టేటైము లేదు—'' ఇద్దరూ అక్కడేకూచున్నారు క్షణం నిశ్శబ్దం

శ్యామలరావు అన్నాడు ''ఇట్లాంటిపని జన్మలో చేసినవాణ్ణికాను, కాని మిమ్మల్ని చూసినముహూర్తం నన్ను నిలువనియ్యలేదు నిజం చెప్పమంటారా మీతో ఒకసారి మాట్లాడటమే బ్రతుక్కి సార్థకత అనిపించింది—''

''ఇంతకీ అసలు ఏమిటంటారు మీరు ?''

''అంత కటువుగామాట్లాట్టం మీకు అలవాటు లేదు నాకుతెలుసు ఇక్కడ మునిగిపోయేదేం లేదు కాస్త శాంతంగా మాట్లాడండి—ప్లీజ్ ''

అతని మాటకు సన్నగా నవ్వింది సుందరి

26

''మీ గురించి అమ్మాయి అప్పుడప్పుడూ చెప్తూ వుంటుంది మిమ్మల్ని కలుసుకోవటం చాలా సంతోషంగా ఉంది'' అన్నాడు కామేశ్వరరావు


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
Glaxo
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT
POWDER
నైసిల్ తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ప్రత్యేకమైన ఔషధ యుక్త
నైసిల్ చెమటకాయలను ప్రతి
స్థితిలోనూ ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను
నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే
సూక్ష్మజీవులను
నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి
గొల్పుతుంది.
CASGLNr4-203 TEL

ఉద్యోగంలో ఉన్నవాడూ స్ఫురద్రూపి అయిన శ్యామలరావుని సుందరి ప్రక్కన ఊహించుకుంటూ ఉంటే ఆయనకు చాలా సంతోషంగా ఉంది

"సుందరీ! . ఇదిగో కాఫీ! " అంటూ కప్పులు అందిస్తూ శ్యామల రావును చూసింది కౌసల్య

సుందరి, తల్లికి కూడా అతణ్ణి పరిచయం చేసింది

వినయపూర్వకంగా నమస్కారం చేశాడు అతను.

"ఏఁవండీ మీకు కాఫీలో పంచదార సరిపోయిందా ?" అని అడిగాడు సురేష్

ఈ కొత్తమనిషిపట్ల ఏ ధోరణిని అలవరచుకోవాలో అతనింకా నిర్ణయించుకోలేదు అడక్కున్నా, తనగురించి తనే చెప్పుకుపోయాడు — "అసలు దేశానికివాళ బిల్డర్సు కావాలండీ డాక్టర్లూ లాయర్లూ ఉంటే ఉన్నారు వాళ్ళకంటె ఎక్కువగా మేం కావాలండీ నేను సివిల్ సైడే అనుకోండి కాని - దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా టెక్నికల్‌గా చాలా అభివృద్ధి చెందాలి "

"దేశానికి బ్యాంకులవసరం లేదంటారా ?" అన్నాడు శ్యామలరావు, కావాలనే దిగులుగా మొహం పెట్టి

ఆపుకోలేకుండా నవ్వేసింది సుందరి

"అన్నట్టు — మీకు అన్నలూ తమ్ముళ్ళూ " అని సాగదీయబోయాడు కామేశ్వరరావు

అందానికి అవతలివైపు

"లేరండీ ఎవ్వరూ లేరు పురిట్లోనే తల్లిని పోగొట్టుకున్న అభాగ్యుణ్ణి స్కూలు చదువుతుండగా నాన్నా పోయాడు మాఁవయ్య నన్ను చేరదీసి పెంచాడు ఆయన చలవవల్ల ఈనాటికిలా నిలబడ్డాను కాని, ఆయనా ఏణ్ణర్థం క్రితమే పోయాడు లోకుల్లో మామూలుగా ఉండే స్వార్థం మాఁవయ్యలో లేదు. ఆయన నన్ను కేవలం మమకారంతోనే చేరదీశారు ఆయనకు ఒక్కడే కొడుకు అత్తయ్య పేర నెలకింత అని పంపుతుంటాను — అంతే..."

"అయ్యో — ఇప్పుడవన్నీ గుర్తుచేసి బాధ పెట్టానేమో " అన్నాడు కామేశ్వరరావు, నొచ్చుకుంటూ

"అబ్బె—లేదండీ ఆత్మీయులంటూ నాకెవరూ లేరు అడగ్గానే ఎందుకో మీతో చెప్పుకోవాలనిపించింది ఫరవాలేదు "

"మరి — ఇంకా ఒంటరిగా ఎన్నాళ్ళిలా పెళ్ళీ గిళ్ళీ చేసుకుని "

"అదేనండీ — ఆలోచిస్తున్నాను " అన్నాడు శ్యామలరావు

అలా అంటూ అతను సుందరివేపు చూశాడు సుందరి తండ్రివేపు చూసింది

అటూ ఇటూ చూసి, "ఆలోచించాల్సిందే లెండి " అన్నాడు సురేష్ పెద్ద ఆరిందాలాగా

"అబ్బాయిగారూ తమరు కాస్త లోపలికి దయచేస్తారా ? " అంది సుందరి నాటకంలోలా

"మరి—నే శెలవు తీసుకుంటానండి చాలా సేపైంది వచ్చి "

"మరేం ఫరవాలేదు '

"అబ్బె మరోసారొస్తానుగా "

"తప్పక రండి "

శెలవు తీసుకుని వెళ్ళిపోయాడు శ్యామలరావు

"కుర్రాడు — బుద్ధిమంతుడూ చురుకైనవాడూ " అన్నాడు కామేశ్వరరావు, సాలోచనగా జనాంతికంగా

"అవును నాకూ అలాగే అనిపించాడు " అంది కౌసల్య లోపల్నుంచి వస్తూ


"నాకలా అనిపించలేదు " అన్నాడు సురేష్ రక్కున

"ఏరా ?— ఎందుకూ ? " అంది సుందరి

"అంతా బాగానేవుంది అతని నవ్వు మాత్రం ఎందుకో—ఎందుకోగాని—ఏమీ బాగులేదు— ఆపైన మీ ఇష్టం "

కౌసల్య భర్తవేపు చూసింది కామేశ్వరరావు కూతురివేపు చూశాడు సుందరి తమ్ముడివేపు చూసింది గాని, చూపు తిప్పుకుని — కిటికీలోంచి అవతలికి చూసింది

(ఇంకా వుంది)




మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు
సబ్బు- ప్రేమ్

క్రొత్త

సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
ఆహ్లాదింపజేయును


మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్

Imageads-M-1564



జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.



చేపల చెరువు

అట్లూరు పురుషోత్తం

ఆరోజు సుదినం కాబట్టే నాకు ఆ సాయంత్రం కాకినాడ – తిరుపతి బండి అందింది, అందులో ఒక రెండవ తరగతి పెట్టెలో కిటికీ దగ్గర ఒంటరిగా వున్న సీటు నాకు దక్కింది ఆ విధంగా ఆ రెండవ తరగతి పెట్టెలో నాకు మొదటి తరగతి ప్రయాణీకుని హోదా లభించింది అందుకే అది నాకు సుదినం కాని ఆ పెట్టెలో నా తరువాత ప్రవేశించిన వారందరికీ అది అంత సుదినం అని నేను చెప్పలేను నిజమైన రెండవ తరగతి ప్రయాణీకులు నలుగురు కూర్చోవలసిన బల్లకు ఏడుగురు చొప్పున హాయిగా కూర్చున్నారు మూడవ తరగతి వారు పైనవున్న సామాన్ల చక్కల మీద చక్కకు నల్గురైదుగురు చొప్పున సర్దుకున్నారు నాల్గవ తరగతి వారు బల్లల మధ్య రెండు కాళ్ళమీద నిలబడ్డారు ఐదవతరగతి వారు ఒంటి కాలిమీద నిలబడి జపం చేస్తున్నారు ఆరవతరగతి వారు పాయిఖానా దొడ్డికి వెళ్లేదారిని మూసివేసారు

మా బండి చీరాలను సమీపించింది రాత్రి తొమ్మిది గంటలైంది నిద్రకు ఆగలేని ప్రయాణీకులు చిత్ర విచిత్రమైన ఆసనాలు వేస్తున్నారు ఒక చిన్నపిల్ల హఠాత్తుగా తన కాలును ఎవరో త్రొక్కారని కెవ్‌మని కేకవేసింది ఆ అమ్మాయి తల్లి గయ్‌మంటూ లేచింది

మా పెట్టె యింత కిక్కిరిసి వున్నా వేరుశనగ కాయలవారు, మసాలావడలవారు, చేకోడీల వారు, పకోడీల వారు, చక్రాల వారు, అందులో ప్రవేశించి సరుకులను కొనే తిరుపతి యాత్రీకులకు కలుగనున్న లాభాలను గురించి సవివరంగా చెప్పకుపోతున్నారు స్టేషన్ల దగ్గర వేడివేడి టీ కప్పులూ, కాంభోజిరాజు కథల పుస్తకాలూ, తాజా తెలుగునవలలూ, మరుసటి వారం వెలువడనున్న వారపత్రికల సంచికలూ, మా పెట్టెలో ప్రవేశించుతూనే ఉన్నాయి క్లుప్తంగా చెప్పాలంటే, మా పెట్టొక మినీ మార్కెట్, ఒక స్వేచ్ఛావిపణి, ఒక స్వేచ్ఛా ప్రపంచం

అక్కడ అందరూ సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చుకోవచ్చు పిల్లలూ, పెద్దలూ, అందరూ దగ్గవచ్చు, తుమ్మవచ్చు, ఏదైనా విషయం నచ్చనివారు ''ధూ'' అని తమ కాళ్ళదగ్గరే ఉమ్మెయ్యవచ్చు. అందువలనే, ఒక గోదావరి ముసలమ్మ తన చుట్ట కాలేవైపును నోట్లో పెట్టుకుని పొగమేఘాలను బయటకు వదులుతూవుంది మా అందరి కాళ్ళక్రిందా వత్తుగా పేరుకొనివున్న కాగితపు ముక్కలూ, సిగరెట్లపీకలూ, వేరుశనగ తొక్కలూ, బత్తాయి తొళ్ళూ, మట్టిముద్దలూ కలిసి, చిరిగి చిరిగి నేలకు కరుచుకునివున్న రంగురంగుల ఏలూరు తివాచీ ముక్కలవలె అణిగివున్నాయి.

అప్పుడు మా పెట్టెలోకి చీమ కూడా దూరటానికి సందులేదనుకున్నాం అయినా రెండు చేతులు పోయిన ఒక ముసలి తాతా, రెండు కళ్ళూలేని ఒక నడివయసు పురుషుడూ, అతనిని నడిపించుతున్న అతని కుంటి కాలి భార్యా మా అదృష్టాన్ని పొగడుతూ మా మధ్యకు వచ్చారు

''నిజమే మేము అదృష్టవంతులం ఈ దేశాన్ని ఎంతో చీకటి ఆవరించినా, మేము విద్యుద్దీపాల వెలుతురులో ప్రయాణం చేస్తున్నాం'' అని అనుకున్నాం ఇంతలోనే ఓ ముగ్గురు యువకులు, ప్యాంట్లు, స్లాకులు, కళ్ళజోళ్ళు ధరించి పాతిక సంవత్సరాల ప్రాయంలోవున్న ఆముగ్గురు యువకులు, ఎక్కడినుండో అక్కడ వూడిపడ్డారు వారిలో ఒకరి చేతిలో, తళతళలాడుతున్న మూడు క్రొత్త గుడ్డ ముక్కలు వున్నాయి అతను మా బండి ఎలిక్ట్రిక్ ఇంజన్‌వలె, ప్రారంభించుతూనే విజృంభించాడు

''సార్, సార్, మంచి బట్టల బేరం సార్ అతి చౌకబేరం ఈ ఛాన్సుపోతే మళ్ళీ మీకు ఇది తిరిగిరాదు మాకు లాభం అవసరంలేదు మేము కేవలం మా మిల్లు బట్టలను గురించి ప్రచారం చేయటానికే వచ్చాం మీరు ఎంత తక్కువకు పాడినా ఫర్వాలేదు ఈ మూడు ముక్కలనూ, మీరే బెజవాడ మార్కెట్‌లో మూడు వందల రూపాయలకు కొంటారు ఒకటి బొంబాయి షర్టుముక్క, ఒకటి అహమ్మదాబాదు ప్యాంటుముక్క, ఒకటి అమెరికన్ జాకెట్‌ముక్క ముచ్చటగా మూడు ముక్కలు మూడు వందల రూపాయల ఖరీదు గల ముక్కలు సర్కార్ పాట మూడు రూపాయలు సార్ మూడు వందల రూపాయల ఖరీదు గల మూడు ముక్కలూ మూడు రూపాయలే సార్ ఎవరూ పాడటంలేదా? మంచిది సార్ ఇట్లా అయితే మాకు నష్టం వస్తుంది మీకు లాభం క్రింద, మా కంపెనీ పంపిన మంచి బహూమతులను మీకు యిచ్చి, మా బట్టలను మేమే ఉంచుకుంటాం ప్రచారం కొరకు వందలు, వందలు, నష్టపడలేం సార్''

''నాలుగు రూపాయలు''

''ఐదు రూపాయలు''


''ఆరు రూపాయలు''

''ఏడు రూపాయలు''

''మంచిది సార్ ఏడు రూపాయలు, మూడు వందల విలువ గల బ్రహ్మాండమైన మూడు ముక్కలు కేవలం ఏడు రూపాయలు – ఏడు రూపాయలు ఇంకా ఎవరైనా అదృష్టవంతులు ఇక్కడ వుంటే ముందుకు రండి సార్''

''బాబూ, ఒకసారి యిట్లా రా'' అని నేను అతనిని పిలిచి, ''మమ్ములను కొంచెం ప్రశాంతంగా

బంగారు తళుకులలో రంగుల కల



ఆప్కోవారి ధర్మవరం సిల్కుల కళ

ధర్మవరం సిల్కు చీరలు. ఆంధ్రప్రదేశ్
అందించే ప్రసిద్ధ శుద్ధ సిల్కు కల్యాణవస్త్రాలు.
సొగసైన అంచులు, మనోహరమైన జరీ జిలుగులు.
సాంప్రదాయ వధువుకు సరిచక్కని వలువలు.

చేనేతలను ప్రోత్సహించండి
ఆప్కో
చేనేతలు కొనండి

ఆప్కో
చేనేతలు

kiron/apco/833p

ప్రయాణం చేయనిస్తారా ?'' అని అడిగాను.

''నిశ్చింతగా ప్రయాణం చేయండి సార్. కాలు మీద కాలు వేసుకొని కూర్చోండి సార్ పేపరు చదువుకోండి మిమ్మలను పలకరిస్తే ఒట్టు ''

''మంచిదే నాయనా. కాని, నీ కేకల ధ్వని డీజల్ ఇంజన్ ధ్వనికి మించిపోతే ఎట్లా చెప్పు. ఈ పరిస్థితులలో మేము యీ బండిలో ప్రశాంతంగా ఎలా ప్రయాణం చేయగలం చెప్పు ''

''సార్, సార్, మేమూ ప్రయాణీకులమే సార్ ''

''కాదు మీరు వ్యాపారస్తులు ''

''సార్, మీరు ఎంతో చదువుకున్నవారు మీకు నేను చెప్పదగినవాడిని కాదు కాని, సార్, మన మంతా ప్రయాణీకులమే వ్యాపారస్తులూ, వ్యవసాయదారులూ, ఆఫీసర్లూ, కూలీలూ, మంత్రులూ, తంత్రగాళ్ళూ, సార్, అందరూ ప్రయాణీకులే మనమందరం యీ బండినుంచి, ఎక్కడో ఒకచోట, దిగిపోతాం సార్ ''

''నిజమేనయ్యా ! కాని మేము యీ బండిలో వున్నంతకాలం మమ్మలను ప్రశాంతంగా ప్రయాణం చేయనివ్వండి ''

''మీరు ప్రశాంతంగానే వుండండి సార్ మీరు పెద్దవారు చదువుకున్నవారు ఇటువంటి చిల్లర విషయాలలో మీరు జోక్యం పెట్టుకోకూడదు సార్ సార్, మమ్మలను కూడ మీరు బ్రతకనివ్వాలి నేను ఇంటర్ తప్పాను ఉద్యోగం లేదు ఈ బట్టలను అమ్మటం తప్ప మరొక పని చేయలేను చూడండి, సార్ ! ఆ ముసలాయన వేరుశనగకాయలు అమ్ముకుంటున్నాడు ఈ కుర్రాడు సిగరెట్లు అమ్ముతున్నాడు ఆ కాకీనిక్కరు ఆయన చీనీ బత్తాయిలు అమ్ముకుంటున్నాడు వాళ్ళను బ్రతకనిచ్చినట్లే, నన్నూ బ్రతకనివ్వండి సార్ ''

''బాగా చెప్పావు బాబూ కాని నువ్వింత గోల చేయకూడదు,

''అట్లా అనకండి సార్ వాళ్ళ బేరం మన పెట్టెను మురికికూపం చేస్తుంది నా వ్యాపారం, మీలాగా పేపర్లు చదవటం చేతగానివారికి, చక్కని కాలక్షేపాన్ని కలుగజేస్తుంది ''

''నువ్వు మంచి గడుసు పిల్లవాడి లాగున్నావయ్యా ! ఈ విధంగా కేకలు వేసి నన్ను చదువుకోకుండా చెయటానికి నీకు హక్కు వుందంటావా ?''

''సార్, సార్, మనకు స్వతంత్రం వచ్చి ముప్పైఐదు ఏళ్ళయిందని మా మాస్టారు చెప్పారు అయినా ఇంకా మనవారిలో నూటికి డెబ్బైమందిని, చదువురాని వాళ్ళుగా వుంచటానికి, మనకు హక్కు వుందంటారా ? ఈ చదువురాని వాళ్ళకు కనీసం కాలక్షేప కార్యక్రమం ఏర్పాటు చేసే హక్కు, నాకు వుంది సార్ ''

''ఓహో ! బ్రంహ్మాండంగా వాదించుతున్నావు బాబూ ! నువ్వు, ఇంటర్, బి ఎ లు ప్యాసై, ప్లీడరు కోర్సు చదువ వలసినవాడివి సరేగాని బాబూ, నా ముక్కుకు ముప్పు వాటిల్లినచోట నీ స్వేచ్ఛకు హద్దు ఏర్పడుతుందని ఒక సామెత వుంది అట్లాగే నీ స్వాతంత్ర్యం, ప్రశాంతంగా ప్రయాణం చేయటానికి నాకు గల హక్కును హరించకూడదు ''

చేపల చెరువు

''ఈ వాదన యిక్కడ చెల్లదు సార్ ఈ రైలులో మీకు పేపరు చదువుకునే హక్కు వుంది పేపరు చదవలేని వాళ్ళకు వేరుశనగ కాయలు తినే హక్కువుంది అమ్మలక్కలూ అరుస్తూ, మూతులు ముడుస్తూ, చేతులను ఊపుతూ మాట్లాడే హక్కు వుంది పోట్లాడే హక్కు కూడా వుంది మాకు బట్టలను వేలం వేసి అమ్ముకునే హక్కు వుంది సార్, ఇది సంపూర్ణ స్వతంత్ర భారతదేశం సార్ సార్. ఇక నాతో మాట్లాడరా సార్ మంచిది సార్ నా బేరం నేను చేసుకుంటాను అయ్యలారా ! అమ్మలారా ! అదృష్టవంతులారా! నేను మార్కులను అమ్మే గుమాస్తాను కాదు, డిగ్రీలను అమ్మే ప్రొఫెసర్ను కాదు, సంతకాలను అమ్మే ఆఫీసర్ను కాదు, మంచాలను అమ్మే గవర్నమెంట్ డాక్టర్ను కాదు, కాగితాలమీద వంతెనలు కట్టే ఇంజనీర్నుకాదు, ఓట్లను అమ్మే యం ఎల్ ఏ ను కాదు, సీట్లను అమ్మే కాలేజి కమిటీ కార్యదర్శిని కాదు, కాంట్రాక్టులను అమ్మే మంత్రినికాదు, రైల్వేబెర్తులను బ్లాక్‌లో అమ్మే టి టి ఐ నికాదు, ఈబూదిని అమ్మే బాబాను కాదు అదృష్టవంతులారా గమనించండి ! నేను కేవలం చదువుకున్న నిరుద్యోగిని మా మిల్లు బట్టలకు ప్రచారనిమిత్తం మీకు చౌకగా, అతి చౌకగా, కారుచౌకగా, విక్రయించటానికి వచ్చిన కాన్వాసరును మాత్రమే చూడండి ! ఆలోచించండి ! త్వరపడండి ! రైలు పరిగెత్తుతూ వుంది ఆలసించితే ఆశాభంగం అవుతుంది ! త్వరపడండి ! మూడువందల రూపాయల విలువగల మూడు బంగారం ముక్కలు ఏడు రూపాయలు మాత్రం, ఇంకా ఎవరూ పాడరా ? అయితే ఈ పాటదారునికి మా కంపెనీ బహుమానం ఇస్తుంది ఇదిగో మా కంపెనీ బహుమతి! ఫారిన్ సేఫ్టీ రేజర్ బ్లేడ్ ! ఒక ఫారిన్ సేఫ్టీ రేజర్ బ్లేడ్ ! ''

నన్ను ఎవరూబలపర్చలేదు నేను ఓడిపోయాను అతను వేలంపాట సాగిస్తూనే వున్నాడు అదే ముక్కలను మళ్ళీ, మళ్ళీ, వేలంవేసాడు మా బండిది ఎల్రిక్ట్రిక్ ఇంజన్ కాబట్టి, అది ఒకస్టేషన్ నుండి మరొక స్టేషన్‌కు ఐదు నిమిషాలలో పరుగెత్తి, ప్రతి స్టేషన్‌లోను, పదినిమిషాలనుండి అరగంట వరకూ నిద్రపోతూంది ఈ విధంగా ఎంతసేపు నిద్రించటానికైనా ఈ రైలు బండికి సంపూర్ణ స్వాతంత్ర్యం వుంది

ఆ అబ్బాయి ఆ సరుకును వేలంవేస్తూనే వున్నాడు పాడినవారికి కంపెనీ బహుమతుల క్రింద ఒక బాల్‌పాయింటు పెన్నునూ, ఒక సిరా పెన్నునూ, ఒక దువ్వెననూ, ఒక అద్దాన్నీ ఒక సబ్బునూ, ఈ విధంగా దాదాపు పదిహేను రూపాయల విలువగల బహుమతులను పంచిపెట్టాడు తరువాత పాట అందుకుంది

''తొమ్మిది రూపాయలు''

''ఇరవైరెండు రూపాయలు''

''ఏభైమూడు రూపాయలు''

మా బండి కరవది స్టేషన్‌ను దాటింది

''డెబ్బైఏడు రూపాయలు''

''డెబ్బైఏడు రూపాయలు''

''మూడు వందల రూపాయల సరుకు ఒక వంద కంటె తక్కువకు పోతూవుంది సార్ ! ఒకటోసారి ! రెండోసారి ! మూడోసారి !''

ఆ ముక్కల మూట సామాన్ల చెక్కమీద కూర్చున్న ఒకని ఒడిలోకి దూసుకునిపోయింది అతను బిత్తరపోయాడు

''నీ పెన్ను నువ్వు తీసుకో నా దగ్గర అంత డబ్బు లేదు నాతోడు ! నీతోడు ! మా అమ్మతోడు! తిరుపతి వెంకటేశ్వరుని తోడు !''

తరువాత కొంత తర్జన భర్జన జరిగింది సామాన్ల చెక్కమీద కూర్చున్న ప్రయాణీకుడు చివరకు ముప్పైఏడు రూపాయలను యిచ్చాడు వెంటనే ఆ ముగ్గురు కళ్ళజోళ్ళ యువకులూ, అతని నుండి ఆ గుడ్డముక్కలను లాక్కొని, మిగతా డబ్బును కట్టి ఆ ముక్కలను తీసుకోమన్నారు

మా పెట్టె అంతా నిశ్శబ్దం ఆ పాటదారు ముఖాన నెత్తురుచుక్క లేదు బండి ఒంగోలును సమీపిస్తూవుంది ఆ ముక్కలను వేలం వేసిన యువకుని పిలిచాను ఆ పాటదారుని కనికరించమని అతనికి సూచించాను

''మీ మాటను కాదంటానా సార్ ? మీరు పెద్దవారు, చదువుకున్నవారు ఈ పది రూపాయలను అతనికి యివ్వండి సార్ మా తాతలు, తండ్రులు, ఏడు తరాలకు కాదుగదా, మూడు తరాలకు సరిపడాకూడ సంపాదించలేదు మాకూ యీ రోజు గడిస్తే చాలు రేపటి సంగతి రేపు ఆలోచించుకుంటాం బండి ఆగుతూ వుంది సార్ ''

ఆ ముగ్గురు కుర్రాళ్ళూ బండి దిగిపోతున్నారు వాళ్ళ నాయకుడిని మళ్ళీ పిలిచాను ఈసారి అతను ప్లాట్‌ఫాంమీద నా కిటికీ దగ్గర నిలబడ్డాడు

''రైలు పెట్టెల్లో ఇటువంటి పనులు ఎంత వరకు న్యాయం బాబూ ?''

''మాస్టారూ, మీరు చేపలను తింటారా ?''

''ఇదేం ప్రశ్న నాయనా ? మోకాలులో తలకాయన్నట్లు, నీ వ్యాపారానికీ, నా ఆహారానికీ, సంబంధం ఏమిటి ?''

''సార్, నా ప్రశ్న అసందర్భంగానే వుంది ఐనా, నన్ను క్షమించి, మీరు సమాధానం చెప్పాలి ''

''నేను చేపలను తింటాను ''

''అవి ఎక్కడ దొరుకుతాయి సార్ ?

''సముద్రాలలోనూ, చెరువులలోనూ ''

''మీరు సరిగ్గా చెప్పారు సార్ మేము సముద్రాలలో చేపలు పట్టలేని కుర్రవాళ్ళం అందుకే యిక్కడ చేపలు పట టానికి వచ్చాం సార్ ''


''బాబూ, ఇది రైలుపెట్టె ''


''ఔను సార్ కాని ఇదే మా చేపల చెరువు ''

''మంచి ఎరగల గాలాన్నే విసిరావు ''

''కాని, ఈరోజున మా అదృష్టం బాగాలేదు సార్ ఎన్నో బొచ్చెలు గల చెరువులో ఒక పక్కె దొరికింది అయినా ఫర్వాలేదు సార్ రేపు మా అదృష్టం పండవచ్చును సార్ బండి కదులుతూ వుంది మళ్ళీ కలుద్దాం నమస్కారం, మాస్టారూ, నమస్కారం '' ★

సున్నితమైన రతి చర్మసౌందర్యాన్ని మరింత సున్నితంగా తీర్చిదిద్దేది లక్స్





ఉర్విళ్ళూరింపజేసే రతి అందానికి కారణం ఆమె మెచ్చే, ఆమెకు నచ్చే లక్స్.
లక్స్ ఆమె చర్మ సౌందర్యాన్ని అందంగా, అపురూపంగా తీర్చిదిద్దుతుంది,

"నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, మనోహరంగా రూపొందించుకునేందుకు నేను వాడేది లక్స్"

అంటుంది రతి.

Rati Agnihotri

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్— సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

HTB-HLL-5760

నాకు ఆటలంటే ఎంతో యిష్టం. ఆటలాడితే చెడిపోతారని మా మామ్మగారనేవారు. ఆటలు కూడూ గుడ్డా పెట్టవని మా తాతగారనేవారు. అందువల్ల ఏ ఆటలజోలికీ పోకుండా కష్టపడి చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించుకుని ఇప్పుడు సుఖంగా జీవిస్తున్నాను. నాతోపాటు చదువుకున్న వాళ్ళలో ఆటలపేరు చెప్పి చదువులను అశ్రద్ధ చేసినవారంతా ఇప్పుడు జీవితంలో కష్టాలుపడుతూ పశ్చాత్తాపం కూడా పడుతున్నారు.

నాకు మాత్రం ఆటలంటే మోజులేదు. పేపరురాగానే చూసేది స్పోర్ట్సు కాలమ్. ఊళ్ళో ఆటల పోటీలు జరుగుతూంటే సినిమాల గురించి కూడా పట్టించుకోను. రేడియోలో కామెంటరీ వస్తూంటే పాటలు వినే ప్రసక్తేలేదు. వీటన్నిటికీ మించి మా అబ్బాయిని గొప్ప ఆటగాణ్ణి చేయాలన్నది నా కోరిక. సుఖంగా జీవితం గడిచిపోతున్నప్పుడు నాలాంటి తలిదండ్రులైనా పిల్లల్ని ఆటలకు ప్రోత్సహించకపోతే దేశంలో క్రీడలెలా అభివృద్ధి చెందుతాయి?

పెద్ద పెద్ద ఆటగాళ్ళు తమ పిల్లలకు అయిదవ ఏట నుంచే శిక్షణ ఇస్తారని విన్నాను. మా వాడికీ అలాగే చేయాలనుకున్నాను. అయితే వాడికి గోళీలు, బొంగరాలు తప్ప మరో ఆటమీద ఆసక్తి ఉండడం లేదు. నాకెంతో అభిమానమైన ఆటలు క్రికెట్, టెన్నిస్, హాకీ ఈ మూడింట్లో ఏదో ఒకదాంట్లో వాణ్ణి గొప్పవాణ్ణి చేయాలని నా ఆశ.

''మరి ఫుట్‌బాల్?'' అనడిగింది నా శ్రీమతి.

''ఫుట్‌బాలయితే మన దేశంలో నేర్చుకుంటే లాభంలేదు. అంతర్జాతీయంగా పేరు సంపాదించాలంటే మన దేశంలో ఈ మూడు ఆటలే శరణ్యం—'' అన్నాను.

ఈ మూడింట్లో ఏ ఆట నేర్పిద్దామా అనుకుంటూండగా ఒకరోజు మావాడే వచ్చి— ''నాన్నా— నాకో హాకీస్టిక్ కొనరూ?'' అనడిగాడు.


గోళీలు, బొంగరాల దశ నుంచి హాకీస్టిక్ అడిగే స్థాయికి వీడప్పుడే ఎలా ఎదిగిపోయాడా అని నేనాశ్చర్యపోయాను.

అసలు విషయమేమిటంటే మా వాడు చదివేది ఇంగ్లీషు మీడియం స్కూలు. అందులో ఓ పీరియడ్ గేమ్సు నేర్పుతారట. అందర్నీ హాకీస్టిక్స్ కొని తెచ్చుకోమన్నారట. వెంటనే పద్దెనిమిది రూపాయలు పెట్టి పరమానందంతో ఓ హాకీస్టిక్ కొన్నాను. తానడిగింది అంత తేలికగా కొన్నందుకు వాడు పొందిన ఆనందమింతా అంతాకాదు.

ప్రతి శుక్రవారం వాడికి గేమ్సు పీరియడ్ ఉంటుంది. హాకీస్టిక్ కొన్నాక మొదటి శుక్రవారం నాడు అనుకోకుండా బంధువులు రావడంతో మా వాడు స్కూలుకు వెళ్ళలేదు. ఆ తర్వాతి శుక్రవారం వాడికి విరేచనాలు. మూడో శుక్రవారం నాడు హాకీస్టిక్ మరచి స్కూలుకు వెళ్ళాడు. నాలుగో శుక్రవారం స్టిక్ తీసుకు వెళ్ళాడు కానీ గేమ్సు టీచరు సెలవుట.

హాకీస్టిక్ కొని నెల రోజులు గడిచింది. దాన్ని వాడుపయోగించడం లేదని నాకు చాలా కోపంగా ఉంది. వాణ్ణి తిట్టిపోశాను. ఏమనుకున్నాడో అది పట్టుకుని బయటకు పోయాడు. వాడు ఎవరితో ఎలా హాకీ ఆడుతున్నాడో చూడాలని కాసేపుండి నేనూ బయల్దేరాను. వాడు హాకీస్టిక్‌ని పక్కన పెట్టి స్నేహితుడితో గోళీలాడుతున్నాడు. అక్కడి కక్కడే వాణ్ణి మళ్ళీ తిట్టాను.

అయిదో శుక్రవారం వాడు హాకీస్టిక్ స్కూలుకు తీసుకు వెళ్ళాడు. గేమ్సు టీచరూ



వచ్చాడు. అయితే మావాడు హాకీ ఆడలేదుట. వాడి క్లాసులో రాము అని మరో కుర్రవాడున్నాడు. వాడికి ఆట బాగా వచ్చునట. వాడు స్టిక్ మర్చిపోయి వచ్చాడుట. తనకు మా వాడి స్టిక్ ఇస్తే— రోజూ మా వాడికి ఇంటర్వల్‌లో హాకీ నేర్పుతానన్నాడుట. అందుకని మావాడు తన స్టిక్ వాడికిచ్చాడు.

హాకీస్టిక్ వాడని పక్షంలో అది అవతల పారేస్తానని చెప్పాను.

ఇది వినగానే మావాడు పొరుగింటికి వెళ్ళిపోయాడు స్టిక్‌తీసుకుని. కాసేపాగి వాళ్ళేం చేస్తున్నారో చూద్దానికి వెళ్ళాను. అక్కడ జరుగుతున్నది చూస్తూంటే నాకు మతిపోయినట్లయింది. పొరుగింటి కుర్రాడూ మావాడు షటిల్‌కాక్ ఆడుతున్నారు. ఆ అబ్బాయికి బాడ్మింటన్ బ్యాట్ ఉంది. మావాడు హాకీస్టిక్‌తో ఆడుతున్నాడు.

''నాన్నా! దీంతో కాక్‌ని కొట్టడం కష్టం. అయినా నేనే లీడింగులో ఉన్నాను—'' అన్నాడు మావాడు. అది నిజమే! మావాడు షటిల్‌కాక్‌ని హాకీస్టిక్‌తో గురితప్పకుండా గాలిలోకి కొడుతున్నాడు.

వాడింటికి తిరిగొచ్చేక — ''హాకీస్టిక్‌తో బాడ్మింటన్ ఆడతావా—'' అని వాడితో దెబ్బలాడాను.

''ఏం చేసేది నాన్నా— వాడిదగ్గర హాకీస్టిక్ లేదు—'' అన్నాడు వాడు.

''పోనీ — వాడే వాడి బ్యాట్‌తో హాకీ ఆడొచ్చుగా!'' అన్నాను.

''మరి నాదగ్గర బాల్‌లేదు. వాడిదగ్గర కాక్ ఉంది—' అన్నాడు వాడు.

ఆ తర్వాత వాడు హాకీస్టిక్‌ని రకరకాల పనులకుపయోగించాడు.

మావాడికి హేంగర్‌స్టాండు అందదు. తన బట్టల్ని తనే స్వయంగా హేంగర్‌కి తగిలించగల్గుతున్నాడు హాకీస్టిక్ సాయంతో. ఆ విషయం గర్వంగా చెప్పుకున్నాడు. ఓసారి హాకీస్టిక్ చివర పెద్ద బ్రష్‌కట్టి —వో స్టూలు వేసుకుని— ఇంటి బూజులన్నీ దులిపాడు. మరోసారి ఎలుకను చంపడానికుపయోగించాడు.

ఆటల్లో కూడా వాడికి హాకీస్టిక్ బాగానే ఉపయోగపడుతోంది. ఇద్దరు పిల్లలు హాకీస్టిక్స్‌ను లైనుగాపెట్టి చెడుగుడు ఆడారు. చూపుడు వేలిమీద స్టిక్‌ను బాలన్సు చేయడంకూడా మావాడికి బాగా వచ్చేసింది. మరోసారి అటూ ఇటూ చెరో హాకీ స్టిక్కుపాతి దానికేదో గుడ్డకట్టి — చేతుల్నే రాకెట్సులా ఉపయోగిస్తూ టెన్నిస్ కూడా ఆడారు.

ఇవి కాకుండా మావాడు కొత్త కొత్త ఆటల్ని పెట్టాడు. హాకీ, స్టిక్కుమా, గోళీలమా కలిపి గోల్ఫ్ ఆడుతున్నాడు. అసలు గోల్ఫ్ గురించి ఎలా తెలిసిందిరా అంటే— ''హాకీ స్టిక్ నుపయోగించడం కోసం ఇవన్నీ కనిపెడుతున్నాను—'' అన్నాడు వాడు.

మావాడు హాకీ ఆడుతూండగా చూడాలన్న కోరిక నాలో బలపడుతోంది కానీ అది తీరేదారి కనబడ్డంలేదు. శ్రీమతి ఏదైనా దారి చూపిస్తుందనుకుంటే— ''వాడింకా చిన్నపిల్లాడు. వాడికెలా తోస్తే అలా చెయ్యనివ్వండి—'' అని తేల్చిపారేసింది.


అరటిచెట్టు, కొబ్బరిచెట్టు, ఏనుగు— వగైరాలకు గల ప్రయోజనాల గురించి కాంపోజిషన్ రాయమన్నట్లు ఇప్పుడు హాకీ స్టిక్ గురించి కూడా రాయమనవచ్చునని నాకు తోచింది. ఇదే టీచరుగా పనిచేస్తున్న నా స్నేహితునితో అంటే అతను జోక్ అనుకుని నవ్వాడు.

హాకీ స్టిక్ కారణంగా శ్రీమతికీ ఇబ్బందులు రాకపోలేదు.

మంచం కింద మావాడి బొమ్మలు, ఆట వస్తువులు ఉండే ట్రంకుపెట్టె ఉంది. ఇదివరలో అయితే వాడు తల్లి సాయం లేనిదే ఆ ట్రంకు పెట్టెని లాగలేక పోయేవాడు. ఇప్పుడు హాకీ స్టిక్‌ని ట్రంకుపెట్టె కొక్కానికి తగిలించి పెట్టెని బయటకు లాగడంతో వచ్చేస్తోంది. వాడిక్కావలసిన బొమ్మలు, ఆట వస్తువులు తీసేసుకుంటున్నాడు.

ఒకరోజు వాడు దుకాణం ఆట ఆడుతూ హాకీ స్టిక్‌ను గోడకు కొట్టిన రెండు మేకులమీద ఉంచి తను నిమ్మకాయ డిప్పలతో చేసిన తక్కెడని తగిలించాడు.

ఆ రోజు శ్రీమతికి ఎందుకో కోపం వచ్చి హాకీ స్టిక్‌తోనే వాడిని రెండు వేసింది. అందుకని వాడికి హాకీ స్టిక్ అంటే భయం వేసిందో ఏమో—



ఆ సాయంత్రం వాళ్ళమ్మ ఊలు చిక్కుపడితే తనే చిక్కుతీసి హాకీ స్టిక్‌కి కట్టి— "ఈ ఊలును డిస్టర్బ్ చెయొద్దు కొంతకాలం నాకు హాకీ స్టిక్ లేకపోయినా ఫరవాలేదులే!" అన్నాడు

అది వాడి సంకల్పబలమో ఏమోకానీ శ్రీమతికి మళ్ళీ ఊలువాడే మూడ్ రాలేదు పద్దెనిమిది రూపాయలు పెట్టి నేను కొన్న హాకీ స్టిక్ ఆ విధంగా ఊలు కట్టడానికి వాడబడే గూట్లోకి వెళ్ళిపోయింది

మావాణ్ణి ఆటగాణ్ణి చేయాల్న ఆశ వదులుకొన్నాను

అయితే మావాడూరుకోలేదు ఊళ్ళో ఎక్కడ చూసినా క్రికెట్ ఆడుతున్నారుట వాడికి క్రికెట్ బ్యాటు కావాలిట

"హాకీస్టిక్ ఉందికదా— అది పట్టుకుని వెళ్ళి క్రికెట్ ఆడుకో!" అన్నాను

"దానికి ఊలుంది మరి!" అన్నాడు వాడు

క్రికెట్ బ్యాటు కొనాలా, ఆ ఊలు తీసి అవతల పారేయాలా అని ఆలోచిస్తున్నాను నేను శ్రీమతి ఖచ్చితంగా చెప్పేసింది — ఆ ఊలు నేమీ చేయడానికి వీల్లేదని!

ఆ హాకీస్టిక్‌లో విశేషమేమిటో గానీ దానికి చుట్టబడ్డ ఊలుకూడా దానికి లాగే ప్రయోజనం లేకుండా ఉండిపోయింది

నేను మా వాడికి వెంటనే క్రికెట్ బ్యాట్ కొనలేదు. కొన్నాళ్ళు క్రికెట్ ఆడి చూపించమన్నాను అందుకు వాడు సంతోషంగా అంగీకరించాడు

వారంరోజులు వాడిని శ్రద్ధగా గమనించాను

మా వాడిలో మంచి క్రికెట్ టాలెంట్ ఉంది బ్యాటింగు చాలా బాగా చేస్తున్నాడు అక్కడున్న అందరికంటె వాడే బాగా ఆడుతున్నాడు

"అంకుల్ — మీ వాడికి బ్యాటు కొనండి మంచి బ్యాట్స్‌మన్ అవుతాడు—" అంటూ వాడి ఫ్రెండ్సు కొందరు నాకు సిఫార్సు చేశారు

స్వంత బ్యాటుతో అయితే ఆట బాగా వస్తుందిట .

నేను సంతృప్తిపడి వో శుభ ముహూర్తాన క్రికెట్ బ్యాట్ కొన్నాను

"వారంరోజులు బాగా ప్రాక్టీసు చెయ్యి వోరోజు అమ్మా నేనూ వచ్చి నీ బ్యాటింగు చూస్తాం!" అన్నాను మావాడు చాలా బుద్ధిగా తలూపాడు

అన్నప్రకారం వారంరోజుల తర్వాత నేనూ శ్రీమతీ కలిసి మావాడి ఆటచూడ్డానికి వాళ్ళాడుకునే స్థలానికి వెళ్ళాం అక్కడి దృశ్యం చూసి నేను ప్రాన్పడిపోయాను

శ్రీమతి మాత్రం నవ్వుతూ — "ఇన్నాళ్ళకు మీ కోరిక తీరిందండీ — క్రికెట్ బ్యాట్‌తోనయితేనేం — అబ్బాయి హాకీ ఆడుతున్నాడు" అంది. ★

వసుంధర





"చట్టానికి వేయికళ్లు"లో కఠినతరమైన క్రమశిక్షణ

కానూరి రంజిత్‌కుమార్ నిర్మించే "చట్టానికి వేయికళ్ళు" చిత్రం కోసం డైరెక్టర్ విజయనిర్మల ఆ రోజు ఒక మాస్క్ షాట్‌ను ప్రతాప్, ఆనంద్ పాత్రలను నిర్వహించే కృష్ణమీద చిత్రీకరిస్తున్నారు.

ప్రతాప్ ఆగ్రహంతో "బాహాటంగా పది మందిలో ఆడి, పాడి– పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెడ్డ పేరు తేవడంలో ఏమిటి నీ ఉద్దేశ్యం ?" అన్నాడు.

"సర్... అక్కడ చాలా మంది ఆడుతున్నారు; పాడుతున్నారు... అక్కడికి నేనొక మామూలు మనిషిగా వెళ్ళాను... సార్, అప్పుడు నేను డ్యూటీలో లేను. యూనిఫారమ్ కూడా వేసుకోలేదు." సవినయంగా సంజాయిషీ చెప్పుకున్నాడు ఆనంద్.

"ఓహో ! డ్యూటీలో లేకపోతే, యూనిఫామ్ వేసుకోక పోతే — నువ్వు ఏ పని చేయటానికైనా సిద్ధమేనన్నమాట ?... గతరాత్రి నువ్వు అందరితో కలిసి ఆడావు, పాడావు. వాళ్ళల్లో దుర్మార్గులు, గౌరవస్థులు ఉండే ఉంటే, వాళ్ళ దృష్టిలో నీ ఇమేజ్ ఏమవుతుంది ? మర్యాదస్థులు నీ గురించి ఏమనుకుంటారు ? మిస్టర్ ఆనందకుమార్! పోలీసాఫీసర్ యూనిఫామ్‌ను శరీరానికే కాదు; మనసుకు కూడా ధరిస్తాడు. అందుకే అతను ఎప్పుడూ డ్యూటీలో ఉంటాడు. డోన్ట్ బికమ్ ఎ సోషల్ స్నేర్.. బీ ఎ పోలీసాఫీసర్."

"అయామ్ సారీ, సార్ ! పోలీసాఫీసర్ల క్రమశిక్షణ గురించి కొన్ని రూల్సు ఉన్న మాట నిజమే. కానీ, విశ్రాంతి సమయంలో కూడా ఆనందంగా గడపటానికి వీల్లేదని మీరనుకుంటే, వెంటనే ఆ రూల్స్ మార్చించడం అవసరం."

"బిహేవ్ యువర్ సెల్ఫ్, మిస్టర్ ఆనంద కుమార్ ! నువ్వు సాధారణ వ్యక్తివి కావు. క్రమశిక్షణలో ఉంటూ అంచెలంచెలుగా గొప్పవాడివి కావాలి. నీదంటూ ఒక ఇమేజ్ ఏర్పరచుకోవాలి. ఆ ఇమేజ్ ప్రభుత్వం ఇచ్చే యూనిఫామ్ వేసుకున్నందు వల్లరాదు. ప్రతి ఆఫీసర్ ధైర్య సాహసాలతో, దేశభక్తితో, త్యాగంతో నిరంతరం కృషి చేస్తూ, తనదంటూ ఒక ఇమేజ్ ఏర్పరచుకోవాలి... ప్రభుత్వం మారినా — మనం పట్టించుకోనవసరం లేదు. రాముడో, రావణుడో — ఏ నాయకుడైనా మనకు ఒక్కటే. మనకు కావలసింది ప్రజలు — వారి శ్రేయస్సు. ఎగిరే జెండా ఏదైనా గాలి ఎటువైపు వీచినా — ఆ జెండా సవ్యంగా ఎగిరేలా చూడ్డమే మన కర్తవ్యం, మన బాధ్యత."

"బ్రదర్ ! ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యు ..." అంటూ ఆనంద్ సగర్వంగా నిష్క్రమించాడు.

చెత్తనుంచి డబ్బు !

నేడు 100 చిత్రాలు తయారైతే 80 ఫ్లాప్ అవుతున్నాయి. మిగిలిన 20 చిత్రాలలో 10కి పెట్టుబడి సొమ్ము తిరిగి వస్తే, 8 చిత్రాలకు కొంత ఓవర్ ఫ్లో రావచ్చు. పోతే– రెండే రెండు చిత్రాలు హిట్లు. ఇలాంటి పరిస్థితిలో చిత్రాలు తీయడమా, మానడమా? తీస్తే, ఒక చిన్న ప్రయోగం లాంటిది ఎందుకు చేయకూడదు? చేస్తే ఎలా? తక్కువ బడ్జెట్‌లో...మరి, లాభదాయకంగా ఉంటుందా? ఈ విషయమై బొంబాయిలోని బ్యాబా ఫిలిమ్స్ ఎక్స్ ఛేంజ్ అధినేత లక్ష్మణ్ బ్యాబా బుర్ర వేడెక్కేలా ఆలోచించాడు. చివరికి ఆయనెలా చెత్తనుంచి బాగా డబ్బు చేసుకున్నాడో ఆయనే వివరించాడిలా: "ఎందుకైనా మంచిదని పాత చిత్రంతో ఓ చిన్న ప్రయోగం చేయాలనిపించింది. కిశోర్‌కుమార్ ఎన్నడో నటించిన 'హాఫ్ టికెట్' అనే (నలుపు–తెలుపు) చిత్రానికి నేను నెగెటివ్ హోల్డర్‌ను. యావత్ప్రపంచ హక్కులు కూడా నావే. నా గోడౌన్‌లో L మూల మూలుగుతూన్న ఆ చిత్రం నెగెటివ్‌ను ఒక శుభదినాన బయటకు తీశాను.దుమ్ముదులిపి, క్రొత్త ప్రింట్‌ను తీయించాను. అందుకయిన ఖర్చు రూ.8,500లు. బొంబాయి 'మెట్రో' థియేటర్‌లో 'మేట్నీ షో'లుగా ఆడించాను. నాతోపాటు నా మిత్రులందరికీ ఆశ్చర్యం కలిగించేలా ఆరు వారాలకు నాకు వాటా 32వేలు వచ్చింది. అదే ప్రింట్‌ను బొంబాయి చుట్టుపక్కలకూడా ఆడించాను. పునే లోని శ్రీనాథ్ థియేటర్ మూలంగా నాకు రూ.6,700వచ్చింది. అదే ఊర్లో 'సోనా మార్గ్' థియేటర్‌లో ఉదయపు ఆటలుగా 5 వారాలకు 10 వేల రూపాయలు నాకు ముట్టింది. ఆతర్వాత ఆ చిత్రాన్ని నాలుగు ప్రింట్లు తీయించాను. ఇప్పటి వరకు నాకు ఆ చిత్రంమీద రాబడి రెండు లక్షలు దాటింది. ఒకప్పుడు గోడౌన్‌లో పడి మూలుగుతూన్న ఆ నెగెటివ్ నుంచి నాకింకా ఆదాయం వస్తూనే ఉంది."



'కిరాయికోటిగాడు'లో కృష్ణ

'ముగ్గురు మొనగాళ్లు'లో శోభన్‌బాబు, విజయలలిత



విశేషాలు

-జి. వి. జి.



'ఆంధ్రకేసరి'లో విజయచందర్

"కిరాయి కోటిగాడు"లో చావు ఖరీదు

కోటిగాడు (క్రిష్ణ) హఠాత్తుగా రావడం చూసి, ఆదిశేషయ్య (రావుగోపాలరావు), గరుడాచలం (అల్లురామలింగయ్య) తెల్లబోయారు.

"నేనెందుకొచ్చానా—అని అనుకుంటున్నారా? మీతో ఓ మహత్తరమైన విషయం చెప్పాలని వచ్చాను!" అన్నాడు కోటిగాడు.

"చెప్పేయ్, బాబూ!" అన్నాడు ఆదిశేషయ్య తాపీగా.

"ఇయ్యాల మిమ్మలిద్దర్నీ సంపేయాలనుకుంటున్నాను."

"ఇదేంట్రా — ఫుల్‌గా నాటుగాని కొట్టేసి వచ్చావేంటి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నావ్?" అన్న ఆదిశేషయ్య నవ్వుతో శ్రుతి కలిపి, "కొశ్చినే వుందీ—బెదిరిస్తున్నాడు," అన్నాడు గరుడాచలం.

"బెదిరింపని నా మాట పట్టించుకోకుండా మీరూరుకుంటే, రేపీపాటికి మీ ఇద్దరి శవాలూ ఊర్లో పేరున్న ఏర్లో తేల్తాయ్. అలా జరక్కుండా, గేదె పెయ్యిలా మీరిద్దరూ బతికుండాలంటే పాతిక వేలు నాకిచ్చెయ్యాలి," అన్నాడు కోటిగాడు.

ఆదిశేషయ్య క్వశ్చిన్ మార్క్ ముఖం పెట్టాడు. "మేమెందుకివ్వాలి?"

"మీరు తగలబెట్టించినందుకు పార్వతమ్మగారు ఇల్లు కట్టించాలి. దానికి కనీసం పాతికవేలు అవసరం."

"మాకేంటయ్యా సంబంధం?"

"నోర్మూయ్! నోటికొచ్చినట్టు అబద్ధాలాడితే, నోర్మూసుకుని ఊరుకుంటాననుకున్నావా? ఈ ఊళ్ళో ఏ ఇల్లు బూడిదైనా, ఏ పొలం నుసైనా, ఏ తాళిబొట్టు తెగినా—అందుకు మీరే కారణం. ఆ సంగతి నాకు తెలుసు. మీకుతెలుసు. ఊళ్ళో అందరికీ తెలుసు. మర్యాదగా పాతికవేలిచ్చుకుంటారా, నా చేతిలో చస్తారా?" అంటూ కత్తి తీశాడు.

ఆదిశేషయ్య వణుకుతూ, "ఓరినీ...ఇస్తాంరా, బాబూ! చూస్తూ చూస్తూ చస్తామా?" అన్నాడు. గరుడాచలం ఏడుపుముఖం పెట్టేశాడు.

రాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "కిరాయికోటిగాడు" చిత్రం మార్చి 4న విడుదల. ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నందిగం దేవీప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి ఎన్. రామలింగేశ్వరరావు నిర్మాత.

విశ్వశాంతి పిక్చర్స్ రజతోత్సవ చిత్రం "గూడెంలో ఏం జరిగింది ?"


యు. విశ్వేశ్వరరావు రూపొందించే ప్రతి చిత్రంలోనూ సామాజికాభ్యున్నతికి తోడ్పడే ఎన్నో విశిష్టమైన అంశాలుంటాయి. ఈయన విశ్వశాంతి సంస్థను స్థాపించి 24 ఏళ్ళు పూర్తయ్యాయి. ఈ సంస్థ రజతోత్సవ చిత్రం "గూడెంలో ఏం జరిగింది ?"కి ఫిబ్రవరి 8న తొలి గీతం ధ్వని ముద్రితమైంది. ఈ చిత్రం కూడా సంచలనం కలిగించే ఇతివృత్తం గలది. ఎన్నికల సమయంలో కుహనా రాజకీయ పక్షాలు — అణచివేయబడిన బలహీన వర్గాలను ఏ విధంగా అన్యాయానికి, ఘోర దోపిడీకి గురి చేస్తాయి— అన్నది కథాంశం. కొండవీటి వెంకటకవి సంభాషణలు, ఆయనతోపాటు యు. విశ్వేశ్వరరావు పాటలు రాశారు. టి. చలపతిరావు సంగీతం, మోహనకృష్ణ ఛాయ, ఆర్. హనుమంతరావు కూర్పు, కె. ఎల్. ధర్ శిల్పం, శేషు నృత్యాలు, కె. రాధాకృష్ణ సహకార దర్శకత్వం, భగత్— వెంకటస్వామి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. "మురళీకృష్ణ అనే యువకుడితోపాటు మరి కొందరిని కూడా ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తాను. మా ఇదివరకటి విశ్వశాంతి చిత్రాలలో నటించినవారు కూడా కొందరిందులో నటిస్తారు. మార్చిలో షూటింగ్ ప్రారంభించి, ఒకే షెడ్యూల్‌లో పూర్తి చేస్తాను," అన్నారు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే నిర్మాత యు. విశ్వేశ్వరరావు.

మళ్ళీ నటిస్తున్న అమెరికన్ తొలి మహిళ

★ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రేగాన్ సతీమణి నాన్సీ రేగాన్ "డిఫరెంట్ స్ట్రోక్స్" అనే టి.వి. సీరియల్ కార్యక్రమంలో పాల్గొంటోంది. అంతకుముందు ఈమె చివరిసారిగా తన భర్త సరసన "హెల్ కాట్స్ టు ది నేవీ" అనే చిత్రంలో నాయికగా నటించింది.

★ మన రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ మనుమడు నటనలో ఆశాచంద్ర వద్ద శిక్షణ పొందుతున్నారు. ఈమె గతంలో పలువురు హిందీ నటీ నటులకు తర్ఫీదు ఇచ్చింది.

'అభిలాష'లో చిరంజీవి, రాధిక





"ముగ్గురు మొనగాళ్ళు"గా "అఖండుడు" చిత్రం పేరుమార్పు

శోభన్‌బాబుతో తాతినేని రామారావు దర్శకత్వంలో అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మించే లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి తాజా చిత్రానికి "ముగ్గురు మొనగాళ్ళు" అనే పేరును స్థిరపరిచారు.

డైరెక్టర్ తాతినేని ప్రసాద్ చిత్రాలు

★ సత్యశక్తి పిక్చర్స్ "శుభముహూర్తం" చిత్రం మార్చి నెలాఖరులో మొదలవుతుంది. చంద్రమోహన్, సుహాసిని, గొల్లపూడి మారుతీరావులతో పాటు ఒక జంటను పరిచయం చేస్తారు. గణేశ్‌పాత్రో సంభాషణలు, చక్రవర్తి సంగీతం, దేవరాజ్ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, కె. సత్యం కూర్పుతో సి. ఆర్. ఆర్. ప్రసాద్, సి. వి. ఆర్. ప్రసాద్ ఈ చిత్ర నిర్మాతలు.

★ స్వంతచిత్ర నిర్మాణ సంస్థ అనిల్ ప్రొడక్షన్స్ జూలైలో మొదలెట్టే చిత్రంలో ఎ. ఎన్. ఆర్., నందమూరి బాలకృష్ణ నాయకులు.

★ "మనిషికో చరిత్ర" చిత్రనిర్మాత చింతపల్లి ప్రసాద్ సెప్టెంబర్‌లో ప్రారంభించే చిత్రంలో నందమూరి బాలకృష్ణ హీరో.

"కలెక్టర్ కృష్ణ"

ఎడిటర్‌గా, నిర్మాణ సారథిగా వి. జగదీశ్ చిత్ర పరిశ్రమలో చిర పరిచితుడు. ఈయన తొలిసారిగా దర్శకత్వం నెరపే భవానీ ఇంటర్నేషనల్ వారి "కలెక్టర్ కృష్ణ" చిత్రంలో కృష్ణ, జయప్రద, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య ఆదిగాగల వారుంటారు. సత్యానంద్ సంభాషణలు, సత్యం సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయతో ఈ చిత్రాన్ని తాళ్ళూరి కృష్ణవేణి నిర్మిస్తారు.

"ఖేల్ ఖేల్ మే" తెలుగు పరివర్తనంలో శోభన్‌బాబు

పై హిందీచిత్రం ఆధారంగా శోభన్‌బాబుతో తయారయ్యే చిత్రానికి తాను దర్శకత్వం వహించనున్నట్లు, ఎస్. పి. చిట్టిబాబు తెలియజేశారు. ఈయన "ప్రేమ తరంగాలు, ప్రియ' చిత్ర దర్శకుడుగా సుపరిచితుడు.

రోషగాడు

"చిరంజీవి హీరో. అంబిక హీరోయిన్. స్మిత, ప్రభాకర్‌తోపాటు మరి కొందర్ని సెలెక్ట్ చేయాలి," అన్నారు పింజల నాగేశ్వరరావు. ఈయన నిర్మించే పి. ఎన్. ఆర్. పిక్చర్స్ "రోషగాడు" చిత్రానికి సత్యం సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. "మార్చి 10, 11 తేదీలలో సాంగ్స్ రికార్డ్ చేస్తాం. 16 నుంచి 31, ఏప్రిల్ 26 నుంచి మే 15– రెండు షెడ్యూల్స్‌లో షూటింగ్ పినిష్ అవుతుంది," అన్నారు ఈ చిత్ర దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్.

నామకరణాలు


★ జి. రామినీడు దర్శకత్వంలో అలపాటి రంగారావు నిర్మించే శ్రీనాథ్ మూవీస్ ద్వితీయ చిత్రానికి "రాజకుమార్" అనే పేరెట్టారు. శోభన్‌బాబు, జయసుధ, అంబిక, రావుగోపాలరావు ముఖ్య పాత్రధారులు.

★ కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో జి. సత్యనారాయణరాజు నిర్మించే రాధాకృష్ణ మూవీస్ తాజా చిత్రం పేరు "కోటికొక్కడు" ఈ చిత్రాన్ని సమర్పించే కృష్ణంరాజుతో పాటు మురళీమోహన్, జయసుధ, జమున, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సారథి, త్యాగరాజు, భానుప్రియ, జయమాలిని ప్రధాన నటవర్గం.

★ కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎస్. గోపాల్‌రెడ్డి నిర్మించే భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ చిత్రం పేరు "ముక్కుపుడక"

"అర్జంటుగా మీ చిత్రంలో ఒక వేషం ఇప్పించండి- ఆదాయంపన్ను కట్టడానికి డబ్బుల్లేవు!"





మాదాల రంగారావు సారధ్యంలో
నవతరం పిక్చర్స్
మార్చి
18
విడుదల!
ఉదయం ఆటతో
ప్రజాశక్తి
A
దర్శకత్వం: నవతరం
సీడెడ్: నవయుగ పిక్చర్స్
సంగీతం: చక్రవర్తి
లక్ష్మీచిత్ర
విజయవాడ
శ్రీలక్ష్మీచిత్ర
సికింద్రాబాద్
SREE PUBS

విదేశ చిత్ర వార్తలు

★ మూవీ కెమెరా, మూవీ ప్రొజెక్టర్‌లను కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్‌ను — వాటి నమూనాలను ఎందుకు పేటెంట్ చేయలేదని ఒకరడిగితే, అందుకు ఆయనిచ్చిన సమాధానం : "వాటివల్ల ప్రజలకు అంతగా ప్రయోజనమేమీ ఉండదు," అని.

★ 'క్యూ'లో పడిగాపులుపడి "గాంధీ" చిత్రాన్ని చూసిన లండన్‌లోని ఆంగ్లేయులు పలువురు ఖద్దరు దుస్తులు ధరించడం మొదలెట్టారు.

★ "గాంధీ" చిత్రం అనంతరం రిచర్డ్ అటెన్‌బరో ప్రముఖ ఫ్రెంచ్ సైన్యనాయకుడు హైనీ జీవితగాథను తెరకెక్కించడానికి నిశ్చయించాడు.

★ "లైఫ్ ఇన్ సినిమా" అనే సత్యజిత్ రాయ్ మీద రచించబడిన పుస్తకం రష్యాలో పాతికవేల కాపీలకు పైగా అమ్ముడు పోయింది.

★ జపాన్‌లోని మోరియాకాలో కేవలం పిల్లల కోసం ఓ థియేటర్ నిర్మించబడింది. ఇందులో 184 సీట్లు ఉన్నాయట.

★ ఇటీవల సూపర్ హిట్ అయిన ఆంగ్ల చిత్రాల్లో ట్వెంటీయత్ సెంచరీ వారి "పోర్కీ" చిత్రమొకటి. నాలుగున్నర మిలియన్ డాలర్ల వ్యయంతో తయారైన ఈ చిత్రం రాబడి ఇది వరకే 100 మిలియన్ డాలర్లను మించి పోయింది. ఈ విజయోత్సాహంతో అప్పుడే దీని తదుపరి భాగంగా "పోర్కీస్ ది నెక్స్ట్ డే" చిత్రం షూటింగ్ ప్రారంభమైంది.

★ ప్రస్తుతం ప్రదర్శింపబడుతూన్న ఏడు హాలీవుడ్ హిట్ చిత్రాలలో మూడింటిని కొలంబియా సంస్థ విడుదల చేసింది. అవి : "గాంధీ, టూట్సీ, ది టాయ్." అమెరికాలో ఈ మూడు చిత్రాల ద్వారా ఒక్క వారంలో 28 మిలియన్ డాలర్ల గ్రాస్ మొత్తాన్ని కొలంబియా సంస్థ వసూలు చేసింది.

★ ప్రముఖ హాస్యనటుడు జెర్రీలాయిస్ [56] హృద్రోగంతో ఇటీవల హాస్పిటల్‌లో చేర్పించబడ్డాడు. ధమనులకు శస్త్ర చికిత్స జరిగాక క్రమక్రమంగా కోలుకుంటున్నాడు.

★ "మై ఫెయిర్ లేడీ" చిత్ర దర్శకుడు, ఆస్కార్ అవార్డ్ గ్రహీత జార్జ్ క్యూకర్ జనవరి 24న హాలీవుడ్‌లో గుండెపోటుతో మరణించాడు. వయసు 83.

★ అసంఖ్యాక జనహృదయాలను రంజింపజేసి అస్తమించిన ఎల్విస్ ప్రెస్లీ అభిమాని విన్స్ ఎవరెట్స్ అనే వ్యక్తి, ఎల్విస్ అవసాన దశలో ఉపయోగించిన టూత్‌పేస్ట్, సబ్బుబిళ్ళ, జోళ్ళ జత, పార్క్‌లో ఒక చిన్న మ్యూజియమ్‌ను ఏర్పాటు చేసి, తన అభిమానాన్ని చాటుకున్నాడు.



'రెండు జెళ్ళ సీత'లో సుధాకర్, మహాలక్ష్మి

"రెండు జెళ్ళ సీత"లో మొదటి పాఠం

నలుగురు బ్రహ్మచారులు ... పైపెచ్చు కాలేజీ విద్యార్థులు ... అందునా వారుంటున్న ఇంట్లో పైగా పక్క పోర్షనులో ఓ ఫ్యామిలీ అద్దెకుంటున్నారు. వారికి ఒకే అమ్మాయి. అసలే వయసులో వున్న ఆడపిల్ల ... అదీగాక అందమైన ఆడపిల్ల కావడంతో ఆ నలుగురి హృదయాలలోను కార్చిచ్చు బయలుదేరింది. అది గమనించాడు; మంగలి అప్పలకొండ. గమనించినవాడు గమ్మున ఉండి పోకుండా క్లాసులు ఎగ్గొట్టి ఇంట్లోకొచ్చిన ఆ నలుగురిని ఓ క్లాసు తీసుకున్నాడు. ఎలాగంటే —

"బాబో ... ఇదివరకు రాను లక్ష్మణ భరత శత్రుఘ్నుల్లా ఎంత వుబ్బులుగా వుండేవారు బాబూ మీరు నలుగురూ ... ఓ ఆడదాని మూలంగా మీలో ఎంత మార్పొచ్చిందో చూసుకున్నారా? అంటే బాబూ ... దాన్నిగ్గొరి ఓ ఆడది నవ్విందని కురుక్షేత్రంలో అన్నదమ్ములు కొట్టుకు చచ్చారు. మా నాయన సెప్పేటట్టు ఆడది గొప్ప డేంజరు బాబూ ... మొగుణ్ణి నూతిగట్టుమీద కూకోబెట్టి ఆడికి తలంటు పోత్తున్నట్టు పోత్తా ఆడి కళ్ళల్లో కుంకుడు పులుసుకొట్టి, మొండిగోడమీద నుండి పక్కింటోళ్ళో ముద్దెట్టుసుకోగలదు. అసలు మొగాడి బతుకు ఇస్తరాకు ... ఆడది ముల్లు బాబూ ... ముల్లొచ్చి ఆకుమీద పడ్డా, ఆకెళ్ళి ముల్లుమీద పడ్డా ఆకుకే నష్టం. అంటే మగాడికే నష్టమన్న మాట."

అప్పటివరకు అప్పలకొండ చెప్పిందంతా ప్రశాంతంగా విన్న గోపీ, "సెట్లో కత్తుందా?" అనడిగాడు.

"సెట్టి కింద ఉంది బాబూ, గడ్డం సెయ్యమంటారా" ఎంతో సిన్సియర్‌గా అడిగాడు అప్పలకొండ.

"లేదురా ... ఓసారి ఇట్రా ... అదిమ్ముకొని నీ పీక తెగ్గొయ్యాలి" కసిరాడు గోపి.

"నీ ముత్తి ముక్తావళి ఆపి పాయింటుకి రారా" అసహనంగా అన్నాడు మోహన్.

"మా ప్రాబ్లమ్ నీకు తెలుసు కదరా?" అంటూ అసలు విషయానికొచ్చాడు మూర్తి.

"మా ప్రాణాలు తీయక నీకేదైనా సలహా తోస్తే చెప్పరా?" బతిమలాడాడు కృష్ణ.

"తెల్సు బాబో ... సీతమ్మోరి సమస్యేగదా, అసలు ఆడదాని మనసు ఆకట్టుకోవాలి అంటే ఆ పిల్లకి నచ్చేట్టు, ఆమె మెచ్చేట్టు నడుసుకోవాల. ఇది మా నాయన నాకు గడ్డం గీయడానికంటే ముందు నేర్పిన పాఠం. ఆ ... అసలు ముందా పిల్లకి ఏవేం ఇష్టమో తెల్సుకోండి. ఆ రూట్లో ఎల్లిపోండి ..." అంటూ చిదంబర రహస్యం వివరించాడు.

మంగలి అప్పలకొండగా రాళ్ళపల్లి, కృష్ణగా ప్రదీప్, మోహన్‌గా రాజేష్, మూర్తిగా ప్రభాకర్, గోపిగా నరేష్ నటించిన పై సన్నివేశం శ్రీ భ్రమరాంబిక ఫిలింస్‌వారి "రెండు జెళ్ళ సీత" వర్ణచిత్రంలోనిది. అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, సుధాకర్, పొట్టి ప్రసాదు, సుత్తి వీరభద్రరావు, సుత్తివేలు, పుష్పలత, మహాలక్ష్మి మిగిలిన ముఖ్య పాత్రధారులు.

రచన, దర్శకత్వం : జంధ్యాల, నిర్మాత : కోగంటి కేశవరావు, ఛాయాగ్రాహకుడు : గోపాలరెడ్డి, సంగీత దర్శకుడు : రమేష్‌నాయుడు, నిర్మాణ నిర్వాహకుడు : జయకృష్ణ.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దినపత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



వరల్డ్ నెగిటివ్ రైట్స్ కంట్రోలర్స్: పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్, మద్రాసు.

శ్రీనివాసా వారి నవలా సిరులు

ఈ నెల విడుదలయ్యాయి!
అన్నీ సరికొత్త డైరెక్ట్ నవలలే!


* లల్లాదేవి రచన
  కన్నెనాగు రూ 20/-
* కె రామలక్ష్మి రచన
  పొద్దు తిరుగుడు పూలు రూ 15/-
* గిరిజ శ్రీభగవాన్ రచన
  దాంపత్య యోగం రూ 13/-
* ఆర్ సంధ్యాదేవి రచనలు
  ప్రేమబాణం రూ 16/- **ఉజ్వల తార** రూ 16/-

చదివారా?
ప్రఖ్యాత రచయి(త్రు)తల ప్రసిద్ధ నవలలు!

మాదిరెడ్డి సులోచన	చిగురాకులలో చిలకమ్మ	రూ 15/-
కె రామలక్ష్మి	కొత్త పొద్దు	రూ 13/-
వాసిరెడ్డి సీతాదేవి	శాకుంతలం	రూ 11/-
”	విషకన్య	రూ 18/-
”	తొణికిన స్వప్నం	రూ 13/-
సి ఆనంద రామం	జాగృతి	రూ 15/-
గిరిజశ్రీ భగవాన్	ప్రేమికులారా జిందాబాద్	రూ 15/-

శ్రీ శ్రీనివాసా పబ్లిషింగ్ హౌస్
ఎ.టి. అగ్రహారం.
గుంటూరు-522 004

Rajjo•Bachi



సినిమా

''రామరాజ్యంలో భీమరాజు''

కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికులుగా ఎ. కోదండరామిరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మిద్దె రామారావు నిర్మించే రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి సై చిత్రం తొలి షెడ్యూల్ ఫిబ్రవరి 21 నుంచి 26 వరకు జరిగింది. సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, వీరభద్రరావు, వేలు, నిర్మల, శివరంజని ఇతర ముఖ్య పాత్రలు. సత్యానంద్, చక్రవర్తి, వెంకట్, డి. వెంకటరత్నం, కె.ఎల్.ఎన్. శాస్త్రి తెర వెనుక కృషి చేస్తున్నారు. ''మార్చి 21 నుండి 31, మే 11 నుండి 20 వరకు చివరి రెండు షెడ్యూల్స్ జరుగుతాయి,'' అన్నారు నిర్మాత.



'సాగర సంఘమం'లో కమలహాసన్

"అగ్నిజ్వాల"

''ఫిబ్రవరి 14న మొదటి పాట రికార్డు చేశాం. అనంతపూర్‌లోని పినాకిని ఆనకట్ట వద్ద ఫిబ్రవరి 20న మొదలయ్యే షూటింగ్ ఒకే షెడ్యూల్లో మార్చి 15కి పూర్తవుతుంది. ఏప్రిల్ నెలాఖరుకు విడుదలకు సిద్ధమవుతుంది,'' అన్నారు జి. వి. కృష్ణారావు. ఈయన నిర్మించే జి. వి. కె. కంబైన్స్ ''అగ్నిజ్వాల'' చిత్రంలో మోహన్‌బాబు, సత్యనారాయణ, గిరిబాబు, నూతన్ ప్రసాద్, త్యాగరాజు, కవిత, జయంతి, ముచ్చర్ల అరుణ పాత్రధారులు. సత్యానంద్, సత్యం, దేవరాజ్, త్రిపురనేని వరప్రసాద్, హరిప్రసాద్ తెర వెనుక కృషి చేస్తారు. ''అహోబిలం అడవుల్లో పతాక సన్నివేశాలను చిత్రీకరిస్తాం. ఈ పిక్చర్‌కోసం దాదాపు 5లక్షల రూపాయలతో ఒక భారీ కాలనీ సెట్టును నిర్మాత నిర్మిస్తున్నారు.'' అన్నారు ఈ చిత్ర దర్శకుడు బోయిన సుబ్బారావు.

అవి - ఇవి

★ మనదేశంలో అత్యధిక ప్రవేశరుసుము గల థియేటర్ ఇండోర్‌లోని 'అజంతా' మినీ సినిమా. ఇక్కడ ఒక టిక్కెట్టు ఖరీదు రూ. 10. (ఇందులో వినోదపు పన్ను 6 రూపాయలు).

★ "హిమ్మత్‌వాలా" చిత్రంలో శ్రీదేవికి హిందీ సంభాషణలను నేపథ్యంలో రజనీశర్మ పలికింది.

★ పబ్లిసిటీ కోసం ప్రాకులాడే ఐ. ఎస్. జోహార్ ఇటీవల కొత్త స్టంటు వేశాడు. ఈమధ్య పాకిస్థాన్ వెళ్లిన మన క్రికెట్ క్రీడాకారుల జట్టుకు "ఛండాలంగా ఆడుతున్నారు. మరో టెస్ట్‌లో పాల్గొనకుండా వెంటనే తిరిగి వచ్చేస్తే, మన పరువును నిలబెట్టినట్లవుతుంది," అంటూ టెలిగ్రామ్ ఇచ్చాడట!

★ ప్రముఖ హొయ్సాలా నర్తకీమణి "శాంతల" జీవితగాథను కన్నడంలో ప్రముఖ దర్శకుడు పుట్టన్న రూపొందిస్తున్నారు. శాంతలగా మంజుభార్గవి నటిస్తోంది.

★ "ఆనందభైరవి" చిత్రంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్న గిరీష్‌కర్నాడ్ దర్శకత్వం వహించే "ఉత్సవ్" హిందీ చిత్రానికి శూద్రకుని మృచ్ఛకటిక మాతృక. ఈ చిత్రాన్ని సమర్పించే శశికపూర్‌తోపాటు రేఖ, కునాల్ కపూర్, అనూరాధ పాత్రధారులు. లక్ష్మీకాంత్ – ప్యారేలాల్ సంగీత దర్శకులు. మే విడుదల.

★ లోగడ కొన్ని కత్తిరింపులతో 'ఎ' సర్టిఫికేట్ ఇవ్వబడిన "అపరాధ్, దో రహా" చిత్రాలకు మళ్ళీ రీసర్టిఫికేట్ ఇచ్చేటప్పుడు అదనంగా మరికొన్ని కత్తిరింపులు సూచించబడ్డాయట.

★ "వాలిబమే వా వా" (యౌవనమే రా రా) అనే తమిళ చిత్రం వెయ్యి అడుగుల మేరకు కత్తెరకు బలి అయ్యాక సెన్సార్‌వారి హస్తముద్ర పొందిందట.

★ దాదాపు పాతికేళ్ళుగా హిందీ, తదితర భాషా చిత్రాల్లో పాడిన నేపథ్య గాయకుడు మహేంద్రకపూర్ తొలిసారిగా ఒక పంజాబీ చిత్రంలో నటిస్తున్నాడు.

★ నటుడు ప్రతాప్‌పోతన్ తమిళంలో ఒక చిత్రాన్ని నిర్మించదలిచాడు. అందులో సిల్క్ స్మితకు పోటీగా 'సైలెక్స్ నళిని' అనే నటిని పరిచయం చేయబోతున్నాడట.

★ "బాబు" అని టైటిల్స్ గల కొన్ని హిందీ చిత్రాలు ప్లాన్ లయ్యాయి. అవి: "బొంబాయికా బాబు, బనారసి బాబు, ఛైల్లా బాబు, వకీల్ బాబు, డాక్టర్ బాబు." అంచేత "షెహ్రా బాబు" అనే చిత్రాన్ని తయారుచేసే నిర్మాత ఎందుకైనా మంచిదని ఆ చిత్రం పేరును "ఆన్ బార్ షాన్"గా మార్చేశాడు!

★ ప్రైవేట్ వయర్లెస్ రేడియో సెట్‌కు గాను తనకో పర్మిట్ కావాలని ఇటీవల అమితాబ్ బచ్చన్ కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ శాఖకు దరఖాస్తు పెట్టుకున్నాడు. సాధారణంగా అత్యవసరంగా మాట్లాడదలచినవారికే ఆ పర్మిట్ ఇస్తారు. తాను ఎవరితో మాట్లాడదలచినదీ కూడా దరఖాస్తులో పేర్కొనాలి. అమితాబ్ పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు: ప్రకాశ్‌మెహ్రా, మన్‌మోహన్‌దేశాయ్, రాజీవ్ గాంధీ. (మొదటి ఇద్దరూ చిత్ర నిర్మాతలు)

"సూక్ష్మంలో మోక్షం'

"ఏప్రిల్, మే నెలల్లో 15–30 తేదీలమధ్య జరిగే రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ అధినేత దగ్గుబాటి భాస్కరరావు. వీరి ఈ చిత్రానికి మార్చి 3, 4, 5 తేదీలలో పాటలు రికార్డయ్యాయి. సుమన్, విజయశాంతి, గొల్లపూడి మారుతీరావు, పి. ఎల్. నారాయణ, రాళ్ళపల్లి, అత్తిలి లక్ష్మి, అన్నపూర్ణ, వహీదా తారాగణం. కాశీ విశ్వనాథ్ కథ, సంభాషణలు రాశారు. బాలమురుగన్ స్క్రీన్‌ప్లే సమకూర్చారు.

సత్యం స్వరకల్పనలో ఆత్రేయ, కొసరాజు గీతాలు రాశారు. చెంగయ్య ఛాయ, రంగారావు శిల్పంలో రాజాచంద్ర దర్శకుడు.



'మాయింటి ప్రేమాయణం'లో చంద్రమోహన్, సులక్షణ

సినిమా



'పల్లెటూరి పిడుగు'లో మోహన్‌బాబు, కవిత

కృష్ణంరాజు హీరోగా సత్యనారాయణరాజు చిత్రం

"ఫిబ్రవరి 2 నుంచి 23 వరకు మొదటి షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు జి. సత్యనారాయణరాజు. ఈయన కృష్ణంరాజు సమర్పణలో నిర్మించే రాధాకృష్ణా మూవీస్ ద్వితీయ చిత్రానికి జనవరి చివరి వారంలో పాటలు రికార్డయ్యాయి. కృష్ణంరాజు, మురళీమోహన్, జయసుధ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజా, త్యాగరాజు, సారథి పాత్రధారులు. కాశీ విశ్వనాథ్ సంభాషణలు, వేటూరి గీతాలు, రాజన్ – నాగేంద్ర సంగీతం, దేవరాజ్ ఛాయ, భాస్కరరాజు శిల్పంతో కొమ్మినేని దర్శకుడు. ★

బొంబాయి బైస్కోప్

శ్రీమతి దుర్గ

తలాక్.. తలాక్.. తలాక్..

దిలీప్‌కుమార్ చాలా కాలం క్రిందట తన కంటే వయసులో ఎంతో చిన్నదైన సైరాబానుని పెళ్లి చేసుకున్నాడు. సైరాబాను సినిమాల్లో నటించడం మానేసి గృహిణిగా స్థిరపడిపోయింది. పెళ్లై ఎన్నేళ్లయినా పిల్లలు లేకపోవడం దిలీప్–సైరాల మధ్య ఒక అడ్డుగోడగా అయింది. కారణం ఏమైతేనేం, ఆ మధ్యనే దిలీప్‌కుమార్ అస్మా అనే ఆవిడ్ని రెండో పెళ్లి చేసుకున్నాడు. సంతానం కోసం అన్నారు కొందరు. పబ్లిసిటీ స్టంట్ అన్నారు మరికొందరు. ముందు గొడవ పడినా తర్వాత రాజీపడిపోయింది సైరాబాను. అయితే ఈ మధ్యనే కొన్ని రోజుల క్రిందట తన రెండో భార్య అస్మాకి 'తలాక్' అంటే విడాకులు ఇచ్చేశాడు దిలీప్‌కుమార్. బొంబాయి నుంచి తన సోదరుడితో తిరిగి కలకత్తా వెళ్లిపోయింది అస్మా.

వ్యక్తిగత జీవితంలో ఎలా ఉన్నా నట జీవితంలో మహానటుడన్న పేరు దిలీప్‌కుమార్‌కి నేటికీ అలాగే ఉంది.





కదిలించిన గానం ...

లతామంగేష్కర్ పాట అంటే మాధుర్యానికి మరో పేరు అంటారు కదా.

ఇటీవల లతామంగేష్కర్ దుబాయిలో ఒక ప్రోగ్రాం ఇచ్చిందట. లతా పాడుతోంది. శ్రోతలందరూ మంత్రముగ్ధులై వింటున్నారు. ఆ శ్రోతలలో ఒక డాక్టర్ తన్మయత్వంతో ఊగిపోతూ ఉంటే ఆ తన్మయతతో అతనికి హార్ట్ ఎటాక్ వచ్చిందట. అదృష్టవశాత్తూ ఆ శ్రోతలలో మరో డాక్టర్ కూడా ఉన్నాడట. రెండో డాక్టర్ మొదటి డాక్టర్‌కి అవసరమైన చికిత్స చేసి రక్షించాడట.

హృదయాలను కదిలించే గానం అంటే ఇదేనేమో...

ఎందుకని... ?

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో భారత ప్రభుత్వం చాలామందికి పద్మశ్రీ, పద్మభూషణ్ మొదలైన గౌరవ బిరుదులు ఇచ్చింది. అయితే అంతమందికి ఇచ్చి అమితాబ్‌బచ్చన్‌కి పద్మశ్రీ ఎందుకని ఇవ్వలేదు ? అంటూ బొంబాయి చిత్ర రంగంలో చాలామంది వాపోతున్నారట.

కన్నడ రాజ్‌కుమార్‌కి, మళయాళ ప్రేమ్‌నజీర్‌కి పద్మభూషణ్ ఇచ్చారు. మరి అమితాబ్‌కి పద్మశ్రీ మాత్రం ఇస్తే అంత బావుండదనుకున్నారేమో – పోనీ పద్మభూషణ్ ఇచ్చేద్దామనుకుంటే అమితాబ్ ఇంకా అంత స్థాయిని అందుకోలేదన్న అనుమానం వచ్చిందేమో...

అయినా అమితాబ్‌కి బిరుదులూ, సన్మానాలూ అవసరమా... ప్రజాభిమానాన్ని మించిన అవార్డు ఏముందీ...



ఆమె చెప్పిన మాట...

నటుడు, నిర్మాత, దర్శకుడు సునీల్‌దత్ భార్య, అనాటి మహానటి నర్గీస్ కేన్సర్ వ్యాధితో ఆమధ్య మరణించింది. నర్గీస్‌ని కాపాడాలని సునీల్‌దత్ ఎన్నో ప్రయత్నాలు చేశాడు. న్యూయార్క్‌లోని స్లోన్ కేటరింగ్ ఆస్పత్రిలో ఆమెని చేర్పించాడు. అక్కడ ఒకరోజు ఎంతో సీరియస్ స్థితిలో ఉన్న నర్గీస్ భర్తతో ఇలా అన్నది.

"ఇక్కడ ఈ ఆస్పత్రిలో నాకు అన్ని సౌకర్యాలూ ఉన్నాయి. కేన్సర్ రోగికి అత్యంత ఆధునిక చికిత్స చెయ్యడానికి అన్ని ఏర్పాట్లూ ఇక్కడ ఉన్నాయి. కానీ, మన దేశంలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న పిల్లలూ, పెద్దలూ, స్త్రీలూ ఎందరో ఉన్నారు. ఇంత ఖరీదైన చికిత్స మాట అలా వుంచి అసలు కనీస చికిత్సకి కూడా అవసరమైన డబ్బు లేక ఇబ్బంది పడుతున్న కేన్సర్ రోగులు ఎందరో ఉన్నారు. వాళ్లకి సహాయపడటం కోసం మనం ఏదైనా చెయ్యాలి."



ఎంతో ఖర్చు చేసినా, కేన్సర్‌కి బలి అయిపోయింది నర్గీస్. కానీ ఆమె అన్న మాటలు సునీల్‌దత్ మర్చిపోలేదు.

తాను స్వయంగా దర్శకత్వం వహించి, ఒక చిత్రం నిర్మించి, ఆ చిత్రం ద్వారా వచ్చే ఆదాయం మొత్తం కేన్సర్ రోగుల చికిత్సకు సహాయపడే ఒక ట్రస్ట్‌కి ఇవ్వాలని అనాడే నిర్ణయించుకున్నాడు సునీల్‌దత్. దాని ఫలితమే సునీల్‌దత్ నిర్మించి, నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'దర్ద్‌కారిశ్తా'.

'దర్ద్‌కారిశ్తా' కథ కూడా కేన్సర్‌కి సంబంధించినదే. ఈ చిత్రంలో కేన్సర్ సర్జన్‌గా సునీల్‌దత్, కేన్సర్‌పై రిసెర్చి చేస్తున్న మరొక డాక్టర్‌గా స్మితాపాటిల్, సునీల్‌దత్ భార్యగా రీనారాయ్ నటిస్తున్నారు.

ఒక మంచి ప్రయోజనం కోసం శ్రమ పడుతున్న సునీల్‌దత్‌ని మనసారా అభినందించక తప్పదు.



daCunha/GCM/83/TL/83

సీరియల్

జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్

స్వేచ్ఛానువాదం: కొలను వేంకట దుర్గాప్రసాద్



(గత సంచిక తరువాయి)

మినాహార్కర్ డైరీ :

సెప్టెంబర్, 25 వేళదగ్గిరపడుతున్నకొద్దీ నాలో వాన్‌హెల్సింగ్‌ను చూడాలన్న ఆత్రుత ఎక్కువ కాసాగింది ఎందుకంటే, జోనాథన్ చేదు అనుభవాల గురించిఆయనదగ్గర్నుంచికొంతతెలుసుకోవచ్చు పైగా, జబ్బుతోవున్నప్పుడు లూసీని ఎంతగానో కనిపెట్టుకుని వున్నారు ఆయన లూసీ సంగతులన్నీ చెప్తారు లూసీ గురించి, ఆమె నిద్రలో నడిచే అలవాటు గురించి మాట్లాడటానికే వానహెల్సింగ్ ఇక్కడికి వస్తున్నారు అంతేగానీ, జోనాథన్ గురించి కాదు. అట్లా అనుకుంటే జోనాథన్ గురించి తెలియకుండా వుంటుందేమో! ఎంతపిచ్చిగా ఆలోచిస్తున్నాను నేనుకూడా జోనాథన్ డైరీ మాయలో పడి ఏవేవో ఊహిస్తున్నాను సరే, ఆయన లూసీ గురించే వస్తున్నాడనుకుందాం పాపం, లూసీ నిద్రలో నడిచే అలవాటు మళ్ళీవచ్చి, ఆమెను మంచాన పడేసింది నా స్వవిషయంలోపడి, ఆమె జబ్బు సంగతి మర్చిపోయాను లూసీ, వాన్‌హెల్సింగ్‌తో తను నిద్రలో నడవటం గురించీ, ఆరోజున రాతిగుట్ట మీద నడిచిన భయంకర రాత్రి సంగతీ, చెప్పేసి వుంటుంది ఆవిషయం నాకు తెలుసునని చెప్పే వుంటుంది బహుశా నన్ను కొన్ని వివరాలు అడిగి లూసీ కేసు తేల్చుతాడేమో లూసీ తల్లికి ఇటువంటి విషయాలు చెప్పకుండా, మంచిపనే చేసాననుకుంటున్నా లూసీకి ఏమైనా ప్రమాదాన్ని తెచ్చిపెట్టేపని నేనేదైనా చేసివుంటే నాకు నేను క్షమించుకునేదాన్నికాను డాక్టర్ వాన్‌హెల్సింగ్ కూడా నన్ను ఏమీ అనకపోవచ్చు ఈమధ్యనేనుకూడా ఎంతో బాధకు, ఆందోళనకూ గురిఅయ్యాను, జోనాథన్ విషయంలో మళ్ళీ ఆ బోధలకు తట్టుకోలేను

వానవచ్చాక గాలి స్వచ్ఛంగా వుంటుంది అట్లాగే ఒక్కసారి ఏడిస్తే మంచి జరుగుతుంది జోనాథం డైరీ చదవటంవల్ల మనసువికలమయింది అతనుకూడా బయటకు వెళ్ళిపోయాడు ఇవాళ పగలు, రాత్రికూడా తిరిగిరాడు పెళ్ళయిన తర్వాత ఇలా విడిపోయి వుండటం ఇదే మొదటిసారి అతను తనగురించి జాగ్రత్తగానే వుంటాడనుకుంటాను అతని మనసు పాడుచేసే సంఘటన ఏదీ జరగదనే అనుకోవాలి ఇప్పుడు మధ్యాహ్నం రెండయింది కాసేపట్లో డాక్టర్ వాన్‌హెల్సింగ్ రావొచ్చు అతను అడిగితేతప్ప జోనాథన్ డైరీ గురించి చెప్పను నా డైరీ మొత్తం టైపుచేసి పెట్టాను ఒకవేళ వాన్‌హెల్సింగ్ లూసీ గురించి అడిగితే ఇవ్వటానికి వీలుగా వుంటుంది అది చదివితే అతను ఇక ఎక్కువ ప్రశ్నలు వెయ్యడు

తర్వాత వాన్‌హెల్సింగ్ వచ్చి వెళ్ళిపోయాడు అబ్బ! ఆయనతో పరిచయం ఎంత తమాషాగావుంది ఇవన్నీ తలుచుకుంటే బుర్ర గిర్రున తిరుగుతోంది అంతా ఒక కలలా తోస్తోంది ఈ విషయాలన్నీ అసలు జరిగేవేనా? ఇందులో కొంతయినా నిజం వుంటుందా? జోనాథన్ డైరీ గనక నేను చదవక పోయినట్టయితే నేను వీటిని నమ్మేదాన్ని కాదు అయ్యో పాపం, జోనాథన్! అతనెంత బాధ పడ్డాడో కదా! ఓ దేవుడా మళ్ళీ ఈ విషయాలన్నీ అతని బుర్రలో జేరి, అతని మనసు పాడుకాకుండా చూడు! ఏమయినా నేను అతన్ని రక్షించుకుంటాను అతను కళ్ళతో చూసింది, చెవులతో విన్నది, బుర్రపెట్టి ఆలోచించింది అంతా నిజమేనని, అతనికి చెప్పాలని పిస్తోంది అట్లా చెప్పటంవల్ల దుష్ఫలితాలు వుండ వచ్చు కానీ కొంత అతనికి ఓదార్పుగా వుంటుందను కుంటాను, అతను భ్రమ పడటంలేదని తెలిసి అసలు అతని మనసు సందేహాలవల్ల పాడయిపోయినట్టుగా వుంది ఒక్కసారి ఆ సందేహాలన్నీ నివృత్తి అయితే, అతను పడుకున్నా మేలుకున్నా, అతని కొంత సంతృప్తి వుంటుంది, ఇదిగో ఇది నిజం ఇది కాదు, అని అట్లా ఒక నిర్ణయానికొచ్చి తర్వాత, అతను ఎటువంటి మానసిక దెబ్బకైనా తట్టుకోగలడు డాక్టర్ వాన్‌హెల్సింగ్ చాలా మంచివాడుగా కనిపిస్తున్నారు మంచి తెలివిగలవారు కూడా అయివుండాలి లేకపోతే ఆర్థర్, డాక్టర్ సెవార్డు ఆయన్ని లూసీకోసం హాలెండ్ నుంచి రప్పించగలిగి వుండేవారా? ఆయన్ని చూసిన దగ్గర్నుంచి ఎంతో మంచివాడని, దయార్ద్ర హృదయుడని, గొప్పఔదార్యం గలవాడని అర్థమయింది మళ్ళీ ఆయన రేపు వచ్చినపుడు జోనాథన్ విషయం గురించి అడగాలి అప్పుడు జోనాథన్ గురించి విచారం ఆందోళన దేవుడి దయవలన తీరిపోవచ్చు వ్యక్తుల్ని ఇంటర్వ్యూ చేయటం అలవాటు చేసుకోవాలి జోనాథన్ మిత్రుడు ఒకాయన "ది ఎగ్జిటర్ న్యూస్"లో పని చేస్తున్నాడు ఆయన చెప్పిందేమిటంటే ఇంటర్వ్యూ చేసేటప్పుడు అవతలి వ్యక్తి ఏమయితే చెప్పాడో, ప్రతిమాట గుర్తుంచుకోటం అలవాటుచేసుకోవాలి ఆ మాటల్ని తర్వాత సరిగా రాసుకోవటం వేరేసంగతి ఇక్కడరాస్తున్నది ఒక అసాధారణమైన ఇంటర్వ్యూ విన్న ప్రతిమాట రాయటానికి ప్రయత్నిస్తున్నాను

అప్పుడు మధ్యాహ్నం రెండున్నరయింది తలుపు చప్పుడయింది నా కంగారును అణచుకుని ఎదురు చూస్తూ కూర్చున్నాను కొన్ని నిముషాల్లో మేరి తలుపు తీసి, డాక్టర్ వాన్ హెల్సింగ్ వచ్చారని చెప్పింది

నేను లేచి నిలబడి గౌరవంగా తల వంచాను ఆయన నా వైపుకు వచ్చారు ఆయన అంత లావు కాదు, అంత సన్నమూ కాదు మనిషి మంచి దృఢకాయుడుగా కనిపించాడు ఛాతీ చాలా విశాలంగా వుండి ముందుకు వచ్చింది ఆయనతలను చూడగానే గొప్ప తెలివైనవాడు, స్థిరమైన మనస్తత్వం గలవాడు, అని ఎవరికైనా అనిపిస్తుంది ఆయన తల చక్కగా తీర్చిదిద్దినట్టుగా వుంది, ఎక్కడా వంకపెట్టడానికి లేకుండా నున్నగా గడ్డం చేసుకున్నాడు నోరు కాస్త పెద్దదిగా వుంది ముక్కు కూడా వంకరలేకుండా తిన్నగా చక్కగా వుంది ఆయన నాసలు చిట్లించి, పెదాలు బిగపట్టినపుడు

జరిగిన కథ — 19 : లూసీ ఆరోగ్యం గురించి జాన్‌సెవార్డు ఆర్థర్ హాల్మ్‌వుడ్‌కి తెలియజేస్తుంటాడు లూసీ పరిస్థితి దయనీయంగా వుంది ఆమె వంట్లో రక్తం చాలా తక్కువగా వుంది అందువల్ల ఆమెకు రక్తం ఎక్కించటానికి ప్రయత్నాలు చేస్తుంటాడు ప్రొఫెసర్ వాన్‌హెల్సింగ్ డాక్టర్ సెవార్డు లూసీకి తన వంట్లోని రక్తం ఇస్తాడు ఆమె పరిస్థితి ఇప్పుడు కొంచెం మెరుగ్గా వుంటుంది పారిపోయిన తోడేలు కథనం గురించి జులాజికల్ గార్డెన్స్ రక్షకుడిని "ది పాల్‌మాల్ గెజిట్" పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ చేస్తుంటాడు పారిపోయిన తోడేలు దానంతటదే వచ్చేస్తుంది లూసీ పరిస్థితి ఎప్పటిలానే వుంటుంది ఆఖరి క్షణాల్లో వున్న తన ప్రేయసి లూసీని ముద్దు పెట్టుకోబోతున్న ఆర్థర్‌ను మెడ పట్టుకొని లాగిపారేస్తాడు వాన్ హెల్సింగ్ లూసీ చనిపోతుంది కానీ ఆమె ముఖం చాలా అందంగా మారిపోయి చనిపోయినట్లుకాక నిద్రిస్తున్నట్లుగానే వుంటుంది మిగతా వ్యవహారాలనీ వాన్ హెల్సింగ్, డాక్టర్ సెవార్డ్ చూస్తుంటారు ప్రొఫెసర్ వాన్‌హెల్సింగ్‌కు 'మీరు ఎప్పుడు వచ్చినా చూస్తాను' అని టెలిగ్రాం ఇస్తుంది మీనా హార్కర్

ముక్కు రంధ్రాలు కాస్త పెద్దవిగా కనిపించాయి నుదురు విశాలంగా వుంది తల వెంట్రుకలు ఎర్రగా వున్నాయి పాపిడితో తల వెనక్కి దువ్వుకుని వున్నారు కళ్ళు పెద్దవిగా నీలపు రంగులో వున్నాయి. అవి ఆయన భావాల కనుగుణంగా చకచకా కదులుతున్నాయి

"మీరు మిసెస్ హార్ కదూ ?" అన్న ప్రశ్నకు గౌరవంగా తలూపాను, అవునని

"అంటే పూర్వం మిస్ మినా ముర్రే " ఆ ప్రశ్నకూ తలూపాను అవునని

"పాపం, ఆ పిల్ల లూసీకి ఎంతో ప్రేమపాత్రురాలయిన మినా ముర్రే మీరేనన్నమాట మేడమ్ మినా ! నేను ఆ చనిపోయిన అమ్మాయి కేసుగురించి వచ్చాను" అన్నారు

"సార్ ! నాకన్నా లూసీకి మీరే యెంతో ఆప్తులు" అన్నాను నా చెయ్యిని ఆయనకు అందించాను ఆయన ఎంతో ప్రేమగా దానిని అందుకుని "ఓ మేడమ్ మినా ! లూసీ స్నేహితులంతా మంచి వాళ్ళు అయి వుంటారని నాకు తెలుసు అయినా వాళ్ళ గురించి ఇంకా నేను తెలుసుకోవాలి" అన్నాడు నన్ను కలుసుకోడంలో ఉపయోగం గురించి అడిగాను అందుకు ఆయన ఇలా అన్నారు

"మీరు మిస్ లూసీకి రాసిన ఉత్తరాలు చదివాను క్షమించాలి ఆమె గురించి కొన్ని వివరాలు కావలసివచ్చినయి ఎవరిని అడగాలో తెలీలేదు మీరు 'విట్‌బీ'లో ఆమెతోపాటు వున్నారని తెలుసు ఆమె అప్పుడప్పుడూ డైరీ వ్రాస్తూ వుండేది మీరలా ఆశ్చర్యపోనక్కరలేదు ఆడైరీ మీరు ఆమెను వదిలి వెళ్ళిన తర్వాతే మొదలు పెట్టింది, మీలాగే డైరీ రాద్దామని ఆ డైరీలో తన 'నిద్రలో నడక' గురించీ, ఒక చోటు చిక్కుకుపోగా మీరు ఆమెను రక్షించడం అన్నీ రాసింది ఎన్నో సందేహాలతో మీ దగ్గరకు వచ్చాను మీరు దయతో వాటికి సమాధానాలు చెప్తారని అనుకుంటాను— మీకు గురున్నంతవరకు" అన్నారు

"డాక్టర్, వాన్ హెల్సింగ్, నేను దానిగురించి అంతా చెప్పగలను" అన్నాను

"అయితే మీకు అన్నీ జరిగినవి జరిగినట్టుగా గుర్తున్నాయా ? ఎందుకంటే, ఎక్కువమంది యువతుల్లో అంత జ్ఞాపక శక్తిగలవారుండరు "

"కాదు డాక్టర్, నేను అంతా ఎప్పటికప్పుడు రాసిపెట్టాను మీకు కావాలంటే చూపిస్తాను" అన్నాను

"ఓ మేడమ్ మినా ! మీరు అలా చేస్తే మీకెంతో కృతజ్ఞుడ్ని" అన్నారు నాకెందుకో కాస్త తమాషా చేద్దామనిపించింది అందుకని షార్టుహాండ్‌లో రాసిన నా డైరీ ఆయనకు ఇచ్చాను దానికి ఎంతో ఎంతోషంగా అందిపుచ్చుకుని "నేను చదవచ్చా !" అని అడిగారు

"మీ ఇష్టం" అన్నాను వీలైనంత గంభీరంగా ఆయన పుస్తకాన్ని తెరిచి చూసి ఒక్కక్షణం విస్తుపోయారు వెంటనే లేచి అభివాదం చేసారు

"ఓ, మీరు చాలా తెలివైనవారు సుమా !"



జీవన్ మృతులు

అన్నారు. "జోనాథన్ చాలా మర్యాదస్తుడని విన్నాను ఆయన భార్యకూడా చాలా మంచిది ఇప్పుడు ఆమె నా యందు దయవుంచి ఈ డైరీని చదివిపెడతారు మరి నాకు షార్టుహేండ్ రాదు కదా !" అన్నారు ఆయనలా మాట్లాడేసరికి సిగ్గుతో తలవంచుకున్నాను వెంటనే నా దగ్గరవున్న టైపు చేసిన కాగితాల్ని ఆయనకిచ్చాను

"క్షమించండి, మీరు లూసీ విషయం గురించే అడుగుతారని, మీరు ఇక్కడ ఎక్కువసేపు వుండటానికి వీలుపడదనీ, — ఎందుకంటే మీ కాలం చాలా విలువైంది గనుక — అనుకున్నాను అందుకే మీరు చదవటానికి వీలుగా టైపుచేసి వుంచాను" అన్నాను

ఆయన కాగితాన్ని అందిపుచ్చుకుని చూసారు ఆయన కళ్లల్లో కాంతి 'మీరు చాలా మంచిపని చేసారు" అన్నారు "ఇప్పుడు దీన్ని నేను చదవచ్చా ? చదివిన తర్వాత కొన్ని ప్రశ్నలేయాలి" అన్నారు మళ్ళీ

"లట్లాగే కానివ్వండి, భోజనం చెప్పాను ఈ లోపున మీరు చదవండి భోంచేస్తూ మీరు ప్రశ్నలు వేయవచ్చు" అన్నాను

ఆయన కుర్చీలో కూర్చున్నాడు టైపు చేసిన కాగితాలు చదవడంలో నిమగ్నులయ్యారు ఆయన భోజనం ఏర్పాట్లు చూడటానికి నేను అక్కడ్నించి కదిలాను మళ్ళానేను గదిలోకి తిరిగి వచ్చేసరికి ఆయన చకచకా పచార్లు చేస్తూ వుండటం గమనించాను ఆయన మొహం ఉద్రేకంతో ఎర్రగా ఉంది నన్నుచూడగానే నాదగ్గరకు గబగబా వచ్చి నారెండు చేతులను పుచ్చుకుని,

"ఓ మేడమ్మినా ! మీకెట్లా కృతజ్ఞతలు చెప్పాలో తెలీడంలేదు ఈ కాగితం సూర్యకాంతి లాంటిది నా ఆలోచన్ని విస్తరింపజేసే అవకాశాన్ని కలిగిస్తుంది నా కళ్ళకు వెలుగునిస్తుంది ఎక్కువ వెలుగుతో నా కళ్ళు మిరుమిట్లుగొల్పుతున్నాయి, ఓ మినా ! మీకెంతో ఋణపడి వున్నాను" అన్నారు

ఆయన గొంతు గంభీరంగా మారింది " మీకు గానీ మీ వారికిగానీ ఎటువంటి పనికావలసివచ్చినా ఈ అబ్రహాం వాన్ హెల్సింగ్‌కు తెలియచేయండి, చేస్తాడు ఒక స్నేహితుడుగా మీకు సహాకారాన్నివ్వడానికి నేనెంతో సంతోషంగా ఒప్పుకుంటాను మీరు ఏంచెయ్యమన్నా చేస్తాను జీవితంలో చీకటి వెలుగులుంటాయి మీరు నా జీవితానికి వెలుగువంటి వారు మీరు మీ భర్తతో సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుదురు గాక !"అన్నారు

"డాక్టర్, నన్ను అతిగా పొగిడేస్తున్నారు, నాగురించి మీకు తెలియదనలు" అన్నారు

"మీగురించి నాకు తెలియదా ? ముసలాడ్ని నాకు తెలీకపోవడమేమిటి ? నా జీవితంలో నేనెందరో మగాళ్లను, ఆడవాళ్లను చూసాను మీ డైరీ చదివిన తర్వాత మీ రెంతమంచివారో తెలిసింది మీరు డైరీ నాకోసం రాసిపెట్టారు ఆడైరీలో వున్నదంతా నిజం మీరు లూసీకి రాసిన ఉత్తరంలో, మీ పెళ్లి గురించి, జోనాథన్‌పై మీరు తీసుకున్న బాధ్యత గురించి చదివాము ఇక మీరెలాంటివారో ఏమిటో నాకు తెలియదంటారా ? ఓ మేడమ్ మినా ! మంచి అమ్మాయిలు తమ జీవితాల్లో జరిగే, ప్రతినిముషం గురించి, ప్రతి గంట గురించి, ప్రతి రోజు గురించి చెపుతారు మనసుని ఎంతో సచ్ఛంగా వుంచుతారు మీ భర్త ఎంతో ఔదర్యంగల మనిషి మీరూ అంతే మీరు పనులు ఎంతో నమ్మకంగా చేస్తారు నమ్మకంతో చేసేవారికి అపజయం వుండదు అవును, ఇప్పుడు మీ భర్త ఎలావున్నారు ? కులాసాయేనా ? ఆయన జ్వరం అంతాపోయిందా ? ఇప్పుడు ఆయన స్థైర్యంగా వుండగలుగుతున్నారా " అన్నారు

"ఆయన దాదాపు కోలుకున్నట్టేగానీ, ఈ మధ్య మిస్టర్ హాకిన్స్ పోవటంవల్ల బాగా దెబ్బ తిన్నారు" అన్నాను

"అవునవును ఆ విషయం నాకు తెలుసు మీరు వ్రాసిన చివరి రెండు ఉత్తరాల్లో దానిగురించి వుంది." అన్నారు మధ్యలో

"మళ్ళీ మొన్న గురువారం మరో దెబ్బ తగిలింది "

"మళ్ళీనా ? మెదడు జ్వరం వచ్చిన తర్వాత, మళ్ళీ మరో మానసికమైన దెబ్బ తగలటమా ? అది మంచిది కాదు ఇంతకీ ఆ దెబ్బ ఎటువంటింది ?" అన్నారు

"తాను ఎవరో ఒకర్ని తలుచుకుని భయపడుతుంటాడు ఆ ఒకర్ని మొన్న చూసానని అనుకుంటున్నాడు అతని మూలంగానే జోనాథన్ మెదడు జ్వరం వచ్చింది" అన్నాను అన్ని విషయాలు ఆయనకు గబగబా చెప్పేసాను జోనాథన్‌ని తలుచుకోవటం గురించి, అతను అనుభవించిన భయంకర సంఘటనల గురించి, భయాలతో నిండిన అతని డైరీ గురించి అన్నిటి గురించి చెప్పాను ఏదో ఒక ఆవేశంలో అన్నీ చెప్పేశాను నా మోకాళ్లమీద కూలబడి ఆయన చేతులు పుచ్చుకున్నాను నా భర్తను మళ్ళీ మామూలు మనిషిగా చెయ్యమని ప్రాధేయపడ్డాను ఆయన నా చేతులు పుచ్చుకుని పైకి లేవనెత్తారు సోఫాలో కూర్చోబెట్టారు నా ప్రక్కనే కూర్చున్నారు ఆయన చేతిల్లో నా చెయ్యి వుంచుకున్నారు ఎంతో సౌమ్యంగా ఇట్లా అన్నారు


"నా జీవితం మోడుబారింది నేను ఒంటరిగాడ్ని ఎప్పుడూ నా పనుల్లో జీవితాన్ని వెళ్లబుచ్చడంవల్ల నాకు స్నేహితులు కరువయ్యారు కానీ నా మిత్రుడు జాన్ సెవార్డు కబురంపటంవల్ల నేను ఇక్కడికి వచ్చి మీలాంటి గొప్ప మనుషులను, హృదయమున్న వారినీ కలుసుకోగలిగాను నన్ను నమ్మండి మీ మీద ఎంతో గౌరవంతో ఇక్కడికొచ్చాను మీరు నాకొక ఆశాదీపం నేను మీకు ఎటువంటి సహాయం చెయ్యడానికైనా సిద్ధంగా వున్నాను, మీ భర్త విషయంలో అతని బాధలేమిటో నేను తెలుసుకోగలను అతన్ని వాటి నుండి రక్షించగలను మళ్ళీ అతన్ని ఒక స్థయిర్యంగల వ్యక్తిగా తయారుచేసి మీ జీవితంలో సంతోషాన్ని తేగలను ఇక మీరు భోంచెయ్యండి మీరు కాస్త ఆతృతగా కనిపిస్తున్నారు జోనాథన్‌కి మీరలా కనిపించకూడదు అతను బాధ పడతాడు హాయిగా భోంచేసి కులాసాగా వుండండి మీరు లూసీ గురించి అంతా చెప్పారు ఇంక ఎక్కువగా చెప్పి మీరు బాధ పడొద్దు ఎగ్జిటర్‌లో నేను ఈరోజు వుంటాను మీరు చెప్పిన విషయాలమీద ఆలోచించాలి ఏవైనా సందేహాలొస్తే మిమ్మల్ని అడుగుతాను జోనాథన్ బాధలు ఏవైనా వుంటే మీరు నాకు తెలియజేయండి అయినా ముందు భోంచెయ్యండి తర్వాత అన్నీ చెబుదురుగానీ "


భోజనం ముగించి ఇద్దరం డ్రాయింగ్‌రూంలోకి వెళ్లాం అక్కడ ఆయన అన్నారు


"ఇప్పుడు జోనాథన్ గురించి చెప్పండి "

ఇంత గొప్ప వ్యక్తి ముందు జోనాథన్ విషయం చెప్పాలనిపించేసరికి నాకు భయమేసింది, నన్ను ఒక తెలివి తక్కువ దద్దమ్మగానూ, జోనాథన్‌ని ఒక పిచ్చివాడ్నిగానూ అనుకుంటారేమోనని అతను రాసిన డైరీలో అన్నీ వింత విషయాలేగా మరి

తెలుగుదేశం పార్టీ మిమిక్రీ కాసెట్‌లని చేసిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శ్రీ ఎం ఆర్ ప్రసాద్‌ని ఇటీవల గుంటూరుజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల తరపున సన్మానించి మొమెంటో బహూకరిస్తున్న ఆం ప్ర సాంఘిక, మహిళా, శిశుసంక్షేమ శాఖామంత్రి శ్రీమతి కె ప్రతిభా భారతిని చిత్రంలో చూడవచ్చు







మొత్తానికి ఆయనెంతో నమ్మకంగా అడిగిన తర్వాత నేను చెప్పాను

"డాక్టర్ వాన్ హెల్సింగ్, నేను మీకు చెప్పబోయే విషయాలు చాలా హాస్యాస్పదంగా వుండొచ్చు మీరు నమ్మనుగానీ, నా భర్తనుగానీ చూసి నవ్వకూడదు మరి నిన్నట్నించి నేను సందేహ వస్థలో వున్నాను, ఈ విషయాలు మీకు చెప్పాలా వద్దా అని నేనే కొన్నివిషయాలు పూర్తిగా నమ్మటం లేదు కాబట్టే దయచేసి మీరు నన్ను పిచ్చిదానిగా జమకట్టి నవ్వకుండా వుండాలి"

"ఓ డియర్ మినా! నేను ఇక్కడికి ఎందు కొచ్చానో తెలిస్తే, మీరే నన్ను చూసి నవ్వుతారు ఇతర్ల కష్టకాలని తక్కువగా అంచనా కట్టకూడదని నేను జీవితంలో నేర్చుకున్నాను, అది ఎంత వింత విషయమైనాసరే నా బుర్ర ఎప్పుడూ ఆలో చిస్తూనే వుంటుంది సాధారణ విషయాల గురించి కాదు, అసాధారణ విషయాల గురించి ఎంత అసాధారణ విషయాలంటే, అవి పిచ్చివా లేక అత్యంత మేధస్సుతో కూడుకున్నట్టివా అన్న సందేహం కలిగించేవి కాబట్టే మీరు చెప్పొచ్చు" అన్నారు ఆయన

"మంచిది డాక్టర్! నా ఆలోచనలకు మీరు కొంత విలువ ఇస్తున్నందుకు చాలా కృతజ్ఞురాల్ని. మీరు అనుమతిస్తే, మీరు చదివేందుకు ఒక కాగితం ఇస్తాను. చాలా పెద్దది, అయినా టైపు చేసిందే. అది చదివితే మీకు జోనాథన్ బాధలు అర్థమౌతాయి. అతను విదేశాల్లో వున్నప్పుడు రాసిన డైరీని నేను కాపీ చేసాను వాటిలోని విషయాలు చెప్పేందుకు నాకు ధైర్యం చాల్లంలేదు. మీరంతట మీరే చదువుకుని చూడండి. తర్వాత దయచేసి మీ అభిప్రాయం చెప్పండి" అన్నాను

"తప్పకుండా" అన్నారాయన. టైపు చేసిన కాగితాలు ఆయనకిచ్చాను "రేపు ఉదయం వీలైనంత తొందరగా వచ్చి మిమ్మల్నిద్దర్నీ కలుస్తాను వీలైతే" అన్నారు.

"జోనాథన్ పదకొండున్నరకి వస్తారు. మీరు భోజనానికి ఇక్కడికి తప్పకుండా రండి అతన్ని కలవచ్చు. మీరు 3–34 గంటల రైలుకు వెళ్ళొచ్చు. ఎనిమిది లోపు మీరు పాడింగ్‌టన్ చేరు కుంటారు" అన్నాను రైళ్ళ రాకపోకల వేళల గురించి నాకున్న పరిజ్ఞానానికి ఆయన ఆశ్చర్య పోయారు జోనాథన్ హడావిడిగావుండే సమయంలో సహాయపడేందుకు, ఎగ్జిటర్ నుంచి ఏయే బళ్ళు వెళతాయో తెలుసుకుని వుంచాను ఆ విషయం ఆయనకు తెలీదు కదా!

ఆయన కాగితాలు తీసుకుని వెళ్ళిపోయారు నేను కూర్చుని ఆలోచిస్తూ, ఆలోచిస్తూ వుండి పోయాను, ఏవిటో తెలీకుండా

వాన్ హెల్సింగ్ మినా హార్కర్‌కు రాసిన ఉత్తరం

సెప్టెంబర్, 25,

సమయం ఉదయం గం 6 లు

డియర్ మేడమ్ మినా,

మీ భర్త రాసిన అద్భుతమైన డైరీ చదివాను మీరు నిశ్చింతగా నిదురపోవచ్చు ఎంతో వింతగానూ, భయంకరంగానూ వుంది, నిజమే! దీని విషయమై నా జీవితాన్ని పణంగా పెట్టదల్చుకున్నాను ఇతర్లకు ఈ విషయం చెడ్డ భయంకరమైనా, మీకూ మీ భర్తకూ కాదు అతను చాలా మంచివాడు, ఒక వ్యక్తి కోటగోడదిగి ఆ గదిలోకి, రెండోసారి కూడా వెళ్ళగలిగాడంటే, అతను అంత తేలిగ్గా మతి భ్రమణం పొందే మనిషి కాదు నా అనుభవం మీద చెపుతున్నాను అతని మెదడు, గుండె గట్టిగా వున్నాయి ఈ విషయం అతన్ని నేను చూడ కుండానే నమ్మకంగా చెప్పగలను కాబట్టే మీరు నిశ్చింతగా వుండండి మిగతా విషయాల గురించి అతన్ని కొన్ని ప్రశ్నలు అడగాలి ఈ డైరీ చదివాక నాకే బుర్ర తిరిగిపోతోంది, ఆలోచనల్తో మిమ్మల్ని ఈ రోజు చూడటానికి వస్తాను"

మీ విశ్వాసపాత్రుడు

అబ్రహాం వాన్ హెల్సింగ్

మినాహార్కర్ వాన్‌హెల్సింగ్‌కు రాసిన ఉత్తరం

సెప్టెంబర్, 25

సాయంత్రం గం 6–30 లు

మై డియర్ డాక్టర్ వాన్‌హెల్సింగ్

మీ ఉత్తరానికి ఎంతో కృతజ్ఞురాల్ని మీరు నాకు ఎంతో విలువ ఇస్తున్నారు ఆ విషయాలే నిజమైతే, అబ్బ! ఈ ప్రపంచంలో ఎంత భయం కరమైన విషయాలు ఉన్నాయా అనిపిస్తోంది ఆ రాక్షసుడు లండన్‌లోవున్నట్టు తెలుసుకుంటే ఎంతో భయంగా వుంది! ఊహించుకోడానికి కూడా భయం వేస్తోంది ఇది రాస్తుండగా, జోనాథన్ దగ్గర్నించి ఇప్పుడే ఒక 'వైర్' వచ్చింది లాన్‌సెస్టన్‌కు సాయంత్రం గం 6 25 లకు బయలుదేరి గం 10 18 ల కల్లా ఇక్కడ వుంటాడని దాని సారాంశం అట్లా యితే, నేను రాత్రికి భయపడుతూ గడపాల్సిన పని లేదు మీరు ఉదయం ఎనిమిది గంటలకే ఇక్కడకు వస్తే బావుంటుంది, మీకు ఇబ్బంది లేనట్టయితే మీకు పనివుండి వెళ్ళిపోవాల్సివస్తే గం 10 30 ల రైలుకు వెళ్ళొచ్చు అది అయితే మీరు గం 2 35 కల్లా పాడింగ్‌టన్ చేరుకోవచ్చు మీరు మళ్ళీ ఉత్తరం రాయనక్కర్లేదు మీరు రాయకపోతే వస్తున్నట్టే లెక్క

మీకు విశ్వాసపాత్రమైన స్నేహితురాలు

మి.హార్కర్

[ఇంకా వుంది]

మరబొమ్మలు

నగలు — నాణ్యాలు అక్కర్లేదు

నడిచేందుకు బంగారు బాటలు అసలక్కర్లేదు

నవ్వేందుకు—ఏడ్చేందుకు కాస్త

'స్వేచ్ఛ' వుంటే చాలు

నలుగురిలో మనం 'మరబొమ్మలం'

కాకుంటే చాలు

– శ్రీమతి న్యాయపతి కమలారాంజీ

ఆదర్శాల ఆంతర్యం

బచ్చు దేవకీదేవి



పరంధామయ్య మాస్టారు దీర్ఘంగా నిట్టూరుస్తూ కుర్చీలో కూలబడిపోయినట్లయినారు ఆయన ముఖంలో నిరాశ నిస్పృహ అలసట భాష్యం చెప్పలేని బాధాతరంగాల వీచికలు స్పష్టంగా కానవస్తున్నాయి.

చేతిలో వుత్తరం రెపరెపలాడుతోంది ఏ ఎనిమిదోసారో చదవనారంభించారు "మహారాజశ్రీ నాన్నగారికి నమస్కారములు! పద్మకు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని విని సంతోషించాను కాని ఈ విషయంలో మాత్రం మీరు నానుంచి యేమాత్రం ఆర్థిక సాయాన్ని ఆశించినా అది నిరాశే అవుతుంది నాకు మీరు చెప్పించిన ఈ మాత్రపు చదువుకు నాకు లభించిన ఈ వుద్యోగం నా భార్యాబిడ్డల్ని పోషించుకోడానికే అంతంత మాత్రంగా వుంది అయినా మీరు పొరబాటు చేశారని నిర్భయంగా అంటాను ఎందుకంటే పద్మ పుట్టినపుడే దాని పేరున బ్యాంకులో ఎక్కౌంటు ఓపెన్ చేసి వున్నట్లయితే ఈనాడు మనకింత బాధ వుండేదికాదు దాని పెళ్లి ఓ పెద్ద సమస్య అయ్యేదీ కాదు కాబట్టి మీరు చేసిన ఆ పొరబాటు నేను చెయ్యదల్చుకోలేదు ఇంతే నేను చెప్పేది మీ కోడలు పిల్లలు కులాసాగా వున్నారు అమ్మను పద్మను అడిగానని చెప్పండి" రామం

వంటింట్లోనుండి యివతలికి వచ్చిన పార్వతమ్మగారు భర్త చేతిలో ఉత్తరం చూడగానే "ఏమండీ! పెళ్లివారి దగ్గర్నుండేనా? ఏమన్నారు?" కొండంత సంబరంగా అడిగింది ఆమె కంఠంలో మేళవించిన ఆత్రుత ఆనందం గమనించిన పరంధామయ్యగారు పేలవంగా నవ్వుతూ "కాదులే పార్వతీ! అబ్బాయి రాశాడు" అన్నారు

"అలాగా! ఏవిటట? విశేషాలు వున్నాయా?" పెళ్లివారి దగ్గర్నుండి కాదన్న నిరాశ అబ్బాయి రాశాడన్న ఆశ మాతృ హృదయంలో క్షణంసేపు కొట్టుమిట్టాడింది

"మామూలే! అంతా కులాసాట" నిర్లిప్తంగా అన్నారాయన "అయితే" అర్థోక్తిలో ఆగిపోయిన ఆమెలోని ఆ భావం వెనక దాగిన వేదన అర్థం చేసుకున్నట్లుగా చిన్నగా తల పంకించి "నేనలా వెళ్ళొస్తాను" అంటూ చిలక్కొయ్యకు తగిలించిన కండువా దులిపి బుజాన వేసుకుని బైటకు నడిచారు

కొడుకు రాసిన విషయాలే మనసులో నెమరు వేసుకోసాగారు "బ్యాంకు బ్యాలెన్సు లేకపోవడం హుం తన పొరబాటు ఆ పొరబాటు తను చెయ్యడు నా బడిపంతులు జీతంలో సంసారం అంతంత మాత్రంగా వెళ్ళుకు రావడం తనను ప్రయోజకుడుగా నిలబెట్టడం తన పొరబాటా.. ఏమిటో" విరక్తిగా నవ్వుకుంటూ కాళ్లు తీసు కెళ్లిన వైపుకు నడవ సాగారు గమ్యంలేని బాటసారిలా

పోస్టాఫీసు దగ్గరకొచ్చేసరికి ఎందుకో పేపరులో వార్తలు చూడాలనిపించి ఆగిపోయారక్కడ పోస్టులో వుత్తరాలన్నీ విడివిడిగా యేంచి పెట్టుకుంటూ వారి ధోరణిలో వున్నారు పోస్టు మేస్టారు పేపరు చూస్తున్న పరంధామయ్యగారి దృష్టిని ఆకర్షించిందో విషయం కుతూహలంగా మరోసారి మరోసారి చదివి ఆ వివరాలన్నీ ఆకళింపు చేసుకుని ఆ తాలూకు అడ్రస్ రాసుకున్నారు నోట్‌బుక్‌లో తృప్తిగా సంతోషంగా యింటి ముఖం పట్టారు అంతకు ముందున్న ముభావపు నీడలు మరుగున పడిపోయాయి

"ఏవండీ అబ్బాయి అలా రాశాడేవిటండీ మరయితే పద్మ పెళ్లి" బేలగా అన్నారు పార్వతమ్మగారు.

"అదంతే పార్వతీ! కాలమహిమ! నా భార్య నా పిల్లలు నా సంసారం అనుకుంటూ తన చుట్టూ తానే ఓ పరిధిని సృష్టించుకుంటున్నారు నేటి సమ సమాజ నిర్మాతలు. తల్లిదండ్రులు తమను కనిపెంచి పెద్దజేసి ప్రయోజకులుగా చేయడం పెద్దవారి బాధ్యతగా భావిస్తున్నారే తప్ప తిరిగి ఆ తల్లిదండ్రులను ఆదుకోవాలని భావించడం లేదు అది తమ బాధ్యత అని గుర్తించడం లేదు ఏం చేస్తాం? అయినా ఆ ధర్మాన్ని పెద్దలు ఆనాడు నిర్ణయించిందేలే" విరక్తిగా ఆవేదనగా అన్నారు,

"అదేవిటండీ? పిల్లలు పెరిగి పెద్దవారయ్యాక కన్నవారిని ఆదుకోవద్దని ఏ ధర్మం బోధిస్తుందండీ?" అమాయకంగా అన్నారామె

"పిచ్చిపార్వతీ! మూడు ముళ్లు వేస్తేగాని

పెళ్ళికాదని అందరికీ తెలుసు కాని ఆ మూడు ముళ్ళ వెనకగల అర్థం ధర్మసూక్ష్మం ఎందరికి తెలుసునంటావు ?''— అర్థంకానట్టు చూచిందామె

''ఒక ముడి భార్యాభర్తల మధ్య బంధం, ఆ అనుబంధం గట్టిగా విడదీయరానిదిగా వుండాలి కనుకనే మొదటి ముడి గట్టిగా వేస్తారు ఇక రెండవది భార్యాభర్తలకు సంసారానికి ఇది కూడా ఇద్దరూ కలిసి మెలిసి సహజీవనాన్ని సాగిస్తూ కష్టాల్లోనూ సుఖంలోనూ పాలు పంచుకుంటూ సంసార ధర్మాలను నిర్వర్తించుకొంటూ వుండేందుకు గుర్తు అందుకే రెండో ముడి కూడా గట్టిగానే వేస్తారు మూడవది పిల్లల తోడిది వాళ్లను కనిపించి పెద్ద చేసి వారికో బాట ఏర్పరచగలగడమేగాని వారిని శాసించే అధికారం మనకెక్కడిది? అందుకనే మూడో ముడి వదులుగా వెయ్యమంటారు— అయినా పిల్లల భుజం దాటాక స్నేహితులుగా అనుకోవాలి గాని వారిపై అధికారులం అనుకోకూడదు— మనకేం తక్కువ పార్వతీ! నీకు నేను నాకు నువ్వు మనకు మనమే తోడు ఇంక పద్మ పెళ్ళి జరిగిపోతే మనకు నిశ్చింతేగా! ఇదుగో! ఈ కుర్రాడు కట్నం తీసుకోడట! పేపర్లో వేశారు యీరోజే వారికి వుత్తరం రాస్తాను ఆపైన భగవంతుని దయ'' నిర్వికారంగా అన్నారు

భర్తలోని ఆ తాత్విక చింతనకు నివ్వెరపోయిందామె ''ఎప్పుడూ పిల్లలకు పాఠాలు చెప్పడం యేవేవో కాగితాలు పుస్తకాల గొడవే తప్ప యితర

చింతనలేని ఆయనలో ఇంతటి గొప్ప మేధా సంపత్తి వుందా!'' అని ఆశ్చర్యపోతూ నోరు వెళ్లబెట్టి చూస్తూ నిలబడిపోయిందామె

*   *   *

''పరంధామయ్యగార్కి—మీ వుత్తరం చేరింది మీరు వ్రాసిందాన్ని బట్టి మాకు మీ సాంప్రదాయం వగైరాలు అనుకూలమే! గుణవంతురాలు బుద్ధి మంతురాలు అయిన మీ అమ్మాయిని మా అబ్బాయికి చేసుకోడానికి ఎట్టి అభ్యంతరం వుండబోదు అందచందాల గురించి పెద్దగా ఆశలేని మాకు లక్ష్మీదేవిలాటి మీ అమ్మాయిని ముందుగా చూడాలని కూడా ఆశించడం లేదు నేను చెప్పబోయే ఈ ఒక్క షరతుకు మీకు అంగీకారమైతే మన మధ్య యెలాటి ఆటంకాలు వుండవని మనవి చేస్తున్నాను మా అబ్బాయి కట్నం తీసుకోడు తన ఆశయానికి కట్టుబడి నిలబడతాడు అది అందరకూ సమ్మతమే! మా అబ్బాయి రిసెర్చి చెయ్యాలని ఫారెన్ వెళ్లాలని పి హెచ్‌డి రావాలని డాక్టరేట్ తెచ్చుకోవాలని మాత్రం చాలా వుబలాటపడిపోతున్నాడు అదే వాడి పట్టుదల ఈ విషయంలో మీకు సమ్మతమైతే వచ్చి అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చు మా అబ్బాయి ఆశయానికి ఆదర్శానికి అంగీకరిస్తే తాంబూలాలు పుచ్చుకోడానికి మేము సిద్ధమే!''

— మీ కాబోయే వియ్యంకుడు
''మాధవరావు''

పరంధామయ్యగారు నిర్వేదంగా నవ్వుకున్నారు ''ఆదర్శాల పేరిట, ఆశయాల పేరిట అబ్బాయిల

ఆదర్శాల ఆంతర్యం

కోరికలు'' 'ఇంటిపేరు కస్తూరివారు'. బళ్లో చదువుకున్ననాటి సామెత గుర్తువచ్చిందాయనకు

''ఆడపిల్లలకు పెళ్లి అంత ముఖ్యమా! అసలు ఈ వివాహ వ్యవస్థ యెందుకింతగా మార్పు చెందుతోంది? మధ్య తరగతివారు కూతురు వివాహం గురించి యెంతగా వ్యథ చెందుతున్నారో? అసలు ఆడపిల్లను కనడం వీళ్ల తప్పు ఆడపిల్లగా పుట్టడం వాళ్ల తప్పుగా భావించేలావుంది అస్తవ్యస్తపు వాతావరణం అసలు ఆడదాన్ని అన్నివేపులా బంధించివేస్తున్న యీనాటి సాంఘిక కట్టుబాట్లు నేనే మగాడినై పుట్టివుంటే నాన్నగారిని యింత బాధ పెట్టకపోదును పైగా చేదోడుగా వుండడం జరిగేది కనీసం తనకు చదువు చెప్పించినా యెలాగోలా యేదో ఉద్యోగంచేసి అయినా పెద్దవారిని రిటైరయిన ఆయన్ను ఆదుకోగలిగేదాన్ని'' తన నిస్సహాయతకు తండ్రి వ్యధాపూరిత అవస్థకు తీవ్రంగా కుమిలిపోసాగింది పద్మ

''నమస్కారం మాస్టారూ!'' పడక్కుర్చీలో కూర్చుని శూన్యంలోకి చూస్తున్న పరంధామయ్య గారు తుళ్లిపడ్డట్టయ్యారు ప్రతి నమస్కారం చేస్తూనే కనుబొమలు ముడివేశారు ''నేను నేను మాస్టారూ! గుర్తుపట్టలేదా?'' ఆప్యాయత ఆనందం తొణికిసలాడుతున్నాయా కంఠంలో

వయసుతోబాటు జ్ఞాపకశక్తి గూడా సన్నగిల్లిన మాస్టారు 'ఎవరు బాబూ' కళ్లపైగా చేతిని అడ్డుపెట్టుకుని నిశితంగా పరిశీలిస్తూ అడిగారు

''నేనండీ! ప్రసాదును గుర్తువచ్చానా?'' తనను తాను పరిచయం చేసుకున్నడా వ్యక్తి

''ఓహో! నువ్వటోయ్ రా! రా! కూర్చో! ఆ ఏవిటీ బాగున్నావా? ఏం చేస్తున్నావు? యే వూళ్లో వున్నావు?'' ప్రశ్నల వర్షం కురిపించారు ఆ వ్యక్తిని గుర్తుపట్టిన ఆనందంతో అతన్ని ఆహ్వానిస్తూనే

''ఇదుగో! కాసిని మంచినీళ్లు తీసుకురా పార్వతీ! మన ప్రసాద్ వచ్చాడు'' మాటల్లో సంతోషాన్ని వ్యక్తం చేశారు ఆగంతకుడు చిరునవ్వు నవ్వుతూనే ''నేను పెద్దపోస్టులోనే వున్నాను మాస్టారూ! ఈ రోజు పనిమీద బస్తీకి వచ్చాను దగ్గరే గదాని మిమ్మల్ని చూసిపోదామని వచ్చాను'' నమ్రత, నిదానం, వినయం, విధేయత తూచి తూచి మాట్లాడుతున్న ఆ మాటల ధోరణి ఆ కంఠంలోని గంభీరత, ఆ వెనకగల సంస్కారం లోపల గదిలో వున్న పద్మను ఇవతలికివచ్చి చూచేలా చేశాయి ఆకర్షణీయమైన ముఖం, విశాలమైన నుదురుపైకి దువ్విన క్రాపు, ఖరీదయిన బట్టల్లో అంతకంటె నిండుదనం నింపుకున్న ఆ 'మూర్తి' కన్నెపిల్ల హృదయం క్షణకాలం స్తంభించినట్లె అయింది

''అబ్బ! ఎంత బాగున్నాడో! అచ్చం సినిమా హీరోలావున్నాడు'' అనుకోకుండా వుండలేకపోయింది మొన్న తనను చూడడానికి వచ్చిన పెళ్లికొడుకును ప్రసాదుతో పోల్చి చూసుకుంది మనసులో ఏదో వెలితి చెప్పలేని ఆవేదనతో వెనుదిరిగింది నిట్టూరుస్తూ అప్రయత్నంగా అటు చూచిన ప్రసాదు ''యెవరు మాస్టారూ ఆ అమ్మాయి?''

> ### ''గోడమీది మనిషి''
>
> బెర్లిన్ నగరాన్ని రెండుగా విభజిస్తూ ఒక అడ్డుగోడను నిర్మించారు దీనిని ఇతివృత్తంగా తీసుకుని ప్రముఖ జర్మన్ దర్శకుడు రేనార్డ్ హాఫ్ ఒక చిత్రాన్ని నిర్మించాడు దీని పేరు 'గోడమీద మనిషి' ఇది ఒక తూర్పు బెర్లిన్ నివాసి కథ తూర్పు బెర్లిన్‌లో తను పొందలేని దేదో పొందాలనే ఆరాటంతో పశ్చిమ బెర్లిన్‌లోనికి పారిపోవాలని ప్రయత్నిస్తాడు కానీ ఆ ప్రయత్నంలో విఫలమై పోలీసుల చేతికి చిక్కి జైలు పాలవుతాడు చివరికు పశ్చిమ బెర్లిన్ చేరుకుని అక్కడ తను పోగొట్టుకున్న దేదో తెలుసుకుంటాడు ఈ ప్రయత్నంలో రెండు వైపులా పోలీసులు ఒకే రకంగా కన్పిస్తారు ఇద్దరూ అతడిని తమ ఏజెంట్‌గా ఉపయోగించు కోవాలని ప్రయత్నిస్తారు కానీ అతను ఎటువంటి ఆసక్తి చూపడు
>
> ఇది జర్మను చిత్రరంగంలో ఒక సంచలనాన్ని రేకెత్తించింది విమర్శకులు దీనిని అత్యుత్తమ చిత్రంగా పరిగణించారు

కళ్ళు పెద్దవిచేస్తూ అడిగాడు ''పద్మబేబీ! అప్పుడు చిన్నపిల్ల'' కొన్ని సంవత్సరాల క్రితం నాటి దృశ్యాలు కదులాడసాగాయి వారిలో

పలకమీద లెక్కచేసాడు ప్రసాదు తప్పు చేసాడు అయినా మాస్టారు ఆ అబ్బాయిని కొట్టలేదు ''ఒరేయ్! ఈ లెక్క ఎలా చెయ్యాలిరా? అంటే హెచ్చవెయ్యాలా? భాగించాలా? తీసివెయ్యాలా? కూడిక చెయ్యాలా?'' లాలనగా నెమ్మదిగా అడిగారు జవాబు చెప్పలేకపొయ్యాడా కుర్రాడు

''అది కాదురా — మీ యింట్లో డబ్బాలో పదిహేను కేజీల బియ్యం వున్నాయి అనుకో — అందులోనుండి మూడు కిలోల బియ్యం తీసి వాడేశారు యింకా యెన్ని బియ్యం వుంటాయి?''

''పన్నెండు కిలోలండి' రకీమని చెప్పాడు మాస్టారి ముఖం వికశించింది ''కరెక్ట్! అయితే అది నీకు ఎలాచేస్తే ఆ జవాబు వచ్చిందీ?''

''హెచ్చవేస్తే'' తడుముకోకుండా చెప్పాడు వాడు ఒక్కక్షణం నిశితంగా వాడి ముఖంలోకి చూచారాయన భయం అమాయకత్వం తప్ప నిర్లక్ష్యం మాత్రం కనిపించలేదు ''ఒరే ప్రసాదూ! మీ అమ్మ కష్టపడి నువ్వేదో వుద్ధరిస్తావని నిన్ను చదివిస్తోంది నీ చదువేమో యిలా అఘోరిస్తోంది కొంచెం శ్రద్ధగా చదువుకోవాలిరా'' జాలిగా ఆర్తిగా వాడి వెన్నుమీద చెయ్యివేసి నిమిరారు పలకమీద ఆ లెక్కచేసి చూపించారు

ఆ ఆప్యాయతకు, ఆదరణకు కరిగిపోయాడు ప్రసాదు లంతక్రితం వేరే మాస్టారి దగ్గర చదువుకునేవాడు తల్లి అందరూ యిచ్చినంత జీతం ఇవ్వలేక ''ఈ నెలకింత'' అన్నట్లుగా చేతులో పెట్టేది 'ఏదో పేదోల్లం బాబూ దయ దల్చండి' అనేది ఆ మాస్టారికి జాలి సానుభూతికి బదు...



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

మధ్యస్థులు - మధ్యవర్తులు

కొందరు ఒకేపక్షాన్ని మరికొందరు మరొక పక్షాన్ని చేరి వాదవివాదాలు జరుపుతున్నప్పుడూ, పోట్లాడుకొంటున్నప్పుడూ ఏ పక్షానికీ చెందక "వారెలా పోట్లాడుకుంటే మనకేమిటి?" అని ఉపేక్షించి తటస్థంగా ఉన్నవారు మధ్యస్థులు తగువులాటలూ, వాద వివాదాలూ జరుగుతున్నప్పుడు ఉద్రేకాన్ని తగ్గించి, రెండు పక్షాలవారికీ సంధి కూర్చడానికి ప్రయత్నించేవారు మధ్యవర్తులు తమప్రయత్నం ఫలించక పోయినా శాయశక్తులా ప్రయత్నించడం మధ్యవర్తుల స్వభావం మధ్యస్థులు ఇలాంటి వాటితో జోక్యం కలుగజేసుకోకుండా ఉండడం వల్ల, వారిది సంకుచిత స్వభావమని ఇతరులు అనుకుంటారు అయితే వారందరూ పోట్లాటలను చూచి వినోదించేవారు కారు వారిలో సహృదయులూ ఉంటారు తగువులాటలు నివారించవలెననే కోరిక వారికున్నా "మనంచెప్తే వినే మనుషులుకారువీరు చెప్తే ప్రయోజనం ఏమిటి?" అనే సంకల్పంతోనేవారు ఉపేక్ష వహిస్తారని అనుకోవచ్చును

కొన్నివిషయాలలో మధ్యస్థులుగా ఉండడం మేలేకలిగిస్తుందని చెప్పవలసి ఉన్నది ఇద్దరి మధ్యా తగాదా వచ్చినప్పుడుగాని, అభిప్రాయ భేదాలు వచ్చినప్పుడుగాని– ఆ యిద్దరికీ విశ్వాస పాత్రుడైన వ్యక్తిని చేరి, వారు తమ తమ విషయాలు చెప్పి, న్యాయంచూడాలనిచెప్పినప్పుడు మధ్యస్థునిస్థితి గొంతుకలో పచ్చి వెలక్కాయ చిక్కుకొన్నట్లు ఉంటుంది ఒకరికనుకూలంగా చెప్పితే యింకొకరు, తమ ఆప్తుడే తనకు అన్యాయం చేసినట్లు అభిప్రాయపడతారు అట్టి స్థితిలో–ఇద్దరిమాటలూవిని తటస్థంగా ఉండిపోతే గౌరవం దక్కుతుంగి అది వారిద్దరూ సమాధానానికి రావడానికిక్కూడా దోహదం ఇస్తుంది దంపతుల విషయంలోనూ ఇంతే భార్యాభర్తలకు విశ్వాసపాత్రుడైనవాడు వారి వాదాలను వినికూడా తటస్థంగాఉంటే, వారు మామూలుస్థితికి చేరుకోవడం చాలా చోట్ల కనిపిస్తుంది ★

ప్రసాదుపై కక్ష పెరుగుతూ వచ్చింది తెలియక ఏదైనా అడిగితే జవాబు చెప్పకపోగా 'నువ్విచ్చే జీతానికి ఈ చదువు చాల్లే'' అని కసురుకునేవాడు

దాంతో అసలు ప్రసాదు ఆయన్ను అడగడమే మానుకున్నాడు తనకు చేతనైన విధంగా చేసి చూపించడమేగాని ఆయన చెప్పడం జరగలేదు మళ్ళీ! పైగా టీచర్లంటే ఒక విధమైన నిరసన భావమే తప్ప గౌరవ భావం కలగలేదా చిన్ని మనసులో యిపుడు పరంధామయ్య మాస్టారు అభిమానంతో దగ్గర కూర్చోపెట్టుకుని లాలించి ప్రతి లెక్క ప్రతి విషయం వివరించి అర్థం అయ్యేలా చెప్పి తిరిగి ఆ కుర్రవాడిచేత చెప్పించి గాని తృప్తిపడేవారు గాదు మాస్టర్లకు కూడా ఇంతటి ఆప్యాయత ఆదరణ వున్నాయని వుంటాయని తెలియని ప్రసాద్ అంతరంగం సంతోషంతో పులకించిపోయింది

ఏదైనా తెలియనిది అడిగి విశదంగా చెప్పించుకొనేవాడు చెప్పిన దాన్ని అత్యంత శ్రద్ధగాను ఆసక్తిగాను విని భావాన్ని జీర్ణించుకొనేవాడు మాస్టారు జీతం అస్సలు తీసుకునేవారు కాదు పైగా తనకు చేతనైన సాయం చేసేవారు

ప్రసాదు యెప్పుడైనా యివ్వబోతే "మీ అమ్మ కష్టపడి సంసారం పోషిస్తోందిరా! ఆ కష్టంలో నుండి యింకా నేనేం పిండుకు తింటాను రా? వున్న వాళ్ల దగ్గరయితే జీతం తీసుకోవచ్చుగానీ నీ కోసం నేను పెట్టుబడి పెట్టే నష్టపోయిందేం లేదులే! నాకు చేతనైన సాయం చేస్తున్నానంతేగా'' అనేవారు పైగా తన పిల్లలు పాత బట్టలు వాళ్ల కుటుంబ సభ్యులకిచ్చి 'నేను కొత్తబట్టలు కుట్టించి యివ్వలేని అశక్తుడిని రా' అని తన స్థితికి తనే కించపడుతూ బాధ పడేవారు

ఆనాటి ఆ అభిమానానికి కృతజ్ఞతలు చెప్పుకోవాలని కూడా తెలియని చిరుతప్రాయం ప్రసాదుది

గురు శిష్యులు ఇరువురికి గతం తలంపుకు వచ్చి ఒక్కసారి నిట్టూర్చి ఒకరివైపొకరు తృప్తిగా చూచుకున్నారు "ఆనాటి అమాయకపు కుర్రవాడు ఈనాడు యెంత వాడైనాడు గొప్ప హోదాలో వుండి కూడా చిన్ననాటి బడి పంతుల్ను మర్చిపోకుండా వచ్చాడంటే అతని సంస్కారానికి సంతోషించాల్సిందే'' అనుకున్నారు పరంధామయ్యగారు

"ఆనాడు మాస్టారు శ్రద్ధ తీసుకుని చదివించకపోతే ఈనాడు తనింత ఉన్నత స్థితికి రాగలిగేవాడా! తన విజ్ఞత మాస్టారి చలవేగా ఈయనే దయదలచక పోయినట్లయితే తనీనాడు ఏ రిక్షావాలాగానో, కూలి చేస్తూ ఏ బస్టాండులోనో యే కొట్లోనైనా పద్దులు రాస్తూనో వుండేవాడేమో'' అనుకున్నాడు ప్రసాదు

"భోజనానికి లే బాబూ!'' పార్వతమ్మగారి పిలుపుతో వాస్తవంలోకి వచ్చాడు "మీ చల్లని చేతో ఎంత కాలానికి భోజనం చేశానమ్మా!'' అభిమానం నింపుకున్న నిండుమనసుతో అన్నాడు ప్రసాదు వెళ్లేముందు

* * *

"ఏవండీ! ఎప్పుడెప్పుడు పద్మ పెళ్లి చేద్దామా ఎప్పుడు గుండెలమీద చెయ్యి వేసుకు నిద్రపోదామా అని వుందండీ!'' దీనంగా అన్నారు పార్వతమ్మగారు

"కట్నం కోరని కుర్రాడు పేపర్లో ప్రకటించుకోడం కేవలం ఆదర్శం కోసమేగాని ఆంతర్యం ఆచరణలో మాత్రం శూన్యమే! కానీ యేం చేస్తాం! రిటయిరయిన పేద బడిపంతులు వచ్చే పెన్షన్‌తో యిల్లు గడవడమే అంతంత మాత్రంగా వుంటే వేలకువేలు కట్నాలు పోసి పెళ్లి చెయ్యాలంటే స్వార్థం వదిలి యెవరైనా ముందుకు రావాలిగా అన్నింటికీ దేవుడున్నాడులే పార్వతీ! నమ్మినవారికి యెప్పటికైనా చెరుపు లేదులే'' ఆవేదన అసహాయత కలబోసి అన్నారు

"ఏం దేవుడో! దేవుడికి కూడా డబ్బుగలవాళ్లంటేనే ప్రేమ ఖరీదైన పూజలు నైవేద్యాలు – మనలాంటివారి మొర ఆలకిస్తాడంటారా! మన పూజలు ఫలిస్తాయంటారా? డబ్బుంటేనే కదండీ యే దేవుడైనా మనుషులైనా! 'ధన మూల మిదం జగత్' అని వూరికే అన్నారా!'' ఆవేశంగా బాధగా అన్నారామె

సాలోచనగా చూస్తున్న భర్తతో రహస్యంగా అంటున్నట్లుగా "పోనీ మీ దగ్గర చదువుకున్నవాళ్లు ఉన్నత పదవుల్లో వున్నవాళ్లు చాలామంది వున్నారుగా! ఎవ్వరూ మీకు గుర్తురారా? ఆడపిల్ల కలవాళ్లం మనమే వాళ్లను అడగాలిగానీ మనవద్దకు వాళ్లు వస్తారటండీ మన పిచ్చిగానీ'' అన్నారు ఆమె

"ఈ పేదపంతులు కూతురు కోసం యెవరు సిద్ధంగా వున్నారోలే పార్వతీ! అయినా నేను వాళ్లకు చదువు చెప్పింది యిప్పుడు యిలా ప్రతిఫలాన్ని అపేక్షించి కాదు యెవరి నుదుట యెలా రాసిపెట్టాడో అలా జరుగుతుందిలే యింక పడుకో పార్వతీ పొద్దుపోయింది'' వేదాంతిలా అన్నారు పరంధామయ్యగారు

* * *

వాలుకుర్చీలో కూర్చుని వక్కపొడి నములుతూ దీర్ఘాలోచనలో వున్న పరంధామయ్యగారిక్

పెళ్లి ఖర్చులో జపాన్‌దే పైచేయి!

ప్రస్తుతం బోస్టన్ పరిసర ప్రాంతాలలో వివాహం చాలా ఖర్చుతో కూడినదిగా తయారైందని, టోక్యోలో కూడా అలాగే ఉందని నవలా రచయిత జాన్ పి మార్క్వెండ్ రాశారు

అమెరికాలో 24 మిలియన్లతో పోల్చుకుంటే జపాన్‌లో 3/4 మిలియన్ వివాహాలు జరిగాయి వారి పంచాంగంలో నవంబరులో ఎక్కువ మంచి రోజులు ఉంటాయి అప్పుడు టోక్యోలోని 300 ఉత్సవ మండపాలు పెళ్ళిళ్ళ రద్దీతో కిటకిటలాడుతాయి కొన్నిటిలో ప్రతి 20 నిమిషాలకి ఒక పెళ్ళి జరుగుతూ ఉంటుంది

పెళ్ళిళ్ళ ఖర్చును వధూవరుల ఉభయ కుటుంబాలు భరిస్తాయి సాంప్రదాయ సంబంధమయిన శుభకార్యాల నిమిత్తం 1982 లో 17 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారు జంటకు 22 వేల డాలర్లు అంటే అమెరికా వారు పెట్టే ఖర్చుకి సుమారు అరురెట్లు ఎక్కువన్నమాట ఇటీవల జరిగినటువంటి చియోనం ఫ్యుజి అనే మల్లయుద్ధవీరుని పెళ్ళికి 5,80,000 డాలర్లు ఖర్చయింది వధువు పెళ్ళి దుస్తులకే 3,70,000 డాలర్లు అయ్యింది పెళ్ళిళ్ళలో డబ్బు మంచినీళ్ళలా ఖర్చు చెయ్యడం జపాన్ వాళ్లకి సర్వసాధారణం అయింది ఇలాంటి ఆచారాలపై యువతరం తిరుగుబాటు చేస్తుందని కొందరు పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

పాశ్చాత్య నాగరికతను జపానీయులు చాలా మంది వ్యతిరేకిస్తారు ఇప్పటికి అరవై శాతం పెళ్ళిళ్ళు పెద్దలు కుదిర్చిన సంబంధాలే పూర్వం ఈ జత కూర్చడం అనేది వధూవరుల బంధువర్గం వారే చేసేవారు అయితే అధునాతనంగా స్నేహితులు ద్వారాను, ఫొటోలు చూసుకొని లేదా డేటింగ్ ద్వారా కూడా జరుగుతున్నాయి వాస్తవానికి చాలా మంది యువతరం పెద్దల అంగీకారంతో తమ ఇచ్ఛితమైన అభిప్రాయాలు చూసుకోవడం, మంచి చెడులు, ఉద్యోగం, జీత భత్యాలు మొదలైన వివరాలు పెళ్ళి సంబంధాలు కుదిర్చే కేంద్రాల ద్వారా తెలుసుకుంటున్నారు

పెళ్లంటే ఎలా వుండాలో అన్నదానికి ఇటీవల కొజిటక్ హషి అనే ఆర్కిటెక్ట్‌కి కాజకో హసేగావా అనే అమ్మాయితో టోక్యోలోని అత్యాధునికమైన ఖరీదైన కళ్యాణ మండపం మీజి మెమోరియల్ హాలులో జరిగింది మామూలుగా జరిగే ఆచారపరమైన పెండ్లి తంతు జరిగిన తరువాత పెళ్ళికుమారుడు కట్ అవే కోటు, సిల్కుటై ధరించాడు పెండ్లికుమార్తె వారి సాంప్రదాయకమైన మెరిసే దుస్తులు ధరించి పెండ్లికి వచ్చిన 125 మంది అతిధులతో వధూవరులిద్దరూ విందారగించారు పురోహితుడు నూతన జంటకి బంధుమిత్రులని పరిచయం చేశాడు జపానులో బహుమతులు నగదు రూపంగానే ఉంటాయి ముఖ్యంగా వధూవరుల తల్లిదండ్రులకి పెళ్ళి ఖర్చు కలిసి వస్తుందనే ఉద్దేశంతో వారు ఈ పద్ధతిని అవలంభిస్తున్నారు కనీస కానుక 100 డాలర్లు, దంపతులు అయితే 150 డాలర్లు ఉండాలట. వివాహ మహోత్సవానికి మొత్తం 18 వేల డాలర్లు ఖర్చవుతుంది.



తమ వివాహ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుకున్న తకహాషి దంపతులు - వచ్చిన బహుమతులు!

1982 లో హవాయిలో 90 వేల జపాన్ జంటలు తమ మొదటి రాత్రులు గడిపారని అంచనా ప్రతి సంవత్సరం ఈ దీవులకు పునర్వివాహం చేసికోవడానికి 5 వేల జంటలు వెళ్తుంటాయి హనోలులూలోని క్రిస్ట్‌మినిస్టర్స్ చర్చిలో ప్రతి సంవత్సరం కేవలం నామమాత్రంగా ఉండే 300 డాలర్ల రుసుములో 3 వేలకి పైగా జపానీయుల పెళ్ళిళ్ళు జరుగుతూ ఉంటాయట.

జపానీయుల ఈరకం వివాహాల ప్రభావంతో మరో కొత్త సాంప్రదాయమైన విడాకులకి దారి తీసింది పది పెళ్ళిళ్ళలో మూడు విఫలమవుతున్నాయి ఈ విడాకుల కార్యక్రమానికి తినడానికి, తాగడానికి అతిధులు డబ్బు కట్టడం ఒక విశేషం కుటుంబానికి, స్నేహితులకు ఆ జంట క్షమాపణలు చెప్పుకొని తమ ఉంగరాల్ని తిరిగి తీసేసుకుంటారు.

అయితే నిజానికి ఎక్కువమంది జపానీయులకి విడాకులు అంగీకారం కాదు జపాన్ జంటల్లో ఇష్టంలేని వివాహాలలో కూడా ఆలుమగల మధ్య దాంపత్యం నిలుస్తుందని, సర్దుకుపోతారని ఇటీవల ఒక లాయరుగారు అన్నారు

['టైమ్స్' సౌజన్యంతో]

ఆదర్శాల ఆంతర్యం


పోస్టుమేన్ యిచ్చివెళ్లిన వుత్తరం చైతన్యం కలిగించింది ఏదో కొత్తగా వుంది రైటింగ్ అనుకుంటూ కవరు చించారు

"మాస్టారూ! నమస్కారాలు నేను మీ యింటి వద్దనుండి వచ్చాక బాగా ఆలోచించి ఈ వుత్తరం వ్రాస్తున్నాను బాగా ఆలోచించి మీరు ఓ నిర్ణయానికి రండి అని కోరుతున్నాను సూటిగా చెప్తాను దయచేసి వినండి మీ పద్మను నేను పెళ్ళి చేసుకుంటాను మాష్టారూ! నాకు యింతవరకు వివాహం కాలేదంటే నాకు నచ్చిన అమ్మాయి నేను మెచ్చే గుణగణాలువున్న అమ్మాయి దొరక్కనే! పద్మ నాకు బాగా నచ్చింది "నేనెంతో మంచి ఉద్యోగస్థుడ్నయి వుండి పేద పిల్లను చేసుకోవాలంటే తగిన స్థోమతు మీకు లేదని కట్న కానుకలు దండిగా దండుకోడానికి అవకాశం వుండదని" అనుకోకండి ఇందులో మీపై సానుభూతి కాదు నా స్వార్థం కూడా వుంది మీ శిక్షణలో సుశిక్షితురాలైన పద్మ నాకు అన్ని విధాలా తగింది కానుకలు అంటారా ఆనాటి మీ ఆదరాభిమానాలే ఈనాడు నాకు ఇంత అన్నం పెడుతున్నాయి మీకు అంగీకారమయితే వెంటనే జవాబు వ్రాయండి నాకన్నా గొప్ప సంబంధం మీ దృష్టిలో వుంటే మాత్రం మన్నించండి మాష్టారూ! అనుకూలవతియైన ఇల్లాలు లభ్యమవడం కంటె మగవాడికి యింకేం కావాలి? నాకే ఆదర్శాలు ఆశయాలూ లేవు మీ ఆశీర్వాదాన్ని మించిన కానుకల సంపద కూడా అవసరం లేదు నేనిలా రాయడంలో పొరబాటు యేమైనా వుంటే సహృదయంతో ఈ మీ శిష్యుడ్ని క్షమించండి మాష్టారూ! అమ్మగారికి నా నమస్కారాలు చెప్పండి— మీ జాబుకోసం ఎదురు చూస్తూ—మీ—శిష్యుడు


ప్రసాదు"

"పార్వతీ!" ఆనందోద్వేగంతో గట్టిగా అరిచారు పరంధామయ్యగారు "దేవుడు లేడన్నావే! చూడు పార్వతీ చూడు! దేవుడు ఎక్కడో లేడు మంచి మనసులో వున్నాడు నే చెప్పలా నమ్మినవారికి చెరుపు లేదని! మన పద్మ అదృష్టవంతురాలు అందుకే దానికి ఏ సంబంధం కుదరకుండా ప్రసాదు కోసం నిలబడింది మన జీవితాలకు యింత కంటె ఆనందం వుందా? ఆదర్శాలనీ, ఆశయాలనీ పేరు కోసం ప్రాకులాడి ఆచరణలో శూన్యం చేసేది నిజమైన ఆదర్శం అవుతుందా? ఆచరణలో చేసి చూపేదే ఆదర్శంగాని! ప్రసాదులాటి ఆదర్శ యువకులే యెందరో కావాలి పార్వతీ యిలాటి పేద యింటి ఆడబడుచులను ఉద్ధరించడానికి! నేను చెప్పిన చదువును సార్థకం చేసిన ఒక్క శిష్యుడైనా చాలు నా జన్మ సార్థకం కావడానికి! ప్రయోజకుడై వుండి చెల్లెలి పెళ్లికి సాయం కోరవద్దన్న కొడుకును కన్న తండ్రిని కాను సంస్కారవంతుడైన శిష్యుడికి గురువును పార్వతీ! గురువును నేను" వెర్రి ఆనందంతో యింకా ఏదో ఏదో చెప్తూనే వున్నారు మాష్టారు, కూతురు మెడలో మూడు ముళ్లు పడబోతున్నాయన్న సంతృప్తితో! ★

మీ నూతన గృహానికి పాతకాలపు ఆయిల్-బౌండ్ డిస్టెంపరా?



బ్రిటిష్ పెయింట్స్ వైనల్ తెప్పించుకోండి మీ ఇంటి గోడల చేత శుభం లాభం పలికించండి



మీ నూతన గృహము, నూతన సంవత్సరం, కుటుంబంలో ఒక కొత్త పెళ్లి కూతురు—వీరు క్రొత్తవిగా జరిపించనున్న తరుణంలో పాత సొగసులోవున్న ఆయిల్-బౌండ్ డిస్టెంపర్ మీకు యిక అవసరం లేదు అనుకుంటారు కదా! మీ గోడలకు వైనల్‌తో అందాన్ని యివ్వండి—ఆకర్షణీయమైన అందాలతో తొణికిసలాడే వాటిని చూసి ఆనందించండి వైనల్ మీ గోడలకు నున్నటి ఫినిష్ ఇస్తుంది, ఖరీదైనదిగా కన్పించేలా చేస్తుంది—మును పెన్నడూ లేనంతగా వైనల్ వల్ల మరెన్నో ప్రత్యక్ష ప్రయోజనాలు కూడా—ఏ ఆయిల్-బౌండ్ డిస్టెంపరూ పోటీ పడలేనివి! ఇవన్నీ అదనపు ఖర్చేమీ లేకుండానే.

వైనల్‌ని ఏ ఆయిల్-బౌండ్ డిస్టెంపర్‌తోనైనా పోల్చి చూడండి. ప్రతి విషయంలోనూ అతి శ్రేష్ఠమైనది వైనల్.

	వైనల్	ఆయిల్ బౌండ్ డిస్టెంపర్
ఫినిష్	చక్కటి మృదువైన	బాగుండదు
ఆరడానికి పట్టే సమయం	4 గంటలు	12 గంటలు
వాసన	ఇంపైనది	భరించలేనిది
కడుక్కోవడానికి	ఎంతో వీలైనది	వీలుగా వుండదు
రంగు వెలిసి పోవడం	[illegible]	[illegible]
మన్నిక	ఎక్కువ	తక్కువ
[illegible]	— [illegible] ఒకటే —	

[illegible]

బ్రిటీష్ పెయింట్స్ వైనల్

ఆనందప్రదమైన తరుణంలో విశిష్టమైన పెయింట్

LINTAS(C)/VNL/67/2317 TL

ఫాలాక్షుని డైరీ

కట్నానికి బలి !


పురందరపురానికి చెందిన మాయారాణిదత్తా అనే 26 ఏళ్ల వివాహిత తాను తేవాల్సిన కట్నం తేలేదని ఆమె అత్తగారూ, ఆడబడుచూ, భర్త ఆమెను రాచి, రంపాన పెట్టేవారట మొన్న పండుగకు మాయారాణి తండ్రి అల్లునికి వో ఖరీదైన వాచీ కూడా కొనిపెట్టాడట. ఫిబ్రవరి 10వ తేదీన మాయారాణితనమీద తాను కిరసనాయిలు పోసుకుని, అంటించుకుందని ఆమె భర్త, అత్తగారూ, ఆడబడుచూ, చుట్టుపక్కల వాళ్లకు తెలిపారట గానీ, ఆ చుట్టుపక్కల వారికి అనుమానం వచ్చి పోలీసులకు రిపోర్టివ్వగా వారు ఆ మాయారాణి భర్తను, అత్తగారిని, ఆడబడుచునూ అరెస్టు చేశారట. కట్నం అనుకున్నంత తేలేదని అహర్నిశలూ తనకూతుర్ని చిత్రవధ చేసేవారు వారు అని ఆమె తండ్రి అన్నాడట పోలీసులతో.

వికలాంగుని ప్రతిభ !

1981లో వెస్ట్ జర్మనీ నిర్వహించిన వికలాంగుల ఒలింపిక్స్ పోటీలలో భారతదేశానికి చెందిన సతీష్‌కుమార్ అనే అతను ఒక వెండిపతకాన్నీ, వో కాంస్య పతకాన్నీ గెల్చుకున్నాడట అతనికి కుడికన్ను లేదటంతే మనదేశపు అర్జున్ ఎవార్డును కూడా 1981లో అతనే గెల్చుకున్నాడట.

పిల్లలతో ఆత్మత్యాగం !

మహారాష్ట్రకు చెందిన జలగావేలో శకుంతల అనే ఆమె భర్త త్రాగుడు, జూదం వ్యసనాలతో ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేయడమే గాక తన నగలూ, మంగళసూత్రాలు కూడా తెగనమ్మాడని జీవితం మీద విరక్తి చెంది తన యిద్దరు పిల్లలతో సహా ఎగిరి నూతిలో పడి ఆత్మత్యాగం చేసుకుందట.



కుందేళ్లతో కుక్క స్నేహం !

శ్రీకాకుళానికి చెందిన వో కాలనీలో కె వి రత్నాయమ్మ అనే ఆవిడకు చెందిన భైరవ్‌అనే వో పెంపుడు కుక్క పక్కింటివారి కుందేళ్లతో స్నేహం చేసి వాటిని తనమీద ఎక్కించుకుని ఆడుకోడమే గాక, వాటికోసం లేతగడ్డిపరకలను తన నోటితో కొరికితెచ్చి ఆ కుందేలు పిల్లలకు పెడ్తోందట. కుందేలుపిల్ల కనుపిస్తేనే రొమ్ములువేసే శునక జాతి భిన్నమైన యీ తత్వం ఆ చుట్టు ప్రక్కల అశేషజనాన్ని ఆకట్టుకుంటోందట.

సింగపూర్‌లో ఉద్యోగంచేసిన సినీ నటి !

సినీనటి లత సింగపూరులో భారతీయ విభాగం టి. వి. ఎస్. బి. సి. లో డాన్స్ కంపోజరుగా పనిచేసి, ఆనక తనకు ఫుడ్ టెక్నాలజిస్టుగా ఉద్యోగం కావాలని ఆ దేశానికి అర్జీపెట్టుకుంటే ఆమె తన వృత్తి సంబంధించిన శాఖ ఎన్నుకోలేదని, కనుక అది యివ్వబడదనీ, పాస్‌పోర్టు పర్యటన విభాగంలో యివ్వినదనీ, దానికాలం అవవస్తున్నదనీ, కనుక దేశంవదలి భారద్దేశం పోవాల్సుంటుందనీ ఆ దేశము యీమెకో ఆదేశమిచ్చిందట.

సినిమా హాలులో శవం !

కడపకు చెందిన కొండియపల్లికి చెందిన 35 ఏళ్ల వెంకటసుబ్బయ్య అనే అతని శవం వో సినిమాహాలులో కనుగొనబడిందట. అతను బాగా తప్పతాగి సినిమాకివచ్చాడనీ,ఏదో విషయం మీద తగాదాపడి హాలులో వో సీను పుట్టించాడనీ హాలు యజమానులు అన్నాట శవం ఒంటిమీద బట్టలు చిరిగిపోయి వుండడాన్ని చూస్తే అతనిది మరణం కాదేమోననీ, హత్యేమోననీ పోలీసులు అనుమానించి పరిశోధన ఆరంభించారట.

మిరపతోటలో గంజాయి మొక్కలు !

మడుపల్లె అనే వో ఆంధ్రదేశ గ్రామంలో సింగరేణి ఎక్సయిజుశాఖ చేసిన సోదాలలో గుండా కొండయ్యే అనే వ్యక్తి యింట్లో నాలుగు సిమెంటు బస్తాసైజు బస్తాలలో గంజాయి దొరికిందట. దీనివెల రెండు లక్షలుంటుందని అంచనాట. అదే గ్రామానికి చెందిన గుండాబిక్షంరెడ్డి అనే అతను తన మిరపతోటలో సాగుచేస్తున్న పది కొండువేం గంజాయిమొక్కలనుకూడా స్వాధీనపరచుకున్నారట. ఇది ఫిబ్రవరి16వ తేదీన జరిగిందట.

వడివీధుల్లో నగ్నంగా ఊరేగింపు !

చిలీలోని అంటో సగస్టా నగరంలో మహిళలు శృతి తప్పిన తమ పురుషులను సరిచేయడానికో సరియైన మార్గం కనిపెట్టారట పరస్త్రీ లోలుడయిన పురుషుణ్ణి వీరంతా, చేరి, నగ్నంగా చేసి, రాజవీధులలోకి తిప్పుతారట దాంతో ఆ పురుషుడు లబో దిబోమంటూ పారిపోతాడట. ఈ పద్ధతి ద్వారా అక్కడి మహిళలు తమ పురుషులను హడల గొట్టేస్తున్నారట.

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIK